
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 02, మే 2025 16 పేజీలు

## జగతి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటది



16లో...

# గాలిలో దీపంలా.. కార్మిక బతుకులు




2 లో..

- భద్రత డొల్లా
- విస్ఫోటనంలా పేలుతున్న రియాక్టర్‌లు
- కార్మికుల ప్రాణాలకు ఏది రక్షణ.?
- నిబంధనలకు తూట్లు
- అందిన కాడికి దోపిడి
- అడ్డదార్లు తొక్కుతున్న నియంత్రణ అధికారులు

భువనగిరి, ప్రభాతవార్త :

పరిశ్రమలలో భద్రత డొల్లా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో పారిశ్రామిక వేత్తలు ఈ ప్రాంతంపై కన్నేశారు. జిల్లా పరిధిలోని చౌటుప్పల్, పోచంపల్లి, బీ.బీ.నగర్, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట, మోటకొండూర్, తదితర మండలాల్లో పరిశ్రమలను నెలకొల్పేందుకు వ్యాపార వేత్తలు ముందుకు వస్తున్నారు. ప్రధానంగా యాదగిరిగుట్ట, మోటకొండూర్, బీబీ నగర్ మండలాల్లో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ కంపెనీల ఏర్పాటుతో పాటు మైనింగ్ తవ్వకాలను జోరుగా కొనసాగిస్తున్నారు. అదేచౌటుప్పల్, భూధాన్‌పోచంపల్లిలో వందల కొద్ది రసాయన పరిశ్రమలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా ...





# నల్ల చట్టాల రద్దుకు గళం విప్పిన కార్మికులు

- 12 గంటల పని విధానం అమలు చేస్తే సహించేది లేదు
- ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసిన కేంద్ర ప్రభుత్వం
- లౌకిక, ప్రజాస్వామ్య, సామ్యవాద విలువలకు తిలోదకాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అంబరాన్నంటిన కార్మికుల పండుగ మే

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

హక్కుల సాధన దినోత్సవంగా జరుపుకునే కార్మికుల పండుగ దినం మేడేను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో జెండా దిమ్మెలకు రంగులను వేసి జెండాలను ఆకర్షణీయంగా కట్టి గ్రామ వీధుల్లో ర్యాలీలు చేపట్టి జెండాలను ఆవిష్కరించి కార్మికుల పండుగను అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు. గ్రామ వీధుల్లో కార్మిక లోకం కదం తొక్కింది.

2 లో..



## పేదరికంరూపుమాపేందుకు విద్య ఒక్కటే మార్గం. జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి రూరల్ మే 01 ప్రభాతవార్త :

2లో...

# మాట నిలబెట్టుకున్నకలెక్టర్



# బోగస్ ఆడిట్ లెక్కలు తేల్చాల్సిందే

14లో...

- రంగంలోకి దిగిన డీసీసీబీ చైర్మన్
- సహకార బ్యాంకు మేనేజర్‌ల సమావేశంలో కీలక ఆదేశాలు
- అడిగిన రికార్డులు ఇవ్వనంటే కుదరదు
- మింగిన నిధులు కక్కించాల్సిందే..
- అక్రమాలు నిగ్గు తేల్చాల్సిందేనని కీలక ఆదేశాలు



భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి జిల్లాలో సహకార సంఘాల్లో వెలుగు చూసిన ఆడిట్ అక్రమాలపై నిగ్గు తేల్చాలనే పనిలో సంబంధిత అధికారులు వేగం పెంచారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని సహకార సంఘాల పరిధిలో బయటపడుతున్న బోగస్ ఆడిట్ లెక్కలను తేల్చాల్సిందేనని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి.



2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

# ప్రజల విశ్వాసాన్ని పోగొట్టుకోవొద్దు

- సోనియాతోనే తెలంగాణ వచ్చిందన్న కెసిఆర్
- తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అనడం అర్థరహితం
- కెసిఆర్ పోరాటాన్ని కాదనలేము
- ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలి
- శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

## -గాలిలో దీపంలా కార్మికుల బతుకులు

*భువనగిరి, ప్రభాతవార్త :*

పరిశ్రమలలో భద్రత డొల్లా కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో పారిశ్రామిక వేత్తలు ఈ ప్రాంతంపై కన్నేశారు. జిల్లా పరిధిలోని చౌటుప్పల్, పోచంపల్లి, బీ.బీ.నగర్, బొమ్మలరామారం, యాదగిరిగుట్ట, మోటకొండూర్, తదితర మండలాల్లో పరిశ్రమలను నెలకొల్పేందుకు వ్యాపార వేత్తలు ముందుకు వస్తున్నారు. ప్రధానంగా యాదగిరిగుట్ట, మోటకొండూర్, బీబీ నగర్ మండలాల్లో ప్రీమియర్ ఎక్స్ ఫ్లోజివ్ కంపెనీల ఏర్పాటుతో పాటు మైనింగ్ తవ్వకాలను జోరుగా కొనసాగిస్తున్నారు. అదేచౌటుప్పల్, భూధాన్‌పోచంపల్లిలో వందల కొద్ది రసాయన పరిశ్రమలు పుట్టుకొస్తూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా ... నిత్యం రసాయనిక పరిశ్రమల్లో రియాక్టర్‌లు, ప్రీమియర్ ఎక్స్ ఫోజివ్ కంపెనీల్లో బాంబులు, మైనింగ్ పరిశ్రమల్లో డిటోనేటర్‌లు పేలుతుండడంతో కార్మికుల ప్రాణాలు చిద్రం అవుతున్నాయి. ఇటీవల జిల్లా పరిధిలోని యాదగిరిగుట్ట, మోటకొండూర్, బొమ్మలరామారం మండలాల్లోని ఎక్స్ ఫోజివ్ కంపెనీలో బాంబులు పేలి శరీర భాగాలు మాంసపు ముద్దల్లా ఎగిరిపడి అవశేషాలు గుర్తుపట్టలేకుండా పోయాయి. పరిశ్రమల్లో రక్షణ చర్యలు చేపట్టడంలో సంబంధిత అదికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా పరిశ్రమలు ఇక్కడ ఉంటే రక్షణ అంశాలను పరిశీలించాల్సి న అదికార కార్యాలయాలు రాజధానిలో ఉన్నాయి. దీంతో కార్మికుల రక్షణ, పరిశ్రమలల్లో సేఫ్టీ అంశాలు, పరికరాలపై నిత్యం తనిఖీలు చేయడం వట్టిమాటగానే మారింది. కేవలం ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేసే అధికారులు, నేతలు అనంతరం ఇటు వైపు కన్నెత్తి చూడడం లేదు. వరుసగా జరుగుతున్న విస్పోటాలతో యాదాద్రి జిల్లా ప్రజానీకం ఉలిక్కి పడుతున్నా ... పరిశ్రమల్లో భద్రత మాత్రం కొట్టొచ్చినట్లే కనిపిస్తుంది. సంఘటన జరిగినప్పుడు సంబంధిత అదికారులు పరిశీలించి న్యాయాధికారులకు నివేదికలు ఇచ్చిన వరుస ప్రమాదాలు జరుగుతున్నా ... పరిశ్రమ రంగాల్లో భద్రతలో డొల్లతనం కొట్టొచ్చినట్లు బయటపడుతుంది.

-నైపుణ్యం లేని కార్మికులతో విధులు

--------------------------

పరిశ్రమల్లో రియాక్టర్‌లు, బాయిలర్‌ల వంటి కీలక విభాగాల మీద సాంకేతిక అంశాలపై నైపుణ్యం సంబంధిత విద్యార్హత కలిగిన ఉద్యోగులతోనే పనిచేయించాలి. అన్ని అర్హతలు ఉన్న వారినే ఈ విధుల్లో నియామించాలంటే ఆ మేరకు వారికి ఎక్కువ స్థాయిలో వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. అధిక వేతనాలు ఇవ్వడం లేక నైపుణ్యం లేని కార్మికులను రియాక్టర్‌లు, బాయిలర్‌ల వంటి కీలక ప్రమాదకరమైన, సున్నితమైన ప్రదేశాలలో పనులు చేయించుకుంటున్నారు. సాంకేతిక అంశాలపై అవగాహన లేకపోవడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుని కార్మికుల ప్రాణాలు బుగ్గి పాలు అవుతున్నాయి.

-కార్మికుల బతుకులు దుర్భరం

------------------------

పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల బతుకులు దుర్భరంగా ఉన్నాయి. యాజామాన్యాలు పట్టించుకోవడం లేదు. వారిని ఒక యంత్రంగా వాడుకుంటున్నారే తప్ప వారి సంక్షేమానికి మాత్రం ప్రాధాన్యత కల్పించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

-కనిపించని తనిఖీలు

----------------

నిత్యం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న పరిశ్రమల్లో కార్మికుల భద్రత ప్రమాణాలు ఎవరికి పట్టడం లేదు. పరిశ్రమల్లో కార్మికుల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లు ముందు జాగ్రత్త చర్యలను పరిశ్రమ శాఖలోని ఇన్స్ పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగం అధికారులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఆయా పరిశ్రమలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సి న అధికారులు మొక్కుబడి తనిఖీలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. యాజమాన్యాలతో కుమ్మక్కు అయ్యి లక్షల్లో ముడుపులు పుచ్చుఉంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీంతో పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు లోపించి కార్మికుల నిండు ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిత్యం విస్పోటనంలా పేలుతున్న రియాక్టర్, డిటోనేటర్‌ల పరిశ్రమలపై నిఘా వేసి నిబంధనలను తుంగలో తొక్కుతున్న పరిశ్రమల యాజమాన్యాలపై ఏ మేరకు ఉక్కుపాదం మోపి కార్మికుల ప్రాణాలను ఎలా కాపాడగలుగుతారో వేచి చూడాల్సి ందే.

## విద్యార్థులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కలెక్టర్

*భువనగిరి రూరల్ మే 01 ప్రభాతవార్త :*

విద్యార్థులను ప్రోత్స హించేందుకు జిల్లా కలెక్టర్ ప్రకటించిన విధంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతిగా సైకిళ్లు పంపిణీ చేస్తామని ప్రకటించిన విషయం విధితమే అనుకున్న ప్రకారం గా ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన 5 మందికి గురువారం కలెక్టర్ కార్యాలయంలో సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఏడాది ప్రతి కళాశాలలో నూటికి నూరు శాతం ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధిస్తే 50 సైకిళ్లు ఇస్తానాని ప్రకటించారు. అత్యధిక ఉత్తీర్ణత సాధించి కలెక్టర్ ద్వారా సైకిల్లు పొందిన విద్యార్థులు రామన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీలో 98.09!! సాధించిన ధీరజ్ కుమార్ , అదే కళాశాలలో ఇంటర్ సి.ఈ.సి లో 91.60!!శ్రేష్ట , ఒకేషనల్ కోర్స్ లో లీలిగి లో 98.80!! సాధించిన నందిని , వలిగొండ ఎస్ .వి. ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ బైపిసి లో 96.59!! సాద్దించిన గంజి సరస్వతి , యాదగిరిగుట్ట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్ హెచ్. ఈ సి లో 93.40!! సాధించిన అభిలాష లను తల్లిదండ్రులు తో సహా శాలువాలు కప్పి మెమెంటో లను అందించి అభినందించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని మండలాల కళాశాల ప్రిన్సి పల్స్ తో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. సమాజాభివృద్ధికి విద్య ఎంతగానో దోహదం చేస్తుందని, అందుకు ప్రతి ఒక్కరూ చదువుకునేలా ప్రోత్స హిస్తానని ఆత్మవిశ్వాసం కల్పించి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి కి మార్గదర్శకులు కావాలన్నారు. ప్రభుత్వ విద్య పట్ల విద్యార్థుల్లో నమ్మకం కలిగేలా అంకితభావంతో పని చేయాలన్నారు వారిలో మానసిక ధైర్యాన్ని కల్పిస్తూ విద్య పట్ల ఇష్టత కల్పించాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరిని ప్రభుత్వ కళాశాలలో చేరే విధంగా గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ చేపట్టి ప్లెక్సీ, పాంప్లెట్ల ద్వారా అత్యధిక మార్కులు సాధించిన వారి వివరాలను పొందుపరిచి విస్తృత ప్రచారం చేపట్టి ప్రభుత్వ కళాశాలలో చేర్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండలాల వారీగా సంబంధిత ప్రిన్సి పల్స్ కళాశాలల వారీగా వచ్చిన శాతమే కాకుండా కళాశాలలో చదివిన వారందరూ ఉత్తీర్ణులవ్వాలని ఉన్నత విద్య అభ్యసించేలా కృషి చేయాలన్నారు . ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, ఎస్సీ షెడ్యూల్ కులాల శాఖ అభివృద్ధి అధికారి వసంతకుమారి, ఇంచార్జ్ విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

## సోనియాతోనే తెలంగాణ వచ్చిందన్న కెసిఆర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని ఆమె పుణ్యాన తెలంగాణ ఏర్పడిందని నాడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్న విషయాన్ని అందరికీ తెలిసిందేనని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. నల్లగొండ క్యాంపు కార్యాలయంలో గురువారం చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించే సమయంలో తాను ఎంపీగా ఉన్న విషయాన్ని సుఖేందర్ రెడ్డి గుర్తు చేశారు. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిన విషయాన్ని అంగీకరించిన కేసీఆర్ వరంగల్ రజతోత్స వ సభలో తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని పేర్కొనటం అర్థరహితమన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతోనే కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రి అయ్యారు అనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు కెసిఆర్ చేసిన పోరాటాన్ని తాము ఎప్పుడు కాదనలేదని పోరాట ఫలితంగానే తెలంగాణ ప్రజలు రెండుసార్లు అధికారంలోకి వచ్చే అవకాశాన్ని కల్పించారన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అన్ని పార్టీలు పోరాటం చేసిన విషయాన్ని కూడా గుర్తించాలన్నారు. ఆ రోజుల్లో లోక్స భలో కాంగ్రెస్ పార్టీ నుండి 12 మంది సభ్యులు ఉంటే తెలంగాణ రాష్ట్ర సమితి నుండి ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారన్న విషయాన్ని సుఖేందర్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ బిల్లు ఆమోదంలో కేసీఆర్, సోనియా గాంధీ, సుష్మా స్వరాజ్ ప్రధాన పాత్రను కాదనలేమని ఆయన అన్నారు. బిల్లు ఆమోదంలో వారు చేసిన కృషి ఎనలేనిది అన్నారు. తెలంగాణ ప్రజలు ఎంతో విశ్వాసము కలిగినవారని సదరు విశ్వాసాన్ని పోగొట్టుకోవద్దన్నారు. రాజ్యాంగం ప్రకారం చట్టసభలే సుప్రీమ్ అన్నారు. సాధ్యమైనంత తొందరలో ఎస్ ఎల్ బి సి ప్రాజెక్ట్ పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఏమాత్రం సందేహం లేదని ప్రభుత్వము ప్రాజెక్టు విషయంలో అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అన్నారు. టన్నెల్ ప్రమాద విషయంలో కొంత ఆలస్యం జరిగే అవకాశం ఉందన్నారు. పదవులు, అధికారము ఎవరికీ శాశ్వతం కాదన్నారు. పదవులు రావడం, అధికారంలోకి వస్తు వెళ్తూ ఉండటం ప్రజాస్వామ్యంలో సహజమన్నారు. ప్రజా తీర్పు పైనే వచ్చే పదవులు అధికారము ఆధారపడి ఉంటుందన్నారు. చాలా సందర్భాల్లో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతుందని ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ప్రోటోకాల్ వివాదాలు తలెత్తకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. 2026 కుల గణన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. కేంద్ర వైఖరిని సుఖేందర్ రెడ్డి తప్పు పట్టారు. బిజెపి కి ఇష్టమైన రాష్ట్రంలో ఒక తీరుగా, ఇష్టం లేని రాష్ట్రంలో మరో తీరుగా కేంద్ర వైఖరి వ్యక్తపరుస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది సరైనది కాదన్నారు. తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వము పక్షపాత ధోరణి వ్యవహరిస్తుందన్నారు. కేంద్రము అన్ని రాష్ట్రాలను సమాన దృక్పథంతో చూడాలన్నారు. 2014 పునర్విభజన చట్టంలో నియోజకవర్గాల పునర్విభజన అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత జమ్మూ కాశ్మీర్లో చేశారు. కానీ విభజన చట్టం ప్రకారము అవకాశం ఉన్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లో నేటి వరకు పున విభజన చట్టం అమలు చేయలేదని పేర్కొన్నారు. ముందుగా కులగణన చేపట్టిన తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. పలు రాష్ట్రాల్లో సామాజిక నేపద్యాల కారణంగా కులాల రిజర్వేషన్ అమలులో ఉంది. అంతరాలను ఎలా తొలగిస్తా రో స్పష్టత ఇవ్వాలని ఆయన అన్నారు. జన గణనలోనే కుల గణన చేపట్టాలని కేంద్రం ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాం లో ఉగ్రవాదులు చేసిన దాడుల అనంతరము పాకిస్తాన్ ప్రభుత్వ నేతల మాటలు రెచ్చగొట్టేలా ఉన్నాయన్నారు. ప్రజలను రెచ్చగొట్టడం సరి అయింది కాదన్నారు. పాకిస్తాన్ తమ భూభాగంలో ఉన్న ఉగ్రవాదులు, వారి నాయకులను అప్పగించాలని డిమాండ్ చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరము పాకిస్తాన్తో తాడోపేడో తేల్చుకోవాలన్న అభిప్రాయము ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తుందని అయితే పాకిస్తాన్తో యుద్ధానికి తలపడే కంటే ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలని సుఖేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు

## నల్ల చట్టాల రద్దుకై గళం విప్పిన కార్మికులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

హక్కుల సాధన దినోత్స వంగా జరుపుకునే కార్మికుల పండుగ దినం మేడేను ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో జెండా దిమ్మెలకు రంగులను వేసి జెండాలను ఆకర్షణీయంగా కట్టి గ్రామ వీధుల్లో ర్యాలీలు చేపట్టి జెండాలను ఆవిష్కరించి కార్మికుల పండుగను అంబరాన్ని అంటే విధంగా జరుపుకున్నారు. గ్రామ వీధుల్లో కార్మిక లోకం కదం తొక్కింది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లోని వాడవాడల కార్మికుల జెండా రెపరెపలాడింది. ఏ వీధి చూసిన ఎర్రజెండాలతో నిండిపోయింది. సిపిఎం, సిపిఐ, సిఐటియు, ఏఐటీయూసీ, లారీ వర్కర్స్ అసోసియేషన్, ఆటో వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్, భవన నిర్మాణ కార్మికుల సంఘం, ఎలక్ట్రికల్ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సంవత్స రానికి ఒకసారి కార్మిక లోకం ఈ పండుగను జరుపుకొని హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలని ఆ సంఘాల నేతలు పిలుపునిస్తారు. పనులు బందు చేసి అన్ని సంఘాల కార్మికులు ఈ వేడుకల్లో పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు. 1886 ముందు కార్మికులంతా వెట్టిచాకిరితో మగ్గిపోతూ రోజుకు 18 గంటల పాటు పనిచేశారు. కార్మికుల శ్రమ దోపిడీకి గురైంది. దీనికి వ్యతిరేకంగా అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన కార్మికుల ప్రదర్శన పై పోలీసులు విచక్షణ రైతంగా కాల్పులు జరిపారు. ఈ మారణకాండను ప్రపంచమంతా తీవ్రంగా ఖండించింది. ఆ తర్వాత కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమ బాట పట్టారు. గల్లీ గల్లీలో ఉద్యమాలు చేపట్టి కార్మికుల సత్తాను చాటారు. సుదీర్ఘ పోరాటం తర్వాత రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే పనిచేసే హక్కును కార్మికులు అన్ని దేశాలలో అమలు అయ్యేలా సాధించారు. సాధించిన విజయానికి చిహ్నంగా మే 1న కార్మికుల పండుగ మేడేను జరుపుకుంటారు. భారతదేశంలో కూడా కార్మికులు తమ సమస్యలపై సుదీర్ఘ పోరాటాలు నిర్వహించారు. వెట్టి చాకిరిలో మగ్గుతున్న కార్మికులు వెట్టి చాకిరి నుండి విముక్తి అయ్యేలా చేసిన పోరాటానికి ఫలితం లభించింది. కనీస వేతన చట్టాలు అమలు చేయాలని ఉద్యమించారు. ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఎట్టకేలకు వేతన సవరణకు సంబంధించి ఒప్పందాలు కుదిరాయి. సెలవులు ఇంక్రిమెంట్ లతోపాటు కార్మికులకు అవసరమైన కనీస సౌకర్యాలను పనుల ప్రదేశంలో సాధించడంలో కొంతమేరకు విజయం సాధించారు. కార్మిక చట్టాలను సమర్థవంతంగా అమలు చేయకపోవడంతో కార్మిక లోకం నేటికీ ఉద్యమిస్తూనే ఉంది. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకుల నడ్డి విరిచే ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము కార్మిక చట్టాలన్నింటినీ నాలుగు కోడ్స్ కిందికి తీసుకురావడంతో నేటికీ అందుకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. మే 20వ తేదీన దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ప్రధానమంత్రి మోడీ తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ కార్మిక లోకం మరోసారి రోడ్లపైకి వచ్చి ఉద్యమించేందుకు సిద్ధమవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కోదాడ, హుజూర్నగర్, మిర్యాలగూడ, సూర్యాపేట, నకిరేకల్, తుంగతుర్తి, నల్గొండ, దేవరకొండ, నాగార్జునసా గర్, మునుగోడు, భువనగిరి, ఆలేరు తదితర నియోజకవర్గాల పరిధిలో వివిధ ట్రేడ్ యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని గళం విప్పారు. సూర్యాపేట సిపిఐ కార్యాలయంలో జరిగిన కార్మిక దినోత్స వం లో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల హక్కులకు నష్టం కలిగించే నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని విధానాన్ని సాధించుకోగా కేంద్ర ప్రభుత్వము తిరిగి 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చేలా నల్ల కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు. ఇందుకు వ్యతిరేకంగా కార్మిక సంఘాలన్నీ మరో మారు ఉద్యమించాలన్నారు. బ్రిటిష్ కాలం నాటి కార్మికుల పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు నల్ల చట్టాలుగా మార్చి కార్పొరేట్లు అయినా ఆదాని అంబానీ వంటి వారికి ఊడిగంగా మార్చివేశారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు రైల్వే ,విమానయానం, ఎల్ఐసి ,బిఎస్ఎన్ఎల్ తదితర సంస్థలను ప్రైవేటు పరం చేయడం తగదన్నారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి పర్మనెంట్ చేస్తామని 73 షెడ్యూల్లోని కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనాలు అందజేస్తామని స్కీం కార్మికులందరికీ కనీస వేతనాలు ఇస్తామని నమ్మించి కాలయాపన చేశారు అన్నారు. అసంఘటితరంగా హమాలీ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ తో కూడిన సమగ్ర సంక్షేమ చట్టం తీసుకురావాలని కార్మికులు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం లౌకిక ప్రజాస్వామ్య సామ్యవాద విలువలకు తిలోదకాలు ఇచ్చే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. దేశంలోని మేధావులు అభ్యుదయవాదులు ప్రశ్నించే శక్తులు జర్నలిస్టుల దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. మే డే స్ఫూర్తితో రానున్న రోజుల్లో పెరుగుతున్న ధరలు నిరుద్యోగం ఉపాధి ఉద్యోగ అవకాశాలకై కార్మికులంతా ఐక్యంగా పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. దేశానికి ప్రత్యామ్నాయం సోషలిజం అన్నారు. పోరాటాలు నిర్వహించే సత్తా ఎర్రజెండా పార్టీకే ఉందన్నారు. ప్రజలను కార్మికులను ఐక్యం చేసి ఎర్రజెండా నాయకత్వంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి విజయాలు సాధించిన విషయాన్ని కార్మిక సంఘాల నాయకులు గుర్తు చేశారు. చికాగోలో సమస్యల సాధనకు ఉద్యమించిన కార్మికులపై సాయుధ బలగాలు తుపాకులతో కాల్చగా రక్తం చిందించారన్నారు. రక్తం చిందించిన రోజునే మేడేగా కార్మికులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు. ఉద్యోగ భద్రతకు చట్టాల అమలుకు పని గంటల సమయాల అమలకు మరో మారు ఉద్యమించాలన్నారు. ఇది ఇలా ఉండగా ఒకవైపు ఆకలి మరోవైపు దారిద్రం తో ఇబ్బందులు పడుతున్న మహిళా కార్మికులు కూడా పనుల్లో చేరి తమ సత్తా చాటుకుంటున్నారు. కార్మిక మహిళలు కూడా ఎంతోమంది వివిధ పనుల్లో నిమగ్నం అవుతూ పురుషులతో సమానంగా పోటీపడుతున్న సంగతి తెలిసిందే. శ్రమైక జీవన సౌందర్యానికి ప్రతిబింబమయ్యారు. ఒక్క రంగం కాదు వివిధ రంగాల్లో తాము కూడా ఉన్నామని మహిళా కార్మికులు రుజువు చేసుకున్నారు. పనులు చేసేటప్పుడు అనేక సమస్యలు ఎదురవుతున్నప్పటికీ వెనక్కి తగ్గటం లేదు. మరో చరిత్రను నిర్మించేందుకు మహిళా కార్మికులు సైతం సిద్ధమయ్యారు.

# పశువులతో ప్రమాదం జరిగితే యజమానులపై కేసు నమోదు : సిఐ

**"వార్త" కథనానికి స్పందించిన పోలీసు అధికారులు**

**పశువులను రోడ్లపైకి వదలొద్దు**


**గ్రామాల్లో పశువుల యజమానులకు అవగాహన**

**టమకాల ద్వారా ప్రచారం చేయాలి**

**అవసరమైన చర్యలు చేపట్టాలంటు ఎస్సై లకు ఆదేశం**

*హుజూర్నగర్ (గరిడేపల్లి), ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*

రహదారులపై జరిగే ప్రమాదాలకు పశువులు కారణమైతే సంబంధిత యాజమానులపై కేసులు నమోదు చేస్తామని హుజూర్నగర్ సిఐ చరమందరాజు హెచ్చరించారు. ఆయన గురువారం మాట్లాడుతూ, ఇటీవల ప్రధాన రహదారులపై ఎలాంటి కాపలా లేకుండా పశువులను వదిలివేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఇటీవల "వార్త" జాతీయ దినపత్రికలో "రహదారులపై పశువుల మృత్యు ఘోష" అనే కథనాన్ని ప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. దీనికి స్పందించిన పోలీసు ఉన్నత అధికారులు ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టడంలో నిమగ్నమయ్యారు. దీనిలో భాగంగానే జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు పశువుల ద్వారా ప్రమాదాలు జరగకుండా రోడ్లపైకి వచ్చే పశువులు ప్రమాదాల బారిన పడకుండా ఉండే విధంగా అవసరమైన చర్యలు



చేపట్టాలంటు ఆదేశాలు జారీ చేశారు. దీంతో హుజూర్నగర్ సిఐ చరవందరాజు సర్కిల్ పరిధిలోని పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఇటీవల హుజూర్నగర్ మిర్యాలగూడ ప్రధాన రహదారిపై పశువుల ద్వారా అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని భారీ వాహనాలతో అనేక పశువులు చనిపోయిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ ప్రమాదాల్లో భారీ వాహనాలు ఢీకొని పశువులు చనిపోవడం, రోడ్లపై వస్తున్న పశువులను ఢీకొని ద్విచక్ర వాహనాలు నడిపేవారు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆయన తెలిపారు. పశువులను కాపలా లేకుండా వదిలివేయటం సరైనది కాదని, అంతేకాక రాత్రి సమయంలో పశువులను రోడ్లపైకి రానివ్వకుండా సంబంధిత యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. రోడ్లపై వచ్చిన పశువులను ఢీకొని ప్రమాదం జరిగితే అట్టి ప్రమాదానికి కారణమైన పశువుల యజమానులపై ఇకనుంచి కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు రోడ్లపైకి పశువులను వదిలే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో హుజూర్నగర్ సర్కిల్ పరిధిలోని గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలక వీడు, మఠంపల్లి, చింతలపాలెం, హుజూర్నగర్ ఎస్ ఐ లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. పశువులను యజమానులు వదిలివేయకుండా చూసుకునే విషయంలో సంబంధిత గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పోలీసులకు సహకరించాలని ఆయన సూచించారు. పంచాయతీ కార్యదర్శులు ఎక్కడికక్కడ గ్రామాల్లో ప్రత్యేకంగా టమకాలు వేయించాలని పశువుల యాజమాన్లకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఇకపై పశువుల యజమానులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తూ పశువులను వదిలివేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం తప్పదని ఆయన తెలిపారు. రోడ్లపై ఇటీవల వరుసగా జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఇటువంటి కఠినమైన నిర్ణయాన్ని తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. హుజూర్నగర్ సర్కిల్ పరిధిలోని అన్ని మండలాల్లో ఎస్ఐలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

### రైళ్లలో ప్రయాణిస్తూ ఇళ్లల్లో చోరీలకు పాల్పడుతున్న

# అంతరాష్ట్ర దొంగలముఠా అరెస్టు

*-నిందితుల నుంచి 7గ్రాముల బంగారం, 50 తులాల వెండి కడియాలు,*

*- పల్సర్ బైక్ స్వాధీనం-ముగ్గురిని రిమాండ్‌కు తరలించిన పోలీసులు*

*నల్గొండ ప్రతినిధి, మే1,ప్రభాతవార్త:*

గతకొంత కాలంగా నల్గొండ పట్టణంలో తాళం వేసి ఉన్న ఇళ్లే టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర ముఠాను నల్గొండ వన్ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా కాకినాడకు చెందిన ధర్మాడి దుర్గాప్రసాద్ ,పాసిల సత్యనారాయణ, కామాడి శ్రీనివాసు ముగ్గురూ ముఠా గా ఏర్పడి రైలులో ప్రయాణం చేస్తూ నల్లగొండ పట్టణంలో పలు దొంగతనాలు చేసి తిరిగి రైల్లో వెళ్ళిపోతున్నారు. వీరు గతంలో 2024 అక్టోబరు నెలలో పట్టణంలోని అలకాపురి కాలనీలో పాశం జనార్దన్ రెడ్డి ఇంటి తాళం పగల కొట్టి రెండు బంగారు చైన్లు 40వేల రూపాయల నగదు దొంగిలించుకుపోయారు. అదే సంవత్సరం డిసెంబర్ నెలలో మహిళా ప్రాంగణం లో బోయిన కరుణాకర్ ఇంటి ఆవరణ లో నిలిపించిన పల్సర్ బైక్ ను ఎత్తుకెళ్లారు. 2025 ఫిబ్రవరిలో దొంగిలించిన పల్సర్ బైకు మీదనే నల్లగొండకు వచ్చి అక్కలయ్య గూడెం ఏరియాలో జెట్టి నాగరాజు ఇంటి తాళం పగలగొట్టి 12 తులాల బంగారు వస్తువులు 50 కులాల వెండి కడియాలు 1,25,000 నగదు దొంగిలించుకుపోయారు. పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతుండటంతో వీరి కదలికలపై సిసిఎస్ పోలీసులు నిఘా పెట్టారు. గురువారం నల్లగొండలోని ఓల్డ్ చౌరస్తాలో వీరు సంచరిస్తున్నారని వన్ టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి పాశం జనార్దన్ రెడ్డి ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో ఏడు గ్రాముల బంగారు చైను, బోయిన కరుణాకర్ రెడ్డి పల్సర్ బైకు,జెట్టి నాగరాజు ఇంట్లో దొంగలించబడ్డ 50 తులాల కాళ్ళ వెండి కడియాలు స్వాధీనం చేసుకున్నట్లు ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి చెప్పారు



.నేరస్తులైన ధర్మాడి దుర్గాప్రసాద్ పై 50, సత్యనారాయణ పై 16, కామాటి శ్రీనివాస్ పై మూడు చోరీ కేసులు రెండు రాష్ట్రాల్లోని నల్లగొండ, తూర్పుగోదావరి, నెల్లూరు జిల్లాలో నమోదైనట్లు పేర్కొన్నారు. నిందితులపై నిఘావంచి చాకచక్యంగా దొంగలు అదుపులో తీసుకున్నసీసీఎస్ ఇన్స్పెక్టర్ డానియల్ కుమార్, ఎస్సై శివకుమార్, సిసిఎస్ సిబ్బంది విష్ణు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై గోపాల్ రావు ,హెడ్ కానిస్టేబుల్ శివరామకృష్ణ,సిబ్బంది శ్రీకాంత్, అంజాద్, గాంధీ లను నల్లగొండ డిఎస్పి శివరామిరెడ్డి అభినందించినట్లు తెలిపారు.

## 4 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్న పోలీసులు

*మర్రిగూడ,1మే,ప్రభాతవార్త:*

మర్రిగూడ మండలంలో అక్రమంగా విక్రయిస్తున్న 4 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.వారు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన జిల్లా యాదయ్య,పాల్వాయి సైదమ్మలు తమ ఇండ్లలో నాటు సారాయి విక్రయిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి వారి వద్దనుండి సుమారు 4 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*బీబీనగర్, మే 1 ప్రభాతవార్త:*

రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. సీఐ ఎం ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మోట కొండూరు మండలం కాటేపల్లి గ్రామానికి చెందిన కోనూరు దుర్గాప్రసాద్ గౌడ్ (20) హైదరాబాద్ నుండి కాటేపల్లికి బైక్ పై వెళ్తుండగా బీబీనగర్ రంగపురం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై బైకు వెనుక నుండి గుర్తు తెలియని వాహనం డీ కొట్టడంతో బ్రిడ్జి గోడకి తగలడం వలన తలకి బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

ఈ మేరకు కోనూరు నరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ ఎం. ప్రభాకర్ రెడ్డి తెలిపారు

# నేరాలు-దారుణాలు

## కోదాడలో భిక్షాటనకు వెళ్లి తిరిగిరాని అజ్మీర రాము

*అనంతగిరి మే 01 ప్రభాత వార్త*



మండలంలోని అజ్మీరా తండా గ్రామానికి చెందిన అజ్మీరా రాము (45) అనే వ్యక్తి అదృశ్యమయ్యారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణంలో భిక్షాటన చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తుంటాడు.ఏప్రిల్ 20న రోజు మాదిరిగా కోదాడ బయలుదేరి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు.కొన్ని రోజులుగా అతడ్ని వెతుకుతున్నా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశామని అన్నారు.ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా 97048 15366 నెంబర్ కు సమాచారం అందించాలని కోరారు.సమాచారం అందించిన వారికి తగిన పారితోషకం అందిస్తామని అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*గరిడేపల్లి, మే 1, ప్రభాత వార్త*



మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన లచ్చి మల్ల లక్ష్మయ్య (41) గరిడేపల్లి నుంచి మోటార్ సైకిల్ పై హుజూర్నగర్ వైపుకు వెళుతుండగా అప్పన్నపేట గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న లారీ ప్రమాదవశాత్తు ఢీకొనడంతో లక్ష్మయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు భార్య గతంలోనే చనిపోయింది. లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. లక్ష్మయ్య తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గరిడేపల్లి ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## పశువులను రోడ్లపై వదిలితే కఠిన చర్యలు






*హుజూర్నగర్‌టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త :*

పట్టణాల్లో,గ్రామాల్లో పశువులను యజమానులు రాత్రివేళ రోడ్ల మీదికి రాకుండా చూసుకోవాలని, జాగ్రత్తలు తీసుకోవాలని హుజూర్ నగర్ ఎస్ఐ జి ముత్తయ్య గురువారం ఒక పత్రికా ప్రకటన ద్వారా వారిని కోరారు. ముఖ్యంగా పట్టణ, గ్రామ ప్రధాన రహదారులు, నేషనల్ హైవే మీద రాత్రివేళ పశువులు అకస్మాత్తుగా రావడం వల్ల అవి చీకట్లో కనపడక ద్విచక్ర వాహనదారులు, ఆటో, ఇతర వరాహనాల్లో ప్రయాణించే చోదకులు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతు న్నారని తెలిపారు. హుజూర్ నగర్ పట్టణంలో మెయిన్ రోడ్ లో కొంతమంది యజమానులు పశువులను ఇష్టం వచ్చినట్లుగావదలడం వల్ల అవి రహదారులపై ప్రమాదకరంగా ఉంటున్నాయని ఈ విషయంలో మున్సిపాలిటీ అధికారులు వారిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. మండలంలోని గ్రామాల్లో సమస్య పరిష్కారం కొరకు పంచాయితీ కార్యదర్శులు చొరవ తీసుకోవాలని అన్నారు. పశువుల వల్ల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించే విష యం లో గ్రామస్తులు పట్టణవాసులు పశువుల యజమానులు సహకరించా లని కోరారు

## రోడ్డు ప్రమాదంలో మూడు గేదెల మృతి

*మునగాల మే 1 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో మూడు గేదెలు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బారాకత్ గూడెంలో చోటుచేసుకుంది . వివరాల్లోకి వెళ్తే పశువులు మేతకు వెళ్లి రాత్రి వేళలో 65 నెంబర్ జాతీయ రహదారిపై తిరగటంతో రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. దీంతో మూడు పాడి గేదలు మృత్యువాత పడినట్లు తెలిసింది. గేదెల యజమాని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మండలంలో ఘనంగా మేడే వేడుకలు

***నడిగూడెం, మే 1, ప్రభాతవార్త:***

మండల కేంద్రమైన నడిగూడెంలో సిఐటియు ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐటియు మండల కన్వీనర్ మల్లెల వెంకన్న జెండాను ఆవిష్కరించారు. గ్రామ వీధుల గుండా ర్యాలీ చేపట్టారు. కార్మికుల హక్కులను కాలరాసే ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సమస్యల సాధనకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. కరివిరాలలో సిఐటియు ,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా జరపడం జరిగింది. భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు ఎస్ కె రసూల్ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్ కె మస్తాన్ మాట్లాడుతూ కార్మిక,కర్షక,శ్రామిక, రైతు కూలీల హక్కుల కోసం నిరంతరం పోరాడేది, చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినాల కోసం ఉద్యమిస్తూ వారి ఆత్మ బలిదానాల సాక్షి గా పుట్టిన ఎర్రజెండా పార్టీయేనని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను,విధానాలను తుంగ లో తొక్కి శ్రమదోపిడి కొనసాగిస్తున్నాయన్నారు. శ్రమదోపిడితోపాటు ఆర్థికంగా, మానసికంగా కుంగుబాటుకు గురి చేస్తున్నాయన్నారు. కార్మికుల హక్కుల కోసం, కార్మికుల సంక్షేమం కోసం, నిరంతరం సిపిఎం పార్టీ పోరాడుతుందనన్నారు. కార్మిక చట్టాల అమలును మోడీ ప్రభుత్వం కాలరాసే ప్రయత్నం చేస్తుందని, దీనికి వ్యతిరేకంగా కార్మిక సోదరులందరూ ఏకం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు,సిఐటియు నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ, జానీ, వీరయ్య, సురేష్, శ్యామ్, వీరబాబు, మహేష్, పీరయ్య, పుచ్చ అంజయ్య, జానీ పాషా,నజీర్, రాములు,మీరా సాహెబ్, వెంకన్న, నారాయణ, సతీష్ రెడ్డి,



రాజేష్, జమాల్ షరీఫ్, ఎల్లయ్య, భద్రయ్య, గ్రామపంచాయతీ కార్మికులు బజ్జూరి వెంకటరెడ్డి,సక్కుబాయి, లచ్చయ్య పాల్గొన్నారు. అదేవిధంగా ఆటో డ్రైవర్స్, భవన నిర్మాణ కార్మికుల సంఘం, పెయింటింగ్ వర్కర్స్ అసోసియేషన్, తదితర సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. రత్నవరం గ్రామంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. జెండా ఎగరవేశారు. గ్రామ వీధుల్లో ర్యాలీ చేపట్టారు. మండలంలోని సిరిపురం, వల్లపురం, రామాపురం, రత్నవరం, కాగిత రామచంద్రపురం, బృందావనపురం తదితర గ్రామాలలో కూడా మే డే వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా మేడే ఉత్సవాలు....

***కోదాడ, మే 1, ప్రభాతవార్త:***

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను గురువారం పట్టణంలో పలు రాజకీయపక్షాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో..... ఐఎన్ టీ యుసి కోదాడ ప్రాంతీయ అధ్యక్షులు పార సీతయ్య ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు నిర్వహించుకున్నారు. పట్టణంలో వేలాదిమంది కార్మికులతో ఐఎన్ టీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ని హుజూర్నగర్ రోడ్డులో టి పి సి డెల్గేట్ లక్ష్మీ ్మనారాయణ రెడ్డి ఐఎన్టియుసి అధ్యక్షులు పారసీతయ్య లు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన మహాసభలో వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం పని గంటలు శ్రమకు తగిన వేతనం ఐ ఎన్ టి యు సి కృషితో అమలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుం దని కార్మికులు ఐక్యంగా ఉండి ఐఎన్ టియు సి నాయకత్వంలో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి ల సహకారంతో కోదాడ డివిజన్ లో ఐ ఎన్ టి యు సి అనుబంద కార్మిక యూనియన్లకు కార్యాలయ భవనాలతో పాటు, సంక్షేమ పథకాలన్నీ వర్తింప చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, వంటి పులి వెంకటేష్, లారీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రామినేని శ్రీనివాసరావు , పాలూరి సత్యనారాయణ, సైదా నాయక్, గరినే శ్రీధర్, షఫీ, బచ్చు అశోక్, పంది తిరపయ్య, బాజన్ ఐఎన్టియూసీ నాయకులు శ్రీను, మిల్లు డ్రైవర్ లు, పెయింటర్లు, బైక్ మెకానిక్ లు , గుమస్తా లు తదితరులు పాల్గొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ........కోదాడలో మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) జిల్లా అధ్యక్షులు మధుబాబు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మధుబాబు జెండా ఆవిష్కరణ చేశారు, అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ప్రభుత్వానికి ఎంతో మంచి పేరు తెస్తున్నటు వంటి వైద్య ఆరోగ్యశాఖ యొక్క సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలన్నారు. అనేక ఏళ్లుగా పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు నిర్దిష్ట వేతనం అందించాలని, ఆరోగ్య భీమా కల్పించాలని, ఆశా కార్యకర్త చనిపోతే ఆ కుటుంబంలో అర్హులైన వారికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీ ్మనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్నేని బాబు, తెలంగాణ ఉద్యమకారులు రాయపూడి వెంకటనారాయణ, మాజీ కౌన్సిలర్లు కట్టేబోయిన శీను, పెండే వెంకటేశ్వర్లు, రాజు, ఆశా కార్యకర్తల నాయకులు కలమ్మ, విజయలక్ష్మి ్మ, బి.అరుణకుమారి, సునీత, లక్ష్మి ్మ, జి అరుణ, ముత్యాల రాణి ,రాధా, లక్ష్మి ్మ, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం ఆధ్వర్యంలో..... పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి సుందరయ్య భవన వరకు సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన భారీ ర్యాలీలో కార్మిక వర్గం పార్టీ శ్రేణులు ప్రజా సంఘాల నాయకులుపాల్గొన్నారు. అనంతరం సుందరయ్య భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు అధ్యక్షతన జరిగిన సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాములు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు




అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడులు గా కేంద్ర ప్రభుత్వం మార్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి. రైల్వే, బ్యాంకింగ్ రంగాలకు స్వదేశీ విదేశీ ప్రైవేట్ పెట్టబడును ఆహ్వానిస్తుందని ఆయన విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కార్మిక వర్గం పై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో దేశంలో ఉన్న అన్ని రంగాలు దెబ్బతిన్నాయనారు. వ్యవసాయ పారిశ్రామిక రంగాలు దెబ్బతిన్నాయని ఆయన విమర్శించారు. దేశంలో మతతత్వ రాజకీయాలు రెచ్చగొట్టి కేంద్ర ప్రభుత్వం కాలం గడుపుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు తమ హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తన ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు రానున్న కాలంలో మేడే పోరాటస్ఫూర్తితో హక్కుల కోసం కార్మికులందరూ ఐక్యమై ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ సిపిఎం నాయకులు జుట్టు కొండ బసవయ్య సిపిఎం పట్టణ నాయకులు దాసరి శ్రీను ప్రముఖ వైద్యులు డాక్టర్ సూర్యనారాయణ సిఐటియు నాయకులు చెవుల వెంకటేశ్వర్లు షేక్ జానీ నారదాసు శ్రీను రామారావు నక్క గోపి రాముడు శేషయ్య కృష్ణ ఏసోబు బాబు మరియు వివిధ సంఘాల

# చైతన్యం తెగింపుతోనే కార్మికుల హక్కుల చేకూరుతాయి

***అనంతగిరి మే 01 ప్రభాత వార్త:***

మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు.చైతన్యం తెగింపుతో కూడిన నిరంతరం పోరాటం వల్లనే కార్మిక హక్కులు చేకూరుతాయని సిపిఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అన్నారు.మండల కేంద్రంలో సిఐటియు సిపిఐ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మే డే దినోత్సవం పురస్కరించుకొని సిపిఐ ఆధ్వర్యంలో శాంతినగర్ గ్రామం నుండి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కొరకు భవిష్యత్తు పోరాటాలకు నాంది పలకలని అన్నారు.ఎందరో కార్మిక హక్కుల కోసం తమ ప్రాణాన్ని త్యాగం,పోరాటాల ఫలితంగానే మేడే కార్మికుల పండుగ దినమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఏఐటిసి ప్రధాన కార్యదర్శి రసాయన రవి,మండల యువజన సంఘం అధ్యక్షుడు వీరయ్య,వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి నాగభద్రం,శాంతినగర్



శాఖ కార్యదర్శి వీరబాబు, పంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు హనుమంతు,తండా నాయకులు నాగేశ్వరరావు,మొగలైకోట నాయకులు నూకల శ్రీను,సురేష్ పాల్గొన్నారు.

## కోదాడ

### కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను ఎండగట్టాలి


***చిలుకూరు మే 1 ప్రభాతవార్త***



క్తార్మిక వ్యతిరేక ప్రభుత్వాలను ఎండగట్టాలని స్వాతంత్ర సమరయోధులు సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు అన్నారు గురువారం మేడే ఉత్సవాలలో భాగంగా డీఎన్ భవన్ వద్ద జెండా ఎగురవేసి మాట్లాడారు 138వ మేడే ఉత్సవాలను చిలుకూరు మండలంలో సిపిఐ పార్టీ వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు డీఎన్ భవన్ నుండి 150 బైకులతో ర్యాలీ నిర్వహించి గంటల పుల్లయ్య స్తూపం వద్ద నివాళులర్పించారు 1886లో సీకాకు నగరంలో కార్మికుల హక్కులను సాధించుకున్న గుర్తుగా మేడే ఉత్సవాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొండ కోటయ్య సిపిఐ కార్యదర్శులు సాహెబు ఆలీ చిలువేరు ఆంజనేయులు నాయకులు శ్రీరాపురపు శ్రీనివాసరావు దొడ్డ వెంకటయ్య చేపూరి కొండలు, బలబోయిన రాంబాబు వడ్డేపల్లి కోటేష్ మల్లె పంగు సూరి కృష్ణమూర్తి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

### ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

***అనంతగిరి మే 01 ప్రభాత వార్త :***



మండలంలోని బొజ్జగూడెం తండ గ్రామంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే పురస్క రించుకొని ఏఐటీయూసీ జెండాను సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాస రావు ఎగురవేశారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు కార్మికుల పనిదినాలు 8గంటలు చేయాలని పరిశ్రమల యజమానులతో విరోచితంగా పోరాడిన సందర్బంలో అనేక మంది కార్మికులు అసువులు బాసినారు వారిని స్మరించుకుంటూ అప్పటి నుండి ఇప్పటి ఏఐటీయూసీ కార్మికుల పక్షాన పోరాడుతూనే ఉందన్నారు.ఏదైనా సందర్బంలో సంఘటీత,అసంఘటీత కార్మికులు మన హక్కులపై పోరాడాల్సి వస్తుందన్నారు. కార్మికులు నిరంతరం శ్రమజీవులు రెక్కడితే గాని డొక్కా ఆడదు అనే పరిస్థితి నేటికీ వారు అనుభవిస్తున్నారు.139వ ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్బంగా అయన కార్మికులందరికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ కార్యదర్శి పోతురాజు సత్యనారాయణ,మిల్ డ్రైవర్స్ యూనియన్ కార్యదర్శి షేక్ సైదా,హమాలీ యూనియన్ ఉపాధ్యక్షులు పొలంపల్లి రాఘవులు,షేక్ బాబు, సహాయ కార్యదర్శులు భుక్యా కోటేశ్వరరావు,గుగులోతు శ్రీనివాస్, హమాలి,మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు బానోతు నాగులు,సుధాకర్,రాంబాబు, సైదా,నాగేశ్వరావు,బుజ్జి కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మేడే ఉత్సవాలు

***మునగాల మే 1 ప్రభాతవార్త***



కార్మిక దినోత్సవం పురస్కరించుకొని మునగాల మండలంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్మికులు పోరాటాల ద్వారానే కార్మిక హక్కులను సాధించుకుంటారు పోరాటం చేయకుండా సమస్య పరిష్కారం కాదని అందుకు కార్మికులు కర్షకులు కలిసి పోరాడాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. గురువారం సిఐటియు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వివిధ సెంటర్లలో కార్మిక సంఘాల జెండాలను ఎగురవేశారు. తాపీ మేస్త్రి హమాలి మేస్త్రి ఎలక్ట్రికల్ వర్కర్ అసోసియేషన్,ఆటో యూనియన్, ఘనంగా చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జె విజయలక్ష్మి ్మ చంద్రయ్య,స్టాలిన్ రెడ్డి, కృష్ణారెడ్డి, సైదులు, లింగయ్య, గోపయ్య, నాగయ్య, వెంకట్ రెడ్డి, షేక్ దస్తగిరి, నాగేంద్రబాబు, పాషా మేస్త్రి, నాగరాజు, వెంకటేశ్వర్లు, మైసయ్య గౌడ్, అంజయ్య, జానయ్య, నాగయ్య,రవి, పరశురాములు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

## మేడే ఉత్సవాల్లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

*బీబీనగర్, మే 1 ప్రభాతవార్త:*

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని, ఈనెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం బీబీనగర్, కొండమడుగు, జమీలాపేట గ్రామాలలో వివిధ యూనియన్ల జెండాలు, పార్టీ జెండాలను 139 వ మేడే ఉత్సవాలను పురస్కరించుకుని ఎగురవేశారు. ఈ సందర్భంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు శీఘ్రగతిన ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. పని గంటల పెంపుతో పాటు ఇప్పటివరకు చట్ట ప్రకారం పొందుతున్న సౌకర్యాల నుండి కార్మికులను దూరం చేయనున్నదని అన్నారు. నూతన వ్యవసాయ చట్టాలను వెనక్కు తీసుకుంటున్నట్టే తీసుకుని తిరిగి వాటిని అమలు చేసేందుకు గట్టిగా పూనుకుంటుందని అన్నారు. ఇవే గనుక అమలు జరిగితే రైతులు తమ భూముల్ని వదిలిపెట్టి ఆ భూముల్లోనే కూలీలుగా మారి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయాల్సి ఉంటుందని అన్నారు. పౌర సమాజానికి సంబంధించిన కొత్త క్రిమినల్ చట్టాలను తీసుకొచ్చి పోలీస్ వ్యవస్థకు మరిన్ని అధికారాలు కట్టబెట్టి ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు కావలసినటువంటి చట్ట సవరణలు చేశారని గుర్తు చేశారు. సావ రాన్యులు, పేదలపై భారాలు మోప ఁతూ ధనవంతులకు, కార్పొరేట్ శక్తులకు అనేక రాయితీ లుస్తుందని అన్నారు. ఉద్యమాలు చేస్తు న్నటువంటి ప్రజా సంఘాలపైన, ప్రశ్నించే మేధావుల పైన ఉక్కుపాదం మోపుతుందని అన్నారు. మెజారిటీ ప్రజల పైన భారాలు వేస్తూ, మైనారిటీలుగా ఉన్న కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, కర్షకులు, సమస్త ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ కందాడి దేవేందర్ రెడ్డి, గ్రామపంచాయతీ యూనియన్ రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ, పార్టీ పట్టణ కార్యదర్శి ఓవల్దాస్ సతీష్, ఎరుకలి బిక్షపతి, రేసు రామచంద్రారెడ్డి, బండారు శ్రీరాములు, నాయకులు దండబోయిన శ్రీశైలం, మంద చక్రపాణి, చీర నగేష్, శివగల్ల పాండు, జంగయ్య, నరసమ్మ, సుధాకర్, ఎర్రనోళ్ల లక్ష్మయ్య, పొట్ట మైసయ్య, గుంటిమీది యాదగిరి, బాలరాజు, పంజాల అంజయ్య, మంచాల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మేడే వేడుకలు

*రామన్నపేట, మే 1 ప్రభాతవార్త*

మేడే వేడుకలను మండల కేంద్రంలోనీ విద్యుత్ కార్యాలయంలో తెలంగాణ విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జండాను సబ్ డివిజన్ లీడర్ నల్ల రాములు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కార్మికులను ఉద్దేశించి చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు అల్లే రమేష్, సెక్రటరీ గంగుల సోమేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ 1104 యూనిట్ ఎల్లవేళలా కార్మికుల సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ మేకల సురేష్, డివిజన్ జాయింట్ సెక్రెటరీ నోముల యాదయ్య, రామన్నపేట సెక్షన్ లీడర్ ఎస్కె. చాంద్. సిబ్బంది పగడాల వేణు, సత్తి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీను, వెంకటేశం, యం. యాదగిరి, యాదగిరి, నవీన్, సంతిష్, బాల నర్సయ్య, గోపాల్, జహంగీర్, విజయ, సాయి, చిన్నారావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అలాగే సీపీఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి ఊట్కూరి నరసింహ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గొరిగెనరసింహాలు మాట్లాడుతూ కార్మికులకు 16 గంటల పనిని రద్దుచేసి వారి ఆరోగ్యాలను కాపాడడానికి ఎనిమిది గంటలకు కుదించాలని, ఒక రోజు సెలవు ఇవ్వాలని, సంవత్సరానికి ఒకసారి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంఘం నాయకులు పర్షా సుదర్శన్, నాయకులు కందుకూరి దుర్యోధన్, లారీ డ్రైవర్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోపగోని అశోక్, బత్తుల సత్తయ్య, గోపగోని భాస్కర్, ఆకిటి శ్రీను, పెయింట్స్ వర్కర్స్ యూనియన్ బాధ్యులు తెల్లా శేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, బాలగోని మల్లయ్య, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, ఊట్కూరి భగవంతు, శివరాత్రి సమ్మయ్య, నంగునూరు యాదయ్య, మల్లేశం, దండుగుల సమ్మయ్య, గాలయ్య, ఎర్ర బిక్షపతి తదితరులు పాల్గొన్నారు




# మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు ఉద్యమించాలి

*రామన్నపేట, మే1 ప్రభాతవార్త*

కార్మికులు చిందిన రక్తం త్యాగ ఫలితాంగా వచ్చిన మేడే స్ఫూర్తితో కార్మికుల సమస్యలపై సంఘటీతంగా ఉద్యమించాలని సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య అన్నారు. స్థానిక పార్టీ మండల కార్యాలయంలో గురువారం మేడే ఉత్సవాల సందర్భంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా పూలమాల వేసి జోహార్లు అర్పించారు. అనంతరం సిపిఎం, సీఐటీయు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి జండా ఆవిష్కరణలు జరిపారు. పని గంటలు తగ్గించాలని చికాగో నగరంలో పోరాడిన వీరుల బలిదానంతో మేడే ఏర్పడిందని ఇప్పటికీ కార్మికులకు చేసిన పనికి కనీస పనికి కనీస వేతనం దక్కాలని కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు. కనీస వేతన నెలకు 26వేల రూపాయలు అందించాలని అన్నారు. సీఐటీయు ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలుసీఐటియు ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన సంఘటీత, అసంఘటీత కార్మిక రంగాలు భవన నిర్మాణ కార్మికులు, హమాలి, గ్రామ పంచాయంతి, ట్రాన్స్ పోర్ట్ యూనియన్ సంఘాలు జండా ఆవిష్కరణ జరిపారు. సీఐటీయు మండల కన్వీనర్ గొరిగే సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఈ నెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేసి కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కందుల హనుమతు, బోయిని ఆనంద్, నాయకులు గాదె నరేందర్, నాగటి ఉపేందర్, మీర్ ఖాజా అలీ, గన్నెబోయిన విజయ భాస్కర్, నీల అయిలయ్య, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ఆముద ఆంజనేయులు, సీఐటీయు జిల్లా నాయకులు బందెల బిక్షం, గ్రామ పంచాయతి కార్మిక సంఘం నాయకులు నకిరేకంటి రాము, గాదె ఎల్లయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు తరిగొప్పుల వెంకట్ రెడ్డి, రాసాలా రమేష్, గొల్లూరి నాగరాజు, హమాలి సంఘం నాయకులు గొరిగే అంజయ్య, నాగటి అంజయ్య, నాయకులు పల్లె సత్యం, గంజి అశోక్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.




## భువనగిరి వార్త



# ఇంటర్ ప్రథమ సంవత్సర జిల్లా టాపర్ ను సన్మానించిన కలెక్టర్

*వలిగొండ మే 1 ప్రభాతవార్త :*



వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో జిల్లాలోని అత్యధిక మార్కులతో బైపీసీలో 440 మారుకలకు 425 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిన గంజి సరస్వతిని గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ హనుమంతరావు అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించి సైకిల్ ను బహుమతిగా అందించి ఆశీర్వదించి మాట్లాడుతూ సెకండ్ ఇయర్ లో కూడా ప్రథమ స్థానంలో నిలిచి నీట్ లో సీట్ సాధించి డాక్టర్ గారు రావాలని దీవించారు. అదేవిధంగా ప్రిన్సిపల్ లక్షీ ్మకాంత్ కుమార్ అధ్యాపక బృంధం ఆమెను ఘనంగా సన్మానించి అభినందించారు.

# ఘనంగా మాధవరెడ్డి జయంతి వేడుకలు

*బీబీనగర్, మే 1 ప్రభాతవార్త*



:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి జయంతి వేడుకలను మండలంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, బొక్క మోహన్ రెడ్డి ఈసారపు అచ్చయ్య గౌడ్ , పిఎసిఎస్ మాజీ చైర్మన్ గాజుల సత్యనారాయణ గౌడ్, టిడిపి రాష్ట్ర పార్టీ కార్యదర్శి మన్నే సంజీవరావు, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి సురకంటి జంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జే. భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు డి. రామస్వామి, కార్యదర్శి మోటే వీరేశం, కోశాధికారి బాలయ్య, గుదే శ్రీశైలం యాదవ్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ర్యాంకు సాధించిన అక్షయని అభినందించిన కలెక్టర్

*భువనగిరి రూరల్ మే 01 ప్రభాతవార్త:*



బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో భువనగిరి పట్టణ కేంద్రం లోని విజ్ఞాన్ హై స్కూల్ విద్యార్థిని ఎం అక్షయ 583 మార్కులతో జిల్లా మొదటి ర్యాంకు సాధించినందుకు గాను గురువారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు కలెక్టర్ కార్యాలయంలో శాలువాతో సత్కరించి మెమొంటో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు బాధ్యత, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డిని కోరారు. ఆధ్యాపకులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక హక్కుల సాధనకు ఎర్ర జెండా పోరాటం కొనసాగాలి

మునుగోడు మే 01 ప్రభాత వార్త

139 సంవత్సరాలుగా కార్మిక హక్కుల సాధన కోసం ఎర్ర జెండా పోరాటం సాగిస్తోంది" అని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పరి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ కార్మిక దినోత్సవం (మే 1) సందర్భంగా సిపిఐ, అనుబంధ కార్మిక సంఘాలైన ఏఐటియుసి మిల్లు హమాలీ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, మార్కెట్, సెంట్రింగ్, ఆటో మరియు చిరు వ్యాపారాల సంఘాల ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ, ఏఐటీయూసీ నేతలు ఎర్ర జెండాలను ఎగురవేసి, కార్మిక సంఘాల నాయకులు ప్రాముఖ్యమైన



ప్రసంగాలుచేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని, లేబర్ కోడ్ల పేరుతో కార్మిక చట్టాలను సవరించడం ఆందోళనకరం అని విమర్శించారు. "కార్పొరేట్ శక్తులు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు బదులు కార్పొరేట్ శ్రేయస్సు కోసం పని చేస్తోంది" అని వారు విమర్శించారు. శ్రమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, పార్టీ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జడ్పిటిసి గోసుకొండ లింగయ్య, బండమీది యాదయ్య, మందుల పాండు, ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శులు దుబ్బ వెంకన్న, బెల్లం శివయ్య, ఈదులకంటి కైలాస్, మద్దినేని జానీ, కురుమర్తి ముత్తయ్య, నందిపాటి అశోక్, కాసిం సత్యనారాయణ, ప్రజా సంఘాల నాయకులు ధాం ఖాసిం, వాగ్రే ముత్తయ్య, బోయపర్తి యాదయ్య, పందుల చిన్న నరసింహ, బేమనపల్లి స్వామి, గిరి, ప్రేమలత, అండాలు, రేణుక, యట్ పద్మ, యువజన విద్యార్థి సంఘాల నాయకులు కట్ట దశరథ్, పులకరం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవం



మర్రిగూడ,1మే,(ప్రభాతవార్త):

మర్రిగూడ మండల పరిధిలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సిఐటియు కమ్యూనిస్టులేనని అన్నారు. 12 గంటల పని విధానాన్ని తరిమికొట్టి 8గంటలుగా సాధించుకున్న రోజు మేడే అని అన్నారు. కేంద్రంలో నరేంద్రమోడీ నాలుగు లేబర్‌కోడ్‌లను తెచ్చి కార్మికులను కట్టు బానిసలుగా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని అన్నారు. 4 లేబర్ కోడ్‌ల రద్దు కోసం పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కనీస వేతనం 26వేలు, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ కల్పించాలని, రైతులకు గిట్టుబాటు ధర, ఉపాధి హామీ కూలీలకు రూ. 600వేతనం, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత, కూలీ పెంచాలని అన్నారు. గ్రామపంచాయతీ, భవన నిర్మాణ, మిషన్ భగీరథ, మధ్యాహ్న భోజన కార్మికులు మండల కేంద్రంలో జెండాలు ఆవిష్కరించారు. ఇందుర్తి, శివన్నగూడెం, మర్రిగూడెం, కమ్మగూడెం, లెంకలపల్లి, భీమనపల్లి, తిరుగండ్లపెల్లి గ్రామాల్లో కార్మికులు ర్యాలీ నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఇందుర్తిలో భవన నిర్మాణ కార్మికులు పగిళ్ల రామచంద్రం, సిపిఎం జెండా ఆవిష్కరణ గడగోటి వెంకటేష్, పిట్టల రమేష్, నీలకంఠం రాములు, కొట్టం యాదయ్యలు చేశారు, శివన్నగూడెం హమాలీవర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అబ్బనగొని యాదయ్య, మర్రిగూడ చౌరస్తాలో సల్వోజు రామలింగాచారి, జిపి వర్కర్స్ యూనియన్ మండల నాయకులు ఊరుపక్క వెంకటయ్య, నక్క నరసింహ, లంకలపల్లి జిపి యూనియన్ నాయకులు గుండెపురి నరసింహ, మర్రిగూడ మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పిడిగం వెంకటయ్య, భీమనపల్లి రమావత్ రాజు నాయక్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నామ సైదులు, పెరుమాండ్ల మంజుల, ఒంపు ముత్తమ్మ, మైలారం యాదమ్మ, కంబాలపల్లి జ్యోతి, మాడుగుల శీను, బడే లక్ష్మీకాంత్, ఆవుల ముత్తయ్య, ఏరుకొండ రాఘవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు




మర్రిగూడ,1మే,(ప్రభాతవార్త):

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ఉపాధి, ఉద్యోగ వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని సిపిఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి అన్నారు. మర్రిగూడ మండల కేంద్రంలో పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారి వర్గాల ప్రయోజనాలకోసం పని చేస్తూ కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధి వర్గాల ప్రయోజనాలను పట్టించుకోవడంలేదని అన్నారు. అన్ని వర్గాల ప్రయోజనాలకోసం పోరాటాలు నిర్వహించి సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్, ఆకుల రఘుమయ్య, ఎరుకల యాదయ్య, అయితగోని వెంకటయ్య, కౌన్సిల్ సభ్యులు జక్కుల అంజయ్య, ఇసుకల్ల మహేందర్, ఆకుల వెంకట్రామ్ పటేల్, లవాల నరసింహ, శిరసవాడ నరసింహ, బాలయ్య, కొట్టం యాదయ్య, ఇస్కిల్ల మహేందర్, లింగయ్య, కర్నాటి అంజయ్య, పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టిఆర్ ఫౌండేషన్ చైర్మన్

చండూరు,1మే,(ప్రభాతవార్త):



మండలంలోగల గొల్లగూడెం గ్రామానికి చెందిన నాగలగాని పెద్ద నరసింహ అరుణల కుమారుడు సుధీర్ కుమార్ సాత్విక వివాహం భవాని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకకు గురువారం టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్‌రామ్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పిన్నింటి నరేందర్‌రెడ్డి, ఇరిగి రామకృష్ణ, నకిరేకంటి లింగస్వామి, తదితరులు ఉన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

చండూరు,1మే,(ప్రభాతవార్త):



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చండూరు మండల సమితి ఆధ్వర్యంలో ఘనంగా మేడే నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామ్రేడ్ నలపరాజు రామలింగయ్య హాజరయ్యారు. సిపిఐ కార్యాలయం వద్ద ఉన్న అరుణ పతాకాన్ని మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్ ఎగురవేశారు. అనంతరం గుండ్రపల్లి ఎక్స్ రోడ్ లో ఉన్న అమరజీవి కామ్రేడ్ మందడి నర్సింహారెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, చౌరస్తాలో అరుణపతాకాన్ని కామ్రేడ్ నలపరాజు రామలింగయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తిప్పర్తి రాములు, దోటి వెంకన్న, చెదుబుద్ధి ఉషయ్య, జెల్లా శ్రీను, బండమీది వెంకన్న, ఇరిగి సంజీవ, కర్నాటి వెంకటేశం, చీకటిమామిడి యాదయ్య, పల్లె నరసింహ, శివల్ల లింగస్వామి, గద్దం నవీన్, లక్ష్మీనరసింహ, కాశముల శీను, పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థులు

చండూరు,1మే,(ప్రభాతవార్త):

ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పది ఫలితాలలో చండూరు మున్సిపాలిటీలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు 94 మంది పది పరీక్షలు రాయగా, 87మంది ఉత్తీర్ణత పొంది, 92.55శాతం ఫలితాలు సాధించారు. మొదటి ర్యాంకు 505 సరిపల్లి మౌనిక, 2వ ర్యాంకు 494మార్కులతో కాసాల శివ, 3వ ర్యాంకు 492 మార్కులతో కల్లెట్ల హారిక పొందారు. మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎడ్ల భిక్షం, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

# ఘనంగా మేడే పండుగ

గట్టుప్పల్,1మే,(ప్రభాతవార్త):

మేడే సందర్భంగా గురువారం గట్టుప్పల్‌లో సిపిఎం గట్టుప్పల్ టౌన్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా మేడే పండుగను నిర్వహించారు. కార్మికులంతా ఏకమై పోరాడాలని, పోరాడితే పోయేదేమీ లేదని, బానిస సంకెళ్లుతప్ప అని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. టౌన్‌శాఖ కార్యదర్శి కర్నాటి సుధాకర్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గట్టుప్పల్ మండల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




## క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం: ఎమ్మెల్యే



మునుగోడు మే 01 ప్రభాత వార్త

క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మునుగోడులోని క్యాంప్ కార్యాలయంలో క్షయ వ్యాధికి సంబంధించిన అవగాహన పోస్టర్‌లను విడుదల చేశారు. పతి ఒక్క ప్రజాప్రతినిధి మరియు శాఖల అధికారులు ఈ అవగాహన కార్యక్రమాల్లో భాగస్వాములై, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. "క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వారు ఉచితంగా పరీక్షలు చేయించుకొని, ప్రభుత్వం అందించే ఉచిత మందులను పూర్తిగా వాడాలని, మునుగోడు నియోజకవర్గాన్ని క్షయ రహితంగా మార్చుచేయడానికి మనందరం కలిసికట్టుగా కృషి చేద్దాం" అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి మునుగోడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నర్మదా, పిహెచ్ఎన్ మంగిబాయి , ఎస్టీఎస్ సైదులు , అజయ్, ఎంపిహెచ్ఎ ధనమ్మ మరియు ఇతర అధికారులు, పాల్గొన్నారు.


## కులగణనకు మద్దతుగా నిలిచిన రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు



మునుగోడు మే 01 ప్రభాత వార్త

నిన్న కేంద్ర కేబినెట్ సమావేశంలో జన గణనలో కులగణన చేపట్టనున్నట్లు తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తూ, తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న ఢిల్లీ జంతర్ మంతర్ లో నిర్వహించిన మహాధర్నాలో పాల్గొన్నారు. జాతీయ కులగణన ఉద్యమానికి మద్దతు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం ఆయన నివాసంలో కలిసి బీసీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొనగంటి విజయ్ గౌడ్ పాల్గొని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ, "కులగణన ద్వారా వాస్తవిక సామాజిక మరియు ఆర్థిక స్థితిగతులను వెలుగులోకి తీసుకొచ్చే అవకాశం ఉంది. బీసీలకు న్యాయమైన వాటా కల్పించాలంటే కులగణన అవసరమని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన చెరుకు లింగం గౌడ్



మర్రిగూడ,1మే,(ప్రభాతవార్త):

నరేంద్రమోడీ క్యాబినెట్‌లో దేశంలో మొట్టమొదటిసారిగా జనాభా లెక్కల్లో భాగంగా కుల గణన కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా తెలంగాణ బిసి ఉద్యమకారుల తరుపున బిఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాబోయే కాలంలో బిసి కుల గణన సందర్భంగా బిసి కులాలకు, బిసి విద్యార్థులకు ఎన్నో లాభదాయకాలు ఉన్నాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయానికి రావడం సంతోషకరమైన పరిణామమని లింగం

# ధాన్యం తరలింపునకు ఎక్కువ సంఖ్యలో లారీలు ఏర్పాటు చేయాలి

## ఆకస్మిక తనిఖీలో ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*

ధాన్యం కొనుగోలు కేంద్రంలో సరైన లారీలను ఏర్పాటు చేయకపోవడంపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆగ్రహం వ్యక్తం చేశారు.రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ నార్కెట్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడా లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలో సరైనన్ని లారీలు లేకపోవడం వల్ల ధాన్యం తరలింపు మందకోడిగా నడుస్తున్నదని తెలుసుకొన్న ఆమె లారీ కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఎక్కువ వాహనాలు ఏర్పాటు చేసి



తక్షణమే ధాన్యాన్ని తరలించాలని ఆదేశించారు. ధాన్యాన్ని తరలించేందుకు సకాలంలో ఎక్కువ లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించినప్పటికీ స్పందించనందుకు గాను లారీ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని అధికారులను ఆదేశించారు .అవసరమైతే కాంట్రాక్టర్ కు చెల్లింపులు ఆపాలని చెప్పారు. ధాన్యం సేకరణ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించిన చర్య తప్పదని ఆమె హెచ్చరించారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినప్పుడు తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు తరలించడంలో ఎట్టి పరిస్థితులలో నిర్లక్షయం వహించవద్దని చెప్పారు.మిల్లర్లు సైతం వెంటనే ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని తెలిపారు. రైతులు సరైన తేమశాతంతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిట్యాల లో ఉన్న ఉదయ రైస్ ఇండస్ట్రీస్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని, అలాగే హమాలీలు సైతం త్వరితగతిన ధాన్యాన్ని దించుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ ధాన్యం అన్లోడ్ చేసుకునేందుకు 7,8 లారీలు మాత్రమే ఏర్పాటు చేయగా, ఇంకా ఎక్కువ మొత్తంలో లారీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, అధికారులు తదితరులు ఉన్నారు.

# వర్మి కంపోస్టు ద్వారా గ్రంచాయతీలకు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*

వర్మీ కంపోస్టు ద్వారా గ్రామ పంచాయితీలకు ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన అన్నారు.గురువారం ఆమె జిల్లాలోని చిట్యాల, నార్కెట్ పల్లి మండలాలలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, గ్రామపంచాయతీల ద్వారా నిర్వహిస్తున్న పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి పనులను తనిఖీ చేశారు . నార్కెట్పల్లి మండలం బ్రాహ్మణ వెల్లేములలో పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు.పల్లె ప్రకృతి వనం 3 సంవత్సరాల క్రితమే పూర్తి కావడంతో పల్లె ప్రకృతి వనం నిర్వహణ బాధ్యతలను ఉపాధి హామీ ద్వారా చేయలేకపోతున్నట్లు నిర్వాహకులు తెలపగా, పల్లె ప్రకృతి వనంలోని చెట్లకు గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా క్రమం తప్పకుండా నీరు అందించాలని, అదే విధంగా గ్రామపంచాయతీ ద్వారా నిర్వహణ బాధ్యతలను సైతం చూడాలని ఆమె సూచించారు. అనంతరం నార్కెట్



పల్లి లో సెగ్రిగేషన్ షెడ్‌ను సందర్శించి వర్మి కంపోస్ట్ తయారీని తనిఖీ చేశారు. ఉదయం ఎన్ని గంటలకు వస్తారని? చెత్తను వేరు చేసేటప్పుడు తడి చెత్త పొడి చెత్త ఎలా వేరు చేస్తున్నారని? కూలీలను అడిగి తెలుసుకున్నారు. వర్మి కంపోస్ట్ ద్వారా వచ్చిన ఎరువును గ్రామపంచాయతీ మొక్కలు ,ఇతర మొక్కలకు వాడుతున్నామని తెలుపగా, గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చే విధంగా వర్మి కంపోస్టును తయారు చేయాలని, వచ్చిన మొత్తంలో కొంత వర్మీ కంపోస్ట్ అమ్మినట్లయితే గ్రామపంచాయతీకి ఆదాయం వస్తుందని డైరెక్టర్ చెప్పారు.మాధవఎడవల్లిలో ఒక రైతు పొలంలో ఏర్పాటు చేసిన నీటి కుంటను డైరెక్టర్ పరిశీలించారు.నీటి కుంట నిర్వహణ గురించి రైతును అడుగగా సదరు రైతు తనకు 4 ఎకరాల భూమి ఉందని, వర్షాకాలంలో ఊట కుంటలోని నీరు పొలానికి వినియోగించడంతో పాటు, చేపలు పెంచుకునేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు.ఉపాధి హామీ పథకం కింద గడ్డపారలు సరఫరా చేయడం లేదని, అలాగే గతంలో పార కోసం ప్రతిరోజు పది రూపాయలు ఇచ్చేవారని ఇప్పుడు ఇవ్వటం లేదని కూలీలు తమ సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకురాగా విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని చెప్పారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి,పిడి డిఆర్డిఏ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య గారు, అడిషనల్ పిడి నవీన్, స్థానిక ఎంపీడీవో ఉమేష్, స్థానిక ఎంపీఓ సుధాకర్, స్థానిక ఏపీఓ యాదయ్య మరియు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు.

# ఘనంగా మేడే ఉత్సవాలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*

మండల కేంద్రంలో సిపిఐ(ఎం), సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి హాజరై మాట్లాడుతూ 1988లో రష్యాలో చికాగో నగరంలో జరిగిన దోపిడీదారులకు కష్టజీవుల పోరాటంలో కార్మికులు విజయం సాధించారని అన్నారు. 12 గంటల పని విధానాన్ని పోరాటంలో ఎనిమిది గంటలకు సాధించుకున్నారు ఈ పోరాటంలో ఎంతో మంది కార్మికులు అమరులైనారు ఆ అమరుల పోరాట నెత్తుటి చుక్కల్లో పుట్టిందే ఎర్రజెండా అని అన్నారు. ఎర్రజెండా కార్మికులకు, కర్షకులకు, రైతులకు కూలీలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వీళ్ళ పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని. దేశంలోప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల



రాజ్యాం కొరకు పోరాడుదాం చేద్దామని అన్నారు.అమెరికా నగరం చికాగో పట్టణంలో లక్షలాదిమంది కార్మికులు 12 గంటల పని విధానం రద్దుయ్యే వరకు పోరాడి వేలది మంది కార్మికులు ఆత్మబలిదానం చేసిన రోజు మే 1 మే డే దినోత్సవం అని తెలిపారు. సమస్త ప్రజలకు మేడే శుభాకాంక్షలు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. సిఐటియు సిపిఎం నిరంతరం కర్మిక ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహిస్తుందని భూమి, భుక్తి విముక్తికై సాగిన తెలంగాణ సాయుధ పోరాట వారసులుగా భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలియజేశారు. హమాలి అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆశ అంగన్వాడి స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని మధ్యాహ్న భోజనం కార్మికులు భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్,కుమార్ శంకర్,దండు రవి, ఆమనగంటి ఐలయ్య, జాల యాదమ్మ, బోల్లెదు సైదులు, ఆమనగంటి గోపీనాథ్, నరేష్,వేణు వడ్డేపల్లి రవి, మంద గోపాల్, యాదయ్య, మంద ఎల్లయ్య, దండు నాగరాజు, శ్రీను, వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

*చిట్యాల, మే 1, ప్రభాతవార్త*

కార్మికులు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. చిట్యాల లో సిఐటియు, సిపిఎంలో ఆధ్వర్యంలో గురువారం జరిగిన మేడే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కష్టజీవుల హక్కుల కోసం నిరంతరం కృషి చేసేది కమ్యూనిస్టులే అని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను నేటి పాలక పక్షాలు పన్నెండు గంటల పని దినాలను అమలు చేయడం కోసం పోటీ పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వివిధనప్రాంతాల్లో అవిశెట్టి శంకరయ్య, జడల నర్సింహా, రైస్ ఏళ్ల మారయ్య, అజీజ్, అఫ్జల్, మల్లెబోయిన సింహాద్రి, బరాల స్వామి, కమ్మంపాటి నర్సింహా, మోటె క్రిష్ణయ్య, నాగయ్య జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, పబ్బు స్వామి, తాడూరి చంద్రం, తిరుపతి, సిలివేరు అంజయ్య, దాడి అరుణ మేడి సుగుణమ్మ, బాకీ అండాలు, మల్లారెడ్డి,బండారు శంకర్, మాదరబోయిన వెంకన్న, అక్కెనపల్లి నాగయ్య, జిట్ట స్వామి, అర్జున్ తదితరులు ఉన్నారు.




# కాంగ్రెస్ ఆధ్వర్యంలో మే డే



*నకిరేకల్. మే 01 .ప్రభాతవార్త*

మ్తే డే దినోత్సవం సందర్భంగా గురువారం నాడు నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి భారీ ర్యాలీ నిర్వహించి పట్టణంలోని మెయిన్ సెంటర్ , ప్రభుత్వ ఆసుపత్రి . బస్టాండ్ సమీపంలో, కార్మిక విభాగం జెండా ఆవిష్కరించిన. ఎమ్మెల్యే వేముల వీరేశం ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఈ మే డే అంటే కార్మికుల అనేక త్యాగాలు సమ్మేళనంకార్మికుల హక్కులను సాధించుకున్న దినం గా మేడే..విరాజిల్లు తున్నదిఈ దేశంలో కార్మికుల పక్షాన అనేక చట్టాలు తీసుకవచ్చన ఘనత కాంగ్రెస్ పార్టీదే...!!ఈ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక పక్షపాతి..కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టడానికి కారణం ఐన వ్యకి రాహుల్ గాంధీ ఈ దేశంలో రాహుల్ గాంధీ నాయకత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వం మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందిఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ .మాజీ చైర్మన్. పూజర్ల షంబయ్యా .స్థానిక మున్సిపాలిటీ చైర్మన్. చౌగోని రజిత .శ్రీనివాస్ .మార్కెట్ కమిటీ చైర్మన్ .గుత్త . మంజుల. మాధవరెడ్డి పి.ఎ.సి.యస్. చైర్మన్ నాగులవంచ .వెంకటేశ్వర్ల. స్థానిక కౌన్సిలర్ లు. కార్మిక సంఘాల నాయకులకు. తదితరులు పాల్గొన్నారు

# అమరవీరుల స్ఫూర్తి తో ముందుకు సాగాలి :

*చిట్యాల, మే 1, ప్రభాతవార్త*



1886లో చికాగో నగరాన కార్మికులు మేరోజున దోపిడిక వర్గాలకు వ్యతిరేకంగా పోరాడుతూ తమ రక్తాన్ని చిందించారని అది నేటికీ మహోజ్వలమై, మహోన్నతమై, మహితాత్మకమై కార్మిక వర్గం ముందుకు సాగుతోందని ప్రజాపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి అన్నారు. మే డే సందర్భంగా మాట్లాడుతూ నేడు తీరిశి కాంగ్రెస్ లు నాడు కార్మిక వర్గం సాధించిన హక్కులను కాలరాస్తున్నారని మేడే అమరవీరుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం అని అన్నారు. అంతకు ముందు బైక్ ర్యాలీ నిర్వహించి కనకదుర్గమ్మ సెంటర్లో జెండాను జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ళ యాదయ్య, బర్రె సంజీవ, గాదె శ్రీహరి, ఖమ్మంపాటి నరసింహ, పురం రాంబాబు, కాలిన నరసింహ, దొండ లింగస్వామి, ఏర్పుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

*నకిరేకల్. మే 01. ప్రభాతవార్త*



తెలుగుదేశం పార్టీ ఆద్వర్యంలో నకిరేకల్ మేయిన్ సెంటర్ యందు తెలుగుదేశం పార్టీ కార్మిక సంగాల నాయకులు కార్మిక జెండా ఎగురవేయటం జరిగినది, ఈ కార్యక్రమాన్ని ఉద్దేసించి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జి యాతాకుల అంజయ్య. మాజి మాట్లాడుతూ చికాగో నగరంలో మే 1నజరిగిన కార్మికుల హత్యా ఈరోజు ప్రపంచ మేడే అయిందని వారన్నారు కార్మికులే దేశానికి పట్టుకొమ్మలు, ఇంకా ఈకార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు కమిటీ అధికార ప్రతినిధి మాజి నక్కా రాంభనేష్ ముదిరాజ్ ,పట్టణ పార్టీ అధ్యక్షుడు పసుపు లేటి క్రృష్ణా రెడ్డి , మండల మాజి ప్రధాన కార్యదర్శి నకిరేకంటి సతీష్ కుమార్ ,ఉపాధ్యక్షుడు కార్మిక సంఘం నాయకులు గాదగోని ఏడుకొండలు వాలుగొండ చిరంజీవి పాల్గొన్నారు

# రాహుల్ గాంధీ పోరాట ఫలితమే దేశంలో జాతి కుల గణ

*ప్రభాత వార్త తిప్పర్తి*



దేశం అంతటా జాతి కుల గణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయము. నల్గొండ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇది పూర్తిగా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ లోకసభలో, బయట కుల గణన మీద చేసిన పోరాట ఫలితం.ప్రభుత్వము కులగణన చేయడానికి ఏ పరిస్థితులలో అంగీకరించినప్పటికీ, ఇది భారతదేశంలో సామాజిక న్యాయానికి పెద్ద మలుపు. శతాబ్దాలుగా, స్వాతంత్రం వచ్చిన తరువాత దశాబ్దాలుగా వెనకబడిన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నందుకు అభినందనలు. తెలంగాణ ప్రభుత్వం కులగనన చేపట్టి, అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం ద్వారా దేశానికి ఒక దిక్సూచిగా నిలిచింది.కుల గణన చేపట్టి, నివేదికను సమర్పించడానికి ఒక నిర్దిష్ట కాల పరిమితి విధించాలి. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించి 2032 లో జరిగే ఎన్నికలలో అమలు తేదీని ఖరారు చేసింది కేంద్ర ప్రభుత్వము.ఇంతటి హాస్యాస్పదమైన బిల్లు ప్రపంచంలో ఏదీ ఉండదు. మహిళా రిజర్వేషన్ల విషయంలో చేసిన విధంగా కాకుండా, కేంద్ర ప్రభుత్వము కుల గణన విషయంలో త్రికరణ శుద్ధిగా వ్యవహరించాలి.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణనను మోడల్ గా తీసుకుని, త్వరితగతిన పూర్తి చేసి నిర్దిష్ట సమయంలో నివేదికను సమర్పించి చర్యలు తీసుకోవాలి.కాంగ్రెస్ పార్టీ బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించి, ప్రభుత్వం మీద ఒత్తిడి చేసి చారిత్రాత్మక నిర్ణయానికి కారణం అయ్యింది.లోకసభలో రాహుల్ జాతి ఆధారంగా కుల గణన చేపట్టాలని డిమాండ్ చేసిన సమయంలో..ఒక కేంద్రమంత్రి రాహుల్ గాంధీని టార్గెట్ చేసి హీనంగా మాట్లాడారు.ప్రధానమంత్రి సైతం ఒక ఇంటర్వ్యూలో కాంగ్రెస్ పార్టీ కుల గణన డిమాండ్ ను అర్బన్ నక్సల్స్ ఆలోచన అని వ్యాఖ్యానించారు. దేశ రాజకీయాలలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, తప్పనిసరి పరిస్థితులలో మాత్రమే మోడీ దీనికి అంగీకరించాడు అనే విషయం అందరూ గమనించాలి అన్నారు.




# మిర్యాలగూడ తహసిల్దారుగా సంతోష్ కిరణ్

*..మిర్యాలగూడ. మే 1 ప్రభాతవార్త*

తాసిల్దారుగా సంతోష్ కిరణ్ నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఇక్కడ తాసిల్దారుగా పనిచేసిన హరిబాబు ఇటీవల నల్గొండకు బదిలీపై వెళ్లగా ...ఆయన స్థానంలో దేవరకొండలో పనిచేస్తున్న సంతోష్ కిరణ్ ను మిర్యాలగూడకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# తెలంగాణకు కాంగ్రెస్ విలన్ అని కేసీఆర్ అనడం అర్ధరహితం

### తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్రం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుంది

### తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

*నల్గొండ. మే 01 ప్రభాత వార్త.*



విలేకరుల సమావేశంలో మాట్లాడిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిపహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్ తో తాడోపేడో తేల్చుకోవాలన్న అబి ప్రాయం ప్రజల్లో కనిపి స్తుంది. అయితే పాకిస్తాన్ తో యుద్ధం కంటే ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించాలి. పాకిస్తాన్ తమ భూభాగంలో ఉన్న ఉగ్రవాదులు, వారి నాయకులను అప్పగించాలి.పాకిస్తాన్ ప్రభుత్వ నేతల మాటలు రెచ్చగొట్టేలా ఉన్నాయి.జనగణనలోనే కుల గణన చేపట్టాలని కేంద్రం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నానువివిధ రాష్ట్రాల్లో సామాజిక నేపథ్యాల కారణంగా కులాల రిజర్వేషన్ అమల్లో ఉంది.ఈ అంతరాన్ని ఎలా తొలగిస్తారో క్లారిటీ ఇవ్వాలి.ముందుగా కుల గణన చేపట్టిన తెలంగాణ ప్రభుత్వానికి అభినందనలు.2014 పునర్విభజన చట్టంలో నియోజకవర్గాల పునర్విభజన అమలు చేస్తామని హామీనిచ్చారు. ఆ తర్వాత జమ్మూ కశ్మీర్ లో చేశారు.కానీ విభజన చట్టం ప్రకారం అవకాశం ఉన్నా తెలంగాణ, ఏపీ లో ఇప్పటి వరకు చేయలేదు.తెలుగు రాష్ట్రాల పట్ల కేంద్రం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుంది.2026 కులగణన తరవాతే నియోజకవర్గాల పునర్విభజన ఉంటుంది అని సుప్రీంకోర్టు కు చెప్పింది. తమకు ఇష్టమైన రాష్ట్రంలో ఒకతీరుగా.. ఇష్టం లేనీ రాష్ట్రం లో మరో తీరుగా కేంద్రం వైఖరి ఉంది...పదవులు, అధికారులు ఎవరికీ శాశ్వతం కాదు. చాలా సందర్భాల్లో ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతోంది. ప్రోటోకాల్ వివాదాలు తలెత్తకుండా చూసుకోవాలి ఎటువంటి అనుమానం లేకుండా త్వరలోనే ఎస్ఎల్ బి సి ప్రాజెక్టు పూర్తి అవుతుంది. టన్నెల్ ప్రమాదం వల్ల కొంత అలస్యం జరిగే అవకాశం ఉంది.తెలంగాణ కు కాంగ్రెస్ విలన్ అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనడం అర్ధరహితం.ఆనాడు నేను ఎంపీగా పార్లమెంట్ లో ఉన్న. కేసీఆర్ స్వయంగా ఎన్నోసార్లు చెప్పారు.సోనియా గాంధీ లేకపోతే తెలంగాణ వచ్చేది కాదని స్వయంగా కేసీఆర్ చెప్పారు.కేసీఆర్ పోరాటాన్ని కూడా కాదనలేము.అందుకే ప్రజలు పదేళ్ల అధికారాన్ని కూడా ఇచ్చారు.కానీ అందరి పోరాటాన్ని గుర్తించాలి.ఆనాడు లోక్ సభలో మేము 12 మంది సభ్యులు ఉంటే.. టీఆర్ఎస్ నుండి ఇద్దరే సభ్యులుగా ఉన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు

*పెద్ద అడిశర్లపల్లి, 01 మే ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగింది అని బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం నాడు మే డే సందర్భంగా పిఏపల్లి మండలం రంగారెడ్డి గూడెం స్టేజీ వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిది అని ఆయన అన్నారు.కరోనా కాలంలో సంఘటిత అసంఘటిత, రంగాల కార్మికులను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని అన్నారు. మేడే స్ఫూర్తితో బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కార్మిక హక్కుల కోసం అడుగడుగునా నిలిచింది అని ఆయన అన్నారు.తెలంగాణను పారిశ్రామిక ఆదర్శంగా నిలబెట్టి, లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు.మహిళా కార్మికులకు ప్రత్యేక సౌకర్యాలు, భద్రత కల్పించి సాధికారతను పెంచడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.కార్మికుల త్యాగాలకు నివాళిగా,కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడతాం అని ఆయన తెలిపారు.చెమట బొట్టే.. చరిత్రకు ఆధారం..శ్రామికులే చరిత్ర నిర్మాతలు కార్మికులే సంపద సృష్టికర్తలు అని ఆయన అన్నారు.కార్మికుల రెక్కల కష్టం జాతి సంపదను సృష్టిస్తుంది అని వారి త్యాగం వెలకట్టలేనిది అని ఆయన కొనియాడారు. శ్రామికులకు బోనస్‌లు,ఉద్యోగ భద్రత, మెరుగైన సౌకర్యాలతో గౌరవించడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.గిళీళిగిది కార్మికులకు జీత భత్యాల పెంపు, ఆరోగ్య బీమా వంటి సంక్షేమ పథకాలతో భరోసా కల్పించడం జరిగింది అని ఆయన అన్నారు.ఆటో డ్రైవర్లు, అసంఘటిత కార్మికులకు ఆర్థిక సహాయం, సంక్షేమ బోర్డులతో బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉన్నది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ ఎన్నికల హామీ ప్రకారం ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 వెంటనే అందించాలి అని ఆయన డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీ కార్మికులకి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ఎన్నిక హామీలు అయిన అంగన్వాడీ, ఆశా వర్కర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ లకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యెల్గూరి వల్లపు రెడ్డి, కార్మిక నాయకుడు కృష్ణయ్య,మజీ వైస్ ఎంపీపీ ఆర్వపల్లి సరితనర్సింహ, మదా సుదకర్ గౌడ్,ఎర్ర యాదగిరి, బీసి సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, రాయనబోయిన శ్రీను,సీఎస్ ఫౌండేషన్ చైర్మన్ గొలి గిరి, రమావత్ దామోదర్,రమావత్ తూలిసిం గామ్,వెంకన్న,ప్రదీప్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది

*నల్గొండ. మే 01. ప్రభాత వార్త.*



____ పాఠ్యాంశేతర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చి నైపుణ్యం కలవారిగా తీర్చిదిద్దేందుకు ఉద్దేశించి నల్గొండ జిల్లా కేంద్రంలోని బోయవాడ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన వేసవి శిక్షణ శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించారు . శిక్షణ శిబిరానికి వచ్చిన పిల్లలతోజి ల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ సబ్జెక్టు అంటే ఇష్టమని ?ఎలాంటి ఆటలు ఇష్టమని, డ్రాయింగ్,పెయింటింగ్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.పిల్లలతో చెస్ ఆడి చెస్ ను నైపుణ్యంగా ఎలా ఆడి గెలవాలో మెలకువలను తెలియజేశారు. విద్యార్థులు చిన్నప్పటినుంచే చదువు తోపాటు ,అన్ని విషయాలలో ముందు ఉండాలని అన్నారు. శిక్షణ శిబిరాన్ని నల్గొండ పట్టణంలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు, ఎరైజర్లు ,స్కెచ్ పెన్లు, వాటర్ కలర్స్ పంపిణీ చేశారు . పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు 15 రోజుల పాటు నిర్వహించే ఈ వేసవి శిక్షణ శిబిరంలో ఇండోర్ గేమ్స్, డాన్స్ ,హస్తకళలు, డ్రాయింగ్ మరియు పెయింటింగ్, కెరియర్ గైడెన్స్, నైతిక విలువలు, స్టోరీ టెల్లింగ్ తదితర అంశాలలో నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులచే ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి, నాగార్జునసాగర్ బాలకేంద్రం పర్యవేక్షకులు మరియు నల్గొండ బాల కేంద్రం ఇంచార్జ్ బాలు, తదితరులు ఉన్నారు .

# పోలీసు కుటుంబాలలోని టెన్త్ క్లాస్ విద్యార్థులను అభినందించిగుడిపల్లి ఎస్ఐ డి. నరసింహులు

*గౌడ్పెద్ద అడిశర్లపల్లి, 01 మే ప్రభాతవార్త:*

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన గుడిపల్లి పోలీస్ స్టేషన్ లోని పోలీసుల కుటుంబాల విద్యార్థులను గుడిపల్లి ఎస్ఐ డి. నరసింహులు గౌడ్ గురువారం నాడు గుడిపల్లి పోలీస్ స్టేషన్ నందు అభినందించారు, హోంగార్డ్ జినుకల మధు ముదిరాజ్ కుమార్తె జినుకల శ్రీ వెన్నెల ముదిరాజ్, 568/600 మార్కులు,కట్టెబోయిన లింగయ్య యాదవ్ కుమార్తె కట్టెబోయిన సాయి ప్రసన్న కు 558/600 మార్కులు సాధించినందుకు గాను వారిని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్ తినిపించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉంటూ మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ యాదగిరి, కానిస్టేబుల్ కృష్ణ వంశీ,శ్రీను అనూష, సుధీన, హోంగార్డులు కే లింగయ్య, జె.మధు,లాలు, రవి తదితరులు పాల్గొన్నారు



# గాంధీజీ విద్యాసంస్థలను అభినందించిన ఎమ్మెల్యే





చండూరు,1మే,(ప్రభాతవార్త):
తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన గుడిసె అమూల్యశ్రీ,మండల ర్యాంకర్లను గురువారం మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతమైన కోటయ్య గూడెంకు చెందిన అమ్మాయి 590మార్కులతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మొదటి ర్యాంకును,స్టేట్ ర్యాంకును సాధించడం మునుగోడు నియోజకవర్గానికి గర్వకారణమని,అమ్మాయికి విద్యను అందించిన గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందిస్తున్నానని అన్నారు.విద్యార్థుల్లో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలని,తక్కువ మార్కులు వచ్చాయని కృంగి పోకుండా అనునిత్యం పోరాడుతూనే ఉండాలని,ప్రతి విద్యార్థి ఓటమిని పాఠంలా స్వీకరించాలన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తాను ఓటమి చెందానని ఇంట్లోనే కూర్చుంటే మళ్లీ ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచేవాడినికాదని ఉదహరిస్తూ ,తక్కువ మార్కులు వచ్చాయని ఎప్పుడూ కృంగిపోవద్దని,మున్ముందు బాగా చదివి ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపారు.సన్మానం పొందినవారిలో మండల రెండవ ర్యాంకర్ పందిరి శివప్రియరెడ్డి,579 మార్కులు,మూడవ ర్యాంకు ధార హాసిని 577,నాలుగవ ర్యాంకు నకిరేకంటి హన్సిక 574,ఆవుల శివాని 574,ఆరవ ర్యాంకు తుమ్మల నేహశ్రీ 573,ఏడవ ర్యాంకు పెండెం శృతి 572,మండల ఎనిమిదవ ర్యాంకు పూజా వైష్ణవి,అజయ్‌లు సాధించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు,డైరెక్టర్ సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు, [illegible] సత్యనారాయణమూర్తి,వెంకటేశ్వర్లు,పులిపాటి రాధిక,చిలుకూరి రామేశ్వరి,ఉపాద్యాయుకలు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మేడే ఉత్సవాలతో ఎరుపెక్కిన హుజూర్‌నగర్





హుజూర్‌నగర్‌టౌన్ మే 1 (ప్రభాతవార్త
పట్టణంలో పలు పార్టీల అనుబంధ కార్మిక సంఘాలైన ఏఐటియుసి, ఐఎన్‌టియుసి, టిఆర్‌ఎస్‌కెవి, టిఎన్‌టియుసి, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో మిల్లు డ్రైవర్ల యూనియన్, సివిల్ సప్లయ్, బిల్డింగ్ వర్కర్స్, ఆటోడ్రైవర్స్ యూనియన్, లైట్ మోటార్ వెహికల్, బజార్ హమాలీ, వ్యవసాయ కార్మిక సంఘాలు, వివిధ వృత్తి సంఘాల నేతృత్వంలో అనేకచోట్ల కార్మిక జెండాల ఆవిష్కర ణతోపాటు పలు సంఘాల ఆధ్వర్యంలో పట్ట ణంలో ఆటో, బైక్, ఇతర ర్యాలీలు నిర్వహిం చారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్‌తోపాటు జట్టి ప్రసాద్, ముడుసు పాపారావు, బండి భాస్కర్, బొప్పన రాజు, సైదులు, హనుమంతు,వండగ వెంకన్న, జక్కుల మల్లయ్య,బెల్లంకొండ రామ్మూర్తి,చక్రాల వెంకటేష్‌లు పాల్గొన్నారు. ఐఎన్‌టియుసి ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో కార్మిక, ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి కార్య క్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికులకు ఇఎస్ఐ ఆస్పత్రి సేవలు, బీమా, సన్నబియ్యం అందజేత, వివిధ శాఖల ద్వారా రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాముల శివారెడ్డి, తన్నీరు మల్లికార్జున్‌రావు, బెల్లంకొండ గురవయ్య, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,అల్లం ప్రభాకర్‌రెడ్డి, దొంగరి వెంకటేశ్వర్లు,గల్లా వెంకటేశ్వర్లు,గొట్టె వెంకటరామయ్య,ఈడ్పుగంటిసుబ్బారావు,అట్లూరి హరిబాబు,అమర్‌నాథ్‌రెడ్డి,కుక్కడపు మహేష్‌గౌడ్,యరగాని గురవయ్య,చలికంటి జానయ్య,శాంతారాజ్యం,కందుల వెంకన్న,లక్ష్మిశెట్టి నాగేశ్వరరావు, బొంజివమన్, చివంట సైదులు,జాన్‌సైదా,ఏదుల నర్సింహారావు, ముస్తాఫా పాల్గొన్నారు. టిఆర్‌ఎస్ కెవి ఆధ్వర్యంలోని వేడుకల్లో పచ్చిపాల ఉపేందర్, జక్కుల నాగేశ్వరరావు, బెల్లంకొండ అమర్,ములకలపల్లి రాంబాబు,నగేష్‌రాథోడ్, చలికంటి సైదులు,అంజి,వెంకన్న,ఎర్రయ్య, ముసంగి శ్రీను, విజయభాస్కర్,ఇబ్రహీం,గౌస్,నాగుల్‌మీరా,సాదిక్,కొత్త శ్రీను,బాలకృష్ణ పాల్గొన్నారు. టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో జెండాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి,నాయకులు మండవ వెంకటేశ్వర్లుగౌడ్,కొమ్మగాని వెంకటేశ్వర్లు, తమ్మిశెట్టి రాములు,కీసరి నాగయ్య,పోలగాని సురేష్‌గౌడ్, ఆ వులపాటి శ్రీను,కొమర్రాజు అంజయ్య, గోవిందు,బ్రహ్మయ్య,ఎస్‌కె.మస్తాన్, బాణోతు నాగేశ్వరరావునాయక్ ,కోటమ్మ, స్వరూప, సామ్రాజ్యం , గొల్లగోపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. కార్పెంటర్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు చేపూరి నర్సింహాచారి,రాగి శ్రీనివాసాచారి,బ్రహ్మాచారి, ఉపేంద్రచారి, రాజశేఖర్, మంగాచారి, నరేష్‌చారి, శంకరాచారి, సంపత్‌చారి,నాగేంద్రచారి పాల్గొన్నారు. మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాధవరాయినిగూడెంలో మధ్యాహ్న భోజన

# ముగిసిన కన్నమ్మ అంతక్రియలు



హుజూర్ నగర్ టౌన్, మే 1, (ప్రభాతవార్త
: తొలి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి కామ్రేడ్ పశ్యకన్నమ్మ అంత్యక్రియలు గురువారం హుజూర్ నగర్ లో నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో సిపిఐ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొని ఆమె మృతికి సంతాపం తెలిపి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువు రు సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ నిజాం పాలనలో హుజూర్ నగర్ తాలూకా కేంద్రంగా భూమి కోసం, భుక్తి కోసం చేసిన పోరాటాల్లో దివంగత కామ్రేడ్ పశ్య కన్నమ్మ పాల్గొని రాజీలేని పోరాటాలు చేశారన్నారు నిస్వార్ధమైన పోరాట స్ఫూర్తితో పార్టీ కోసం పనిచేసిన పశ్య కన్నమ్మ జీవితం నేటి తరాలకు ఎంతో ఆదర్శప్రాయం అన్నారు. సిపిఐ పార్టీ ఒక ఆదర్శవంతమైన కమ్యూనిస్టు నాయకురాల్ని కోల్పోయిందని ఆవేద న వ్యక్తం చేశారు. ఆమె స్ఫూర్తితో కమ్యూనిస్టు ఉద్యమాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా అన్నా రు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకట రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి డాక్టర్ రజిని, చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ ఫర్ సోషల్ ప్రోగ్రెస్ ఉపాధ్యక్షురాలు చంద్ర సంధ్య, పరుచూరి జమున, ఏపీ మహి ళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని, పుస్తెల సృజన, తెలంగా ణ సాయుధ పోరాట అమరుడు దొంతి రెడ్డి శంబిరెడ్డి సతీమణి తిరుపతమ్మ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ యల్లావుల రాములు, కామ్రేడ్ దొడ్డ నారాయణరావు బెజ వాడ వెంకటేశ్వర్లు గుండు వెంకటేశ్వ ర్లు, దేవ్వర మల్లేశ్వరి, దొంతగాని సత్యనారాయణ, మామిడి వెంకటే శ్వర్లు, గోపనబోయిన వెంకటేశ్వర్లు, ఇతర పార్టీల నాయకులు పాల్గొన్నా రు.

## కార్మికులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

కోదాడ , మే 1, (ప్రభాతవార్త:



నిత్యజీవితం లో శ్రమించే కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పలు చట్టాలను అమలు చేస్తున్నాయని, వాటి గురించి కార్మికులు అవగాహన పెంచుకొని వాటిని వినియోగించుకోవాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ అన్నారు. మే డే సందర్భంగా గురువారం కోదాడ కోర్టులో మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కార్మిక చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కార్మికుల పని గంటలు, వేతనాలు వంటి అంశాలపై పలు చట్టాలు ఉన్నాయన్నారు. కార్మిక చట్టాల గురించి అవగాహన పెంచుకొని తమ హక్కులు సాధించుకోవాలని కోరారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఉచిత న్యాయ సహాయాన్ని పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ చిత్తలూరి సత్యనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, కోశాధికారి కోదూరు వెంకటేశ్వర రావు, కార్యవర్గ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వర్లు, చలం, హుస్సేన్, ధనలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు వేజెల్ల రంగారావు, గట్ల నరసింహారావు, రాజన్న, మందా వెంకటేశ్వర్లు, హేమలత, దొడ్డ శ్రీధర్, గోవర్ధన్, కోర్టు సిబ్బంది పలువురు కార్మికులు పాల్గొన్నారు.



## వేసవి కబడ్డీ శిక్షణ శిబిరం

నడిగూడెం, మే 1, (ప్రభాతవార్త:
వేసవి కాలంలో క్రీడాకారులకు నిర్వహిస్తున్న వేసవి ఉచిత కబడ్డీ కోచింగ్ శిక్షణను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుధీర్ అన్నారు.గురువారం నడిగూడెంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా యువజన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి ఉచిత కబడ్డీ కోచింగ్ సెంటర్ ను ఎస్ఐ జి అజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను గుర్తించేందుకు శిక్షణ శిబిరాలు దోహదపడతాయని, శిక్షణ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు. ఎస్ఐ జి. అజయ్ కుమార్ మాట్లాడుతూ క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో రాణించి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాస్, పెటా డివిజన్ అధ్యక్షులు పాతకోట్ల ప్రకాష్, ఫిజికల్ డైరెక్టర్ పల్లపు నాగేశ్వరరావు, మానవ హక్కుల రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతి కుమార్,ఉపాధ్యాయులు మేరాజుద్దీన్, ఇంతియాజ్, కబడ్డీ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి కరుణాకర్, క్రీడాకారులు రియాజ్, గుండు విజయ రామారావు,పాతకోట్ల నాగరాజు, ఎలుగూరి నాగరాజ్ ఎలుగూరి సతీష్, దున్న ప్రవీణ్, పందిటి నవీన్ కుమార్,తుంగం మల్లేష్, దున్న శ్రీకాంత్, సాయి, అంజన్ గౌడ్, గుంజ మహేష్, యాకోబు, దున్నా ప్రమోదు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో ఘనంగా పోషణ అభియాన్

గరిడేపల్లి, మే 1, (ప్రభాతవార్త :



గరిడేపల్లి మండలంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం గరిడేపల్లి కీతవారిగూడెం అంగన్వాడి కేంద్రాల్లో పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రాల్లో వి హెచ్ ఎస్ ఎన్ డి అనే ప్రోగ్రాం ద్వారా నిర్వహిస్తున్నట్లు అంగన్వాడి సూపర్వైజర్ రేవతి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాలకు వచ్చే ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు బరువులు, ఎత్తులు తీయడం దీంతోపాటు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ ద్వారా బాలామృతం, 16 గుడ్లను సంబంధిత ఇంటికి అందించడం జరుగుతుందన్నారు. ఈరోజు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గరిడేపల్లి 1, పొనుగోడు 6 అంగన్వాడి కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం అంజలి, ఆశా కార్యకర్త ఉపేంద్ర, అంగన్వాడి టీచర్లు సరిత, శ్రీలక్ష్మి, మణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు.

*త్రిపురారం. ప్రభాతవార్త.*

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలు గురువారం మండల కేంద్రంతోపాటు, పలు సంస్థలు, కర్మాగారాల ముందు ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా యూనియన్ ల నాయకులు జెండాలని ఎగరవేశారు. ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో.... మేడే వేడుకలను డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ వద్ద ఐ ఎన్ టియు సి ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, బ్లాక్ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, దానావత్ భాస్కర్ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నరేందర్, అంబటి రాము, ఆలంపల్లి జానయ్య, కార్మిక సంఘం నాయకులు బిస్మిల్లా, అంజయ్య, ప్రసాద్, వెంకటేశ్వర్లు, సాయన్న తదితరులున్నారు. బి ఆర్ఎస్ కే వి ఆధ్వర్యంలో.... బారాస కార్మిక విభాగం బి ఆర్ఎస్ కే వి ఆధ్వర్యంలో మేడే వేడుకలను విశాఖ కర్మాగారం, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, వ్యవసాయ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రం లలో సంఘం జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పామోజు వెంకటాచారి, పా క్స్ వైస్ చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, ధైద రవి, బైరం కృష్ణ,



రాజారాం సింగ్ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో.... ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే వేడుకలను సిఐటియు ఆధ్వర్యంలో కార్మిక సంఘం జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధైద శీను, గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షులు పోలే సాంబయ్య, సిఐటియు మండల కన్వీనర్ నల్లగొండ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ కార్మిక సంఘం1104 ఆధ్వర్యంలో..... మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద విద్యుత్ కార్మిక విభాగం 1104 ఆధ్వర్యంలో కార్మిక జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఉద్యోగుల సంఘం 1104గోలి నరేందర్ రెడ్డి, షఫీ ఖాన్, మోతిలాల్ నాయక్, రామ్మూర్తి, ఇబ్రహీం, గౌస్, రషీ ద్, హనుమ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన లింగోటం ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులు

*చౌటుప్పల్, మే 1 ప్రభాతవార్త*




చౌటుప్పల్ మండలం ఎస్.లింగోటం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థినీ విద్యార్థులు నూరుశాతం ఫలితాలను సాధించడం పట్ల పాఠశాల కమిటీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గురువారం పాఠశాల ఆవరణలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అబినందించింది ఆశీర్వదించారు. పాఠశాలకు చెందిన చింతపల్లి కీర్తన 499 మార్కులు, కర్నాటి శివానీ 460 మార్కులు, చెవెల్లి ప్రణతి 453 మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నోముల పురుషోత్తంరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠవాల కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు యువి.రాజు, చిలువేరు అశోక్, ఎండి.ఖాజా షరీఫ్, కస్తూరి సోని, కత్తుల విజయ, ఎండి.నజీమున్నిసా, ఉడవత్ లక్ష్మణ్ నాయక్ తదితరులున్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణే రాజ్యాంగ ధ్యే యం

*మిర్యాలగూడ. మే 1 ప్రభాతవార్త.*

భారత రాజ్యాంగ నిర్మాత బాబా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన పలు అంశాలతో కార్మికుల హక్కులు,సంక్షేమ కల్పనకు దోహదపడ్డాయని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నల్గొండ రీజియన్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కడియం రమేష్, కార్యనిర్వాక అధ్యక్షులు దాసరి వెంకట రత్నం, డిపో అధ్యక్ష, ధైదబాల కార్యదర్శి డిబి రాజు లు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా గురువారం సంస్థ నల్గొండ రీజియన్,మిర్యాలగూడ డిపోల ఆధ్వర్యంలో మే డే వేడుకలను నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం రా కముందు బ్రిటిష్ వైస్రా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 14 గంటల పని దినాన్ని 8 గంటలకు మార్చి చట్టం చేయడంతో పాటు కార్మికులకు ఈఎస్ఐ,ప్రావిడెంట్ ఫండ్, వారాంతపు సెలవు దినం, లింగ వివక్షత లేకుండా సమాన పనికి సమాన వేతనం, మహిళలకు ప్రసూతి సెలవులు, సమ్మె హక్కు,కార్మిక సంఘాల ఏర్పాటు తదితర సదుపాయాలను రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. దీంతో వివిధ సంస్థలు, కర్మాగారాలలో పనిచేసే సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఎంతో దోహదపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు సత్యానందం, నాగయ్య, జీఎస్ నారాయణ, ఎండి ఆజం, జే.వెంకటయ్య, ఆర్ కె నాయక్, ఆర్పిసి రెడ్డి, నారాయణ, సిబ్బంది పుష్ప, రషీదా, విజయలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.

## సెర్ఫ్ ఆధ్వర్యంలో శేఖర్ రెడ్డి కి సన్మానం

*మాడుగులపల్లి, మే 01ప్రభాత వార్త*



జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, శేఖర్ రెడ్డి. జిల్లా అగ్రికల్చర్ జాయింట్ డైరెక్టర్ గా,పదోన్నతి పొందిన సందర్భంగా సెర్ప్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మాడుగులపల్లి ఏపిఎం భాష పాక చంద్రశేఖర్ డిఆర్డిఏ కార్యాలయం లో ఘనంగా సన్మానం చేసి,జెడిఏ శేఖర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సెర్ప్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు యాదయ్య, నరహరి, శ్రీనివాస్, జీడికళ్ళు శ్రీదేవి,జానకి శ్రీనివాస్ మంజూల పాల్గొన్నారు.

## వాగ్గేయ కళాకారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

*మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త*

ప్రభుత్వ టీచర్... కవి, రచయిత తెలంగాణ ఉద్యమ కారుడు కస్తూరి ప్రభాకర్ జీవన ప్రయాణం సామాజిక చైతన్యానికి స్ఫూర్తి అని ప్రజా వాగ్గేయ కారుడు, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ...ప్రభుత్వ బకల్ వాడీ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న ప్రభాకర్ పదవి విరమణ పురస్కరించుకొని గురువారం స్థానిక మినీ రవీంద్ర భారతిలో నిర్వహించిన విద్య, సామాజిక సాహిత్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభాకర్ రచించిన మట్టికాళ్ల ముట్టడి, మధనం, ప్రభాకర చలనం పుస్తకాలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, ప్రొఫెసర్ కాశీం, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు జూలూరి గౌరీ శంకర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజా కవి గోరేటి వెంకన్న మాట్లాడారు. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ప్రజల హృదయాల్లో నిలిచిపోతారని చెప్పారు. ప్రజల అభిమానాన్ని పొందటం అంత సంపద మరొకటి లేదన్నారు.. ప్రభాకర్ తన విశ్రాంతి జీవితాన్నీ ప్రజల కోసం మరింతగా కేటాయించాలని కోరారు. , తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అంబటి నాగయ్య, ప్రముఖ కార్టూనిస్ట్ నర్సింగ్, మాజీ జెడ్పీ చైర్మన్ సీడీ రవికుమార్, మానవ హక్కుల వేదిక నాయకుడు పి సుబ్బారావు, భువనగిరి ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, సాహితీవేత్తలు ఉప్పల పద్మ, ఆనంద్ ,సాగర్ల సత్తయ్య, పందుల సైదులు, లీడర్లు నూకల వేణుగోపాల్ రెడ్డి ,చిలుకూరి బాల కృష్ణ, పగిడి రామలింగయ్య, తమ్మడబోయిన అర్జున్ తాళ్లపల్లి రవి, తలకొప్పుల సైదులు, ధైద శ్రీనివాస్, ధైవ సత్యం తదితరులు ఉన్నారు.



# దిగుమతులు ఆలస్యం చేస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

*మిర్యాలగూడ. మే 1 ప్రభాతవార్త*



ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని దిగుమతి చేయటంలో ఆలస్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ హెచ్చరించారు. గురువారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండల పరిధిలో పలు రైస్ మిల్లులతో పాటు అవంతీపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న పీఏ సీఎస్ కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధర ఇవ్వటంతో పాటు క్వింటాళ్లకు రూ. 500 బోనస్ గా ఇస్తోందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, సివిల్ సప్లై అధికారులు. మార్కెట్ సూపర్వైజర్ అరుణ్. సీఈవోలు లచ్చయ్య. యాదగిరి ఉన్నారు.

## కార్మికులు తమ హక్కులను వినియోగించుకోవాలి

*రామన్నపేట, మే1 ప్రభాతవార్త*



మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా చట్టాలపై అవగాహన సదస్సును గురువారం సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జ మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ బి సబితా ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి ఎస్ శిరీషలు పాల్గొని మాట్లాడుతూ శ్రమయే సమాజానికి మూలమని,కార్మికులకు సరైన సౌకర్యాలు అందించే విధంగా యజమాన్యం చూడాలని,కార్మికులు 1886లో పోరాడి సాధించుకున్న హక్కులను వినియోగించుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు సమస్యలు పరిష్కారం కాకపోతే మండల లీగల్ సర్వీస్ కామిటి జోక్యం తీసుకొని సమస్యలు పరిష్కరిస్తుందని వారు అన్నారుఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మజీద్ సీనియర్ న్యాయవాది ఉయ్యాల హనుమంతు గౌడ్ ఉపాధ్యక్షులు యాదయ్య లీగలైడ్ కౌన్సిల్ మామిడి వెంకటరెడ్డి, బి అశోక్ కుమార్ బి డేవిడ్ దినేష్ కుమార్ ఎన్ స్వామి దంతూరి సత్తయ్య రమేష్ గడ్డం నరసింహ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి సోములు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండలం జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం కోర్టు పోలీసు సిబ్బంది భవన నిర్మాణ గ్రామపంచాయతీ ఇతర కార్మికులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

నేరేడుచర్ల మే 1 ప్రభాతవార్త

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాల రాయాలని ప్రయత్నిస్తుందని సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ అన్నారు, ఆయన గురువారం నేరేడుచర్లలో సిపిఎం ,సిఐటియు ఆధ్వర్యంలో మే డే సందర్భంగా స్థానిక అరిబండి భవనం నుండి వీధి వీధినా భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ఈ పది సంవత్సరాల కాలంలో దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు అన్నీ ప్రైవేటుపరం చేస్తుందని కార్మికులకు కనీస వేతనం ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు, నేటి వరకు అసంఘటితరంగా




కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని కార్మికులకు కనీస జీవో చట్టం అమలు కాలేదని దేశంలో అసంఘటితరంగా కార్మికులందర్నీ క్రమబద్ధీకరణ చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు, ఈ మేడే కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి సిపిఎం మండల కార్యదర్శి సిరికొండ శ్రీను సిఐటి నాయకులు ఎస్.కె ఆఫీస్ చిన్న శ్రీను, పటాన్ జానీ రైతు సంఘం నాయకులు పాతూరి శ్రీనివాసరావు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మరి నాగేశ్వరరావు యారవ శ్రీనివాస్ గుంజా రవీందర్ చిన్న ఖాజావలి చందమల్ల వెంకన్న పల్లి శాంతయ్య ఆనగంటి మినయ్య గుర్రం యేసు వాసా సంపతు తాడోజు శ్రీను అంజి కోదాటి సైదులు మచ్చ సోమయ్య ఆరే వెంకటయ్య అచ్చాలు షర్టు వెంకన్న కొండా వెంకటయ్య దూరేపల్లి వెంకటేశ్వర్లు అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు

## హుజూర్ నగర్ వార్త

## కార్మికుల ఐక్యతకు నిదర్శనం " మే డే"



హుజూర్‌నగర్ రూరల్,మే1,ప్రభాతవార్త:

కార్మికుల శ్రమ శక్తిని దోపిడీకి గురికాకుండా పోరాడి హక్కులు సాదించుకున్న సంధర్భంగా ప్రపంచకార్మికులు చేసుకునే పండుగ మేడే అని హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు ఆరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ అన్నారు. గురువారం బూరుగడ్డ గ్రామంలో ఐఎన్‌టియుసి ఆద్వర్యంలో నిర్వహించిన మేడే ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భముగ ఆయన మాట్లాడుతూ కార్మికుల ఐక్యతకు నిదర్శనం మేడే అని అన్నారు. ఈ కార్యక్రమమలో యరగాని బిక్షం, యరగాని గురవయ్య గౌడ్ , యరగాని నాగరాజు, చిమట సైదులు యాదవ్, యరగాని నర్సింహారావు, మేకపోతుల వెంకన్న, బత్తిని వీరబాబు, తోట వీరబాబు, ఎండెం మట్టపల్లి, రాగం నాగయ్య, వేముల నాగరాజు, నర్సింహారావు, పిట్టల నాగరాజు, వీరయ్య, సైదులు, గోపయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు .

## ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం



హుజూర్ నగర్ టౌన్, మే1, ప్రభాతవార్త :

కార్మికుల ఐక్య పోరాటాలతోనే వారి సమస్యలు పరిష్కారం అవుతాయని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో సిపిఎం అనుబంధ వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో మేడే ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూ నిస్టు పాలలో ఉన్న దేశాల్లో పేదరికం అనేది లేదని ఆ దేశాల్లో పౌరుల కనీస అవసరాలు అయిన తిండి, బట్ట, గృహ వసతి ఉచిత చదువులు అందించడం జరుగుతుందన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కార్మిక వ్యతిరేక చట్టాలు అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ ప్రపంచ శాంతి కోరుకు కుంటారని అన్నారు. కార్మిక, కర్షక, కూలీల ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆదిశగా ఆయా వర్గాల వారు పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శీలం శ్రీను, ఎలక సోమయ్య గౌడ్ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాగారం పాండు, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, పాశం వెంకటనారాయణ, పిట్టల నాగేశ్వర రావు, పొనుగుపాటి కృష్ణారావు తుమ్మకొమ్మ యోనా, రేపాకుల ముర ళి, పిన్నపరెడ్డి వెంకటరెడ్డి, రేపాకుల వీరస్వామి, శీలం వెంక న్న, పంగ వెంక టి, పాశం వీరబాబు, గణపవరపు శ్రీను, దుగ్గి వేణు, ఇందిరాల త్రివేణి, నర్సింగ్ లింగమ్మ, మీసాల వీరబాబు చింతకా యల మల్లయ్య చింతకాయల పర్వ తాలు, ఇంటి తిరపయ్య, వెంకటేష్ నాయక్, కిషోర్ కుమార్, ఇందిరాల లక్ష్మి మ్మ, ఇందిరాల నరసయ్య, వెంకట మ్మ, పిట్టల రమేష్ అబ్రహం, రామా ల అనిల్, గోపమ్మ, మంగమ్మ, జానకి రాములు, షేక్ ముస్తఫ కుమార్ రాజు, కంచు. పాటి రాంబాబు, నకిరికంటి అంజయ్య, మామి డి వీరబా బు, పి శ్రీను, సైదులు, కుమారిపులిచింతలలక్ష్మమ్మ, అక్కమ్మ పాల్గొన్నారు.

## గరిడేపల్లి లో ఘనంగా మేడే ఉత్సవాలు

గరిడేపల్లి, మే 1, ప్రభాతవార్త :

గరిడేపల్లి మండలంలో మే డే సందర్భంగా వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన గరిడేపల్లి, గడ్డిపల్లి, కీత వారి గూడెం, గానుగ బండ, కల్మలచెరువు తదితర గ్రామాల్లో ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఐఎఫ్టియు, భవన నిర్మాణ కార్మికుల సంఘం, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేసి మేడే ఉత్సవాలను కార్మికులు జరుపుకున్నారు. ఈ ఉత్సవాల్లో మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్మికుల చట్టాలను సంరక్షి ంచుకునేందుకు కార్మిక సంఘాలన్నీ ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఎర్రజెండా పోరాటాల ఫలితంగానే కార్మికులకు ప్రత్యేక చట్టాలు ఏర్పడ్డాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు పాలకులు కార్పొరేట్ వ్యవస్థకు వత్తాసు పలుకుతూ కార్మికుల హక్కులను కాలరాసేందుకు సిద్ధపడుతున్నారని, దీనిని ఎదుర్కొనేందుకు కార్మిక సంఘాలన్నీ ఐక్య పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ తో పాటు వివిధ కార్మిక సంఘాల నాయకులు, షేక్ యాకూబ్, పోకల వెంకటేశ్వర్లు, సుందరి వీర రాఘవులు, కామల్ల నవీన్ తో పాటు పలువురు కార్మిక సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు సంఘ సభ్యులు,

## న్యాయవాదుల సంక్షేమం కోసం రూ 500 కోట్ల నిధులు ఇవ్వాలి



హుజూర్ నగర్ టౌన్, మే 1, ప్రభాతవార్త :

న్యాయవాదుల సంక్షేమం కోసం కార్పాస్ ఫండ్ రూ 500 కోట్లు నిధులు ఇవ్వాలని ఆల్ ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి రంగారావు అన్నారు. గురువారం హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో న్యాయ వాదుల డిమాండ్లతో కూడిన బుక్ లెట్ కరపత్రాలు ఆవిష్కరించి అనంత రం ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల డెత్ బెనిఫిట్ మొత్తం రూ 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఐలు జిల్లా కమిటీ సభ్యుడు వట్టికూటి అంజయ్య, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెనగాని యాదగిరి గౌడ్, ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ కొట్టు సురేష్, న్యాయ వాదులు కుక్కడపు బాలకృష్ణ, కొణతం శ్రీనివాసరెడ్డి కుక్కడపు సైదులు, జుట్టు కొండ సత్యనా రాయణ, శ్రీరామ్ జయరామ య్య, పసుపులేటి వీరు, సుంకర ప్రదీప్తి, ప్రశాంత్, రమణారెడ్డి, నాగార్జున, నాగేందర్ నాయక్, షేక్ సైదా హుస్సేన్, వెంకటేష్ నాయక్, నాగరాజు నాయక్ పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన బోధన



నేరేడుచర్ల మే1 ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు ఎలాంటి ఖర్చులేకుండా మెరుగైన బోధన లభిస్తుందని నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ముద్రించిన కరపత్రాలను గురువారం విద్యార్థుల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు ఆహ్లాదకర వాతావరణం, ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలతో పాటు పిల్లల సర్వతోముఖాభివృద్ధికి కోసం అన్ని రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రషీద్, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లాల్ సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలి

మేళ్లచెరువు మే 1 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, ర్యాలీలు, సభలు నిర్వహించారు. సిఐటియు జిల్లా సంఘ బాధ్యులు వట్టెపు సైదులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సిమెంట్ పరిశ్రమల యజమాన్యా లు కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల గురించి సుదీర్ఘంగా మాట్లాడారు. మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ పరిశ్రమలో, కీర్తి ఇండస్ట్రీయస్ సువర్ణ సిమెంట్ పరిశ్రమలో, రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియానగర్ సిమెంట్ పరిశ్రమలో ప్రపంచ కార్మిక దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మేడిపల్లి అశోక్, భావన ఆదినారాయణ, గుండు సైదులు, నాగుల్‌మీరా, నర్సింహారావు, జబ్బార్, ఇసా ్మయిల్, అశోక్, వెంకటేశ్వర్లు, వినోద్, శ్రీను, భూలక్ష్మి, కుమారితో అన్ని వృత్తుల కార్మిక సంఘాలు పాల్గొన్నారు.

## 10వ తరగతి టాపర్లకు అభినందనలు



హుజూర్‌నగర్‌టౌన్ మే 1 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ 10వ తరగతి ఫలితాలు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పట్టణంలో టాపర్స్‌గా నిలిచిన ఎండిఆర్ పాఠశాల విద్యార్థినిలకు గురువారం పాఠశాల ఛైర్మ న్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి, అధ్యాపక బృందం అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి, ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డిలు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినిలు డి.హనస్వి, ఈశ్వరితేజలు 574 మార్కులు సాధించి పట్టణం లో మొదటి స్థానంలో నిలిచారని ప్రశంసించారు. ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులకు, సహకరించిన తల్లిదం డ్రులకు ఈ సందర్భంగా వా రు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్ది మంచి ఉన్నతమైన స్థానాలకు ఎదిగేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఇందిరాల శ్రీను, ఆర్.వెంకటరెడ్డి, చినబాబు, నర్సిరెడ్డి, భద్రాది బాబు, నరేష్‌లు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేద్దాం

తుర్కపల్లి ,మే1 ప్రభాతవార్త

అమరుల స్ఫూర్తితో ఐక్య పోరాటాలు చేద్దామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంతోపాటు, మాదాపూర్ గ్రామంలో 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఎం పార్టీ, సిఐటియు జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 8 గంటల పని, 8గంటల విశ్రాంతి ,8గంటల వ్యక్తిగత జీవనం అనే నినాదంతో ఉద్యమాలు ఆవిర్భవించాయని అన్నారు. మేడే కోసం సెలవు దినం కాదని, కార్మికుల శ్రమ గౌరవాన్ని ఐక్యతను ,సామాజిక న్యాయాన్ని గుర్తు చేస్తే జండా అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,



లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ , కొక్కొండ లింగయ్య, గడ్డమీది నరసింహా, తలారి మాతయ్య, తూటి వెంకటేశం, దార్ల దుర్గయ్య ,మంత్రి నరసింహా, సిలువేరు పెంటయ్య ,ఆవుల కలమ్మ ,దొనకొండ రాజు, ఎర్రగుంట్ల అనసూర్య, సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం, కట్కూరి వెంకటేశం, ఆకుల రాజు, శ్రీశైలం, గోసుల రాములు, పాముల మల్లేష్, కళాకారుడు జహంగీర్ పాల్గొన్నారుగంధ మల్ల లో ఘనంగా మేడే ఉత్సవాలు. ............గంధ మల్ల లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ అధ్యక్షుడు కలకుంట్ల సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారా ఈ కార్యక్రమంలో బొత్త రాములు, జింకల ఎల్లేష్ యాదవ్, బ్యాగరి అశోక్ ,సాగర్ల బిక్షపతి, శాప కనకయ్య, సాగర్ల కనకయ్య, నాగ పల్లి చంద్రయ్య, ఆలేటి శ్రీశైలం, ఆలేటి కిష్టయ్య, బుద్ధి శ్రీశైలం, సాప రాములు ,సాగర్ల ముత్తయ్య, ఆలేటి బాలనాగరి, కూతురు సత్తయ్య శాప కనకయ్య, సాగర్ల శీను ,రానిబోయిన జాంగిర్, సాప లక్ష్మీ మనారి, సాగరం మల్లయ్య, ఆవుల కృష్ణమూర్తి పాల్గొన్నారు

# అన్ని గ్రామాలలో కార్మిక దినోత్సవ వేడుకలు

రాజపేట, మే 1 ప్రభాతవార్త

ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా రాజపేట మండలంలోని అన్ని గ్రామాలలో ఉత్సవాలు జరుపుకున్నారు. పార్టీ జెండాలు ఎగురవేశారు. ప్రదర్శన నిర్వహించారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకున్నారు.ఏఐటీయూసీ ఆధ్వర్యంలో.... రాజపేట మండలం కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. జెండాల ఆవిష్కరించి కార్మికులంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలు చేసి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం గుర్తింపు కార్డులు పెన్షన్లు ఇండ్ల స్థలాలు, భూములు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూల పోచయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, భవన నిర్మాణకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బాహుపేట వెంకటయ్య, దయ్యాల సిద్దులు, కొమ్ము యాదగిరి,పుట్ట గణేష్, జిల్ల వెంకటయ్య, ఒగ్గు కరుణాకర్, జంగం అంజయ్య, ఆకుల బాల నరసయ్య, నరసింహ, నవీన్, గంధ మల్ల రాజయ్య,రచ్చ నర్సింహులు, గొల్లూరు రాములు, మల్లేశం, రవి, మూల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. బేగంపేట గ్రామంలో ప్రపంచ కార్మిక 139వ దినోత్సవ వేడుకలు సిపిఐ గ్రామ శాఖ మూల హరినాథ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. కార్మికులంతా కలిసి ర్యాలి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం ఏఐటిసి జిల్లా సహాయ కార్యదర్శి భాహుపేట వెంకటయ్య సిపిఐ మండల కార్యదర్శి లింగం మాట్లాడారు. సిపిఐ గ్రామ శాఖ మూల హరినాథ్ జెండా ఆవిష్కరణ చేసారు. తాపీ సంఘం తరపున జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జిల్లా వెంకటయ్య, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు కరుణాకర్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూల పోషయ, జెల్ల బాలరాజ్, దేవి సత్తయ్య, నీల నరసింహులు, నీల మల్లేశం,నీల జాంగిర్, వాకిటి ప్రసాద్,ఆకుల శ్రీశైలం, బిచ్చల బాలమల్లు,బిచ్చల నరసింహులు, ఆకుల కృష్ణయ్య,ఎరుకల శ్రీను



తదితరులు పాల్గొన్నారు. ఆవిష్కరణ చేసిన జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న.......రాజపేట మండల కేంద్రం లో అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు బురుగు స్వప్న సిఐటియు జెండా ఆవిష్కరణ చేసారు, ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు మండల అధ్యుడు శాగ అశోక్ , నీల మహేశ్ , మరియు అంగన్వాడీ టీచర్లు పద్మ, భాగ్యలక్ష్మి , బులక్ష్మీ , దేవిక, మాధవి, రజిత, అంగన్వాడీ ఆయలు పద్మ, లలిత తదితరులు పాల్గొన్నారు. ఐసీడీ ఎస్ స్థాపించి 50 సంవత్సరాలైనా ఎండాకాలం సెలవులు అంగన్వాడీ టీచర్లకు వేసవి సెలవులు లేవని పోరాట ఫలితంగా ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మే నెల మొత్తం వేసవి సెలవులు ప్రకటించారన్నారు . దీనికి ప్రభుత్వానికి దన్యవాదాలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు.

# ఎర్రజెండా తోనే బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ

మోటకొండూర్ మే1 ప్రభాతవార్త

ఎర్ర జెండా తోనే బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణ సాధ్యమోతుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని తేర్యాల గ్రామాలలో మే డే ఉత్సవాల సందర్భంగా ఏ ఐ టీ యూ సీ జెండాలను ఆవిష్కరించారు. సి పి ఐ, ఏ ఐ టీ యూ సీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహిరారు. బొలగాని సత్యనారాయణ మాట్లాడుతూ మే డే అనేది కార్మికుల దినోత్సవం అని, అనాడు చికాగో నగరంలో కార్మికుల ఉద్యమంలో 18 ఎనిమిది గంటలు పనిచేసే విధానాన్ని 1885 మే 1 న రూపుమాపి 8 గంటల పని దినానికి నాంది పలికిన రోజుగా గుర్తించబ డిందని అన్నారు .పోరాడి సాధించుకున్న హక్కులను



కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం మే 20 న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించాలని అ ఖిలపక్ష సంఘాలు పిలుపుని చ్చాయని ఏ ఐ టి యు సి తోపాటు అఖిల పక్ష సంఘాలను కలుపుకొని మండల కేంద్రంలో సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని వివిధ గ్రామాలలో సిపిఐ, ఏ ఐ టీ యూ సీ, సి పి ఐ (ఎం )సి ఐ టి యు , ఐ ఎన్ టి యు, సి, బి ఆర్ టి యు, బి ఎం ఎస్ ల ఆధ్వర్యంలో కార్మికులు మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధగాని మాణిక్యం, మండల సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజ్ ,బోలగాని అశోక్, బీరకాయల మధు ,కొల్లూరు మల్లేష్ మార్బుల్ సంఘం అధ్యక్షులు బోళ్ల వెంకటేష్ ,పెయింటర్ సంఘం శ్రీశైలం,ప్రభాకర్ ,ఆటో యూనియన్ బొట్ల అశోక్ ,మేస్త్రి సంఘం గణేశ్, బోలా శీను, పసుల నర్సింహా, మంచాల రాధమ్మ, సుదర్శన్ , ముస్కు పెంటారెడ్డి ,పైల్ల రామ్ రెడ్డి, రాజయ్య ,సూర్యనారాయణ , కరుణాకర్, గాధగాని మల్లేష్, నరేష్ పల్లె ఎంకన్న ,ఎస్ వెంకన్న,నల్ల బిక్షపతి, చిన్నం శ్రీశైలం, అంబోజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర ఆటో యూనియన్ నూతన కమిటీ

తుర్కపల్లి, మే1 ప్రభాత వార్త

తుర్కపల్లి మండలం శ్రీ రాఘవేంద్ర ఆటో యూనియన్ నూతన అధ్యక్షునిగా గుండెబోయిన బలరాము ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా బోయిని సత్తయ్య, ఉపాధ్యక్షుడిగా కట్కూరి వెంకటేష్, కార్యదర్శిగా గుండెబోయిన రాజు, సలహాదారుడుగా గుండెబోయిన రమేష్, కోశాధికారిగా కొక్కొండ పోశయ్య ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వెంకటేశం, కరుణాకర్ ,ద్వాల, రుక్కు, శ్రవణ్, కనకయ్య పాల్గొన్నారు



## యాదగిరి గుట్ట

### ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం



ఆలేరు ,మే 1 ప్రభాతవార్త

ఆలేరు పట్టణ కేంద్రంలో బిజెపి పట్టణ ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కారి కృష్ణ మాట్లాడుతూ కుల గణన ద్వారానే ప్రతి వర్గం యొక్క సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడం సాధ్యమవుతుందని అన్నారు దాంతో వెనుకబడిన వర్గాలకు 100!! సంక్షేమ పథకాలు చేరే అవకాశం ఉందని అన్నారు జనాభా లెక్కల ప్రకారం ఏ వర్గం ఎంత శాతం ఉందో గుర్తించి తగిన రిజర్వేషన్లు కల్పించడం సులభతరం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలోపట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ వడ్డెమాన్ నరేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు సుక్కరాజు, మైనార్టీ మోర్చా జిల్లా కార్యదర్శి ఎండి మాక్ సూద్, బూత్ అధ్యక్షులు పాసికంటి సోమయ్య, ఎలగందుల రమేష్, పెండెం స్వామి, తదితరులు పాల్గొన్నారు.


### ఐ ఎన్ టీ యూ సీ అధ్వర్యంలో మే డే



ఆలేరు మే 1 ప్రభాతావార్త

అంతర్జాతీయ కార్మిక దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆలేరు పట్టణం లో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి అనిల్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కార్మికులు తమ చెమట చుక్కలను, రక్తము మాంసం కరిగించి పనిచేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని, వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగ మేడే అని గుర్తు చేశారు. మేడే కార్మికుల ఐక్యత, పోరాటాలకు, నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏ ఎం సీ డైరెక్టర్ సముద్రాల సత్యం, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఎజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దికొండ శ్రీకాంత్, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, అంగడి ఆంజనేయులు,మాజి ఎంపీటీసీ అరె ప్రశాంత్,దాడిగె అనిల్,బీజాన భాస్కర్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### జూనియర్ సివిల్ జడ్జిగా అజయ్ కుమార్



ఆలేరు, మే 1ప్రభాతవార్త

ఆలేరు జూనియర్ సివిల్ జడ్జిగా అజయ్ కుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా కోర్టు నుంచి ఆయన బదిలీపై ఆలేరుకి వచ్చారు.ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అజయ్ కుమార్ ని ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మిరియాల వనమరాజు, న్యాయవాదులు జూకంటి రవీందర్,తుంగ హరికృష్ణ,ఎండి చాంద్ పాషా,రావుల రవీందర్,ఫారునది రవికుమార్, రాజశేఖర్, శివకుమార్, సిద్దులు లు పుష్పగుచ్చం అందజేసి,శాలువతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.

## దేశానికి ప్రత్యామ్నాయం సోషలిజం

*ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

ప్రపంచ మానవాళికి దోపిడి నుండి విముక్తి మార్గం కలిగించేది ఎర్రజెండా పోరాటాలె అని కార్మికులు, కర్షకులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. మేడే సందర్భంగా సిపిఎం జిల్లా కార్యాలయంలో అమె ఎర్రజెండా ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెరికా దేశంలోని చికాగో నగరంలో 8 గంటల పని విధానం కోసం పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తితో దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బ్రిటిష్ కాలం నుండి అమలవుతున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ ల గా మార్చి కార్మికుల యొక్క శ్రమను దోచుకుంటుందని అన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ సామాన్య ప్రజలకు కూడా రక్షణ లేకుండా పరిపాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే విధంగా పోరాటాల్లోకి ప్రజలు విస్తృతంగా రావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు శ్రమకు



తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆశా అంగన్వాడి వంటి స్కీం వర్కర్లకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయాలని అన్నారు జిల్లాలోని కార్మిక సోదరులకు సిపిఎం పార్టీ తరపున మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి మట్టి పెళ్లి సైదులు చెరుకు ఏకలక్ష్మి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న ఏలుగూరి గోవిందు వీరబోయిన రవి మద్దెల జ్యోతి నాయకులు మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కార్మిక లోకం

*తిరుమలగిరి మే1 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండలంలో సిపిఎం సిఐటియు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వేల సంఖ్యలో కార్మికులు పాల్గొని మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయి కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఏకం కావాలని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య పిలుపునిచ్చారు మే ఒకటో తారీఖున ప్రతి ఒక కార్మిక నాయకులు సెలవు దినముగా ప్రకటించి కార్మిక లోకానికి ఏకం కావాలన్నారు ఈరోజు ప్రపంచంలో ప్రతి ప్రతి ఒక్క కార్మిక నాయకులు నిర్వహించుకునే పండుగ మేడే అని వారన్నారు. చికాగో దేశంలో మొదలైన ఈ మేడే ఉత్సవాలు ప్రతి జిల్లాలో ప్రతి రాష్ట్రంలో ఈనాడు నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ మేడే కార్యక్రమంలో బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న కొత్తగట్టు మల్లయ్య ఎమ్మార్పీఎస్ కందుకూరి సోమన్న కందుకూరి ప్రవీణ్ కడారి లింగయ్య దుస్స రామ్మూర్తి చిత్తలూరి సోమయ్య మిట్టపల్లి లక్ష్మి పానగంటి శీను మిర్యాల యాదయ్య చేను శ్రీనివాసు గాదరబోయిన లింగమ్మ సంధ్య శోభ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనా రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద గురువారం న్యూ బస్టాండ్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడారు. డ్రైవర్ లందరు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండి అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గండూరి రమేష్, చింతమల రమేష్, గడ్డం వెంకన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కాసాని పాపయ్య గౌడ్, న్యూ బస్టాండ్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు పెం సమాళ్ళ ప్రవీణ్, గౌరవ సలహాదారులు దేవత్ చిన్ని, కోశాధికారి షారుక్, ఉపాధ్యక్షులు, దోన్ వాన్ బాలాజీ, కోడి సైదులు, జనరల్ సెక్రెటరీ కప్పల ఉపేందర్, గౌరవ సలహాదారులు ఫణీంద్ర, ముజ్జుభాయ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడుదాం

*సూర్యాపేట టౌన్, మే 1, ప్రభాతవార్త:*

మే డే స్ఫూర్తితో కార్మికుల హక్కులకై పోరాడాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ పిలుపునిచ్చారు. ఈ రోజు 139వ మే డే సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్ ముందు మాస్ లైన్ పార్టీ జెండాను పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్, మేడే జెండాను టియుసిఐ జిల్లా నాయకులు ఎస్కె.సయ్యద్,అదేవిధంగా సిపి నగర్ లో మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,సుందరయ్య నగర్ లో ఆ ఏరియా కార్యదర్శి శేషగిరి మేడే జెండాను ఆవిష్కరించడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వచ్చాక కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానం తేవాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు.మోడీ తీసుకొచ్చే లేబర్ కోడ్లను రద్దు చేసేంతవరకు,కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇచ్చేంతవరకు,అసంఘటిత రంగ కార్మికులను రెగ్యులరైజ్ చేసే వరకు, 9000 పిఎఫ్ ఇచ్చేంతవరకు నిరంతరం కార్మికుల పక్షాన మాస్ లైన్ పార్టీ మరియు టియుసిఐ కార్మిక సంఘం పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలలో పిఒడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, టియుసీఐ జిల్లా నాయకులు చిత్తలూరి లింగయ్య, పిడమర్తి లింగయ్య, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, టియుసీఐ జిల్లా నాయకులు వీరబాబు, ఐతరాజు వెంకన్న, కట్ల రమేష్, వాజిద్,చిరంజీవి,సంతోషి మాత, రేణుక, చిట్టి, శ్రీరామ్, పరమేశ్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

*సూర్యాపేట టౌన్, మే 1, ప్రభాత వార్త*

:మెడికల్ హెల్త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, వారికి ఎల్లవేళలా అండగా వుంటానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. తాళ్లగడ్డలోని మెడికల్ హెల్త్ అసోసియేషన్ ఐఎన్ టియుసి 3194 యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఐఎన్ టియుసి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ పాలనలో మెడికల్ హెల్త్ ఉద్యోగులు అనేక సమస్యలు ఎదుర్కొని యూనియన్ కార్యాలయం కాపాడుకుంటూ, బిఆర్ ఎస్ సంఘాల నాయకుల ఆగడాలను అడ్డుకుని ధైర్యంగా నిలిచారని అన్నారు. మెడికల్ హెల్త్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో మాట్లాడుతానని అన్నారు. ప్రతి సంవత్సరం మెడికల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో జరిగే మేడే వేడుకలలో మాజీ మంత్రి , సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొనేవారని, ఈ సంవత్సరం కొంత అనారోగ్యం కారణంగా వారు రాలేకపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టియుసి 3194 యూనియన్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికి యూనియన్ నాయకులు పనులపై వెళితే అధికారులు పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, గతంలో బిఆర్ ఎస్ పాలనలో బిఆర్ ఎస్ నాయకులు చెప్పినట్లు అధికారులు పనిచేశారని, ఇప్పుడు మాత్రం ప్రతి పనికి రూల్స్ గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, నాగుల వాసు, పందిరి మల్లేష్, గండూరి రమేష్, ఆలేటి మాణిక్యం, చెంచల నిఖిల్, నర్సయ్య యాదవ్, సంజయ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు మనోజ్ రెడ్డి, దేశగాని పాపయ్య గౌడ్, సముద్రాల సూరి, శ్రీనివాస్, రాజ్ కుమార్, చంద్రశేఖర్ రాజు, రమేష్, ప్రేమ్ కుమార్ , సైదులు,వెంకటరమణ, పద్మ, వీరమ్మ, సుభద్ర, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## ఎరుపెక్కిన మద్దిరాల మద్దిరాల



*మే01: ప్రభాత వార్త:*

ప్రపంచ కార్మిక పోరాట దీక్ష దినం 139 వ మేడే సందర్భంగా మద్దిరాల మండలంలోని మద్దిరాల ఎక్స్ రోడ్డు, రెడ్డిగూడెం, మద్దిరాల, గుమ్మడవెల్లి, కుక్కడం, రామచంద్రపురం, గోరంట్ల, చిన్ననేమీలా గ్రామాలలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం, జిల్లా శ్రామిక హమాలి, మిల్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు) సంఘాల ఆధ్వర్యంలో ఐఎఫ్ టి యు జండాలను ఎగరవేశారు ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు అనుకూలంగా, కార్మిక వర్గాన్ని అణచివేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయుటకు పూనుకుందని ఇది కార్మిక వర్గానికి వ్యతిరేకమైనదని అన్నారు. కార్మికులు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయుటకు నిరంతరం పోరాటాలు నిర్వహించాలని, తమ హక్కుల పరిరక్షణ కోసం కొట్లాడాలసిన అవసరం దేశంలో నేడు ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సి రెడ్డి , నాగెల్లి రాంనర్సయ్య, తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మరికంటి ఉపేందర్, బరపటి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు మాదాసు యాదగిరి, మండల కమిటీ సభ్యులు మాతంగి ఉప్పలయ్య, బరపటి వెంకటయ్య, మీసాల రాములు, భిక్షం, ఉండాడి ఉపేందర్, వెంకట సోములు, తునికి లింగన్న, ఐల మల్లయ్య, నాగెల్లి ఎంకన్న, రాంపాక ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

### తుంగతుర్తి మండలంలో ఘనంగా మేడే ఉత్సవాలు

*తుంగతుర్తి . మే 1.ప్రభాత వార్త:*



కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ శాఖల కార్మిక సంఘాలు మేడే జెండా ఎగరవేశాయి. ఆయా గ్రామాలలో ఎర్రజెండాలతో ర్యాలీలు నిర్వహించారు. మేడే వర్ధిల్లాలి ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, అంటూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ కార్మికులు కదం తొక్కారు .హమాలీ, తాపీ మేస్త్రి ,ఆటో డ్రైవర్స్ ,ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్లతోపాటు పలు శాఖల యూనియన్లు తమ తమ మేడే జెండా దిమ్మెల వద్ద జెండాల ఎగరవేశారు. మేడే జెండాలతో ఎక్కడ చూసినా ఎరుపు మయంగా మారింది. ఈ సందర్భంగా పలు సంఘాల వారికి వివిధ పార్టీల నాయకులు సైతం సంఘీభావం తెలిపారు.

### ఘనంగా మేడే వేడుకలు

*మోతె... మే 1 ప్రభాతవార్త...*




ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా మోతె మండల కేంద్రంలో పాటు పలు గ్రామాలలో వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడ ుతూ.. కార్మికులు ఐక్యంగా ఉన్నప్పుడే పోరాటాలతో తమ సమస్యలను పరిష్కరించుకోగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వివిధ కార్మిక సంఘాల నాయకులు, సింగరేణి టోల్ ప్లాజా యూనియన్ అధ్యక్షుడు రామానుజయ్య, మాదాసు సైదులు , సతీష్ మల్లయ్య, రవీంద్ర చారి, పాపారావు ,రామకృష్ణ ,ఉపేందర్ నవీన్ ,శ్రీను ,రవిబాబు, తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా మేడే వేడుకలు

చౌటుప్పల్, మే 1 ప్రభాతవార్త





ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రాజీవ్ స్మారక భవన్ ముందు ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం కార్మిక జెండాను ఆవిష్కరించగా కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, పాశం సంజయ్‌బాబు, సర్వి నర్సింహా, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బొడిగె బాలక్రిష్ణ, ఐఎన్‌టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, బ్లాక్ అధ్యక్షులు కంచర్ల జగయ్య, మండల అధ్యక్షులు చామట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చాంద్‌పాషా, పట్టణ ముత్యాల గణేష్, కొండూరు వెంకన్న, చింతల సాయిలు, ఊదరి నర్సింహా, దొనకొండ కృష్ణ, కేతరాజు అచ్చయ్య, పందుల రాజేష్, బోదుల యాదగిరి, చాంద్‌పాషా, బాలరాజు, చరణ్, బోయ లింగస్వామి తదితరులున్నారు

## ఏఐటియుసి ఆధ్వర్యంలో..

రోజుకు ఎనిమిది గంటల పని దినాన్ని డిమాండ్ చేస్తూ కార్మికులు ఉద్యమాన్ని చేపట్టి సాధించుకున్న రోజు మే 1వ తేదీ అని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను



ఏఐటియుసి, సివిల్ సప్లై హమాలీ యూనియన్‌ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అరుణ పతాకాలను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. నీళ్ల భిక్షపతి, రండి నర్సింహా, కొండూరు వెంకటేశం, బోయ మంకులు, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు ముప్పిడి నర్సింహా, బెడద రమేష్, పాగళ్ల మల్లేశం, గంగాదేవి రమేష్, బందెల స్వామి, పబ్బు రాజు, శ్యామల రవికుమార్, నల్ల పరమేష్, గుండెబోయిన భాస్కర్, రండి రమేష్, ఎస్.కె.సలీం, నరేష్, మహేష్, సివిల్ సప్లై హమాలీలు బోదుల యాదయ్య, కె.సైదులు, ఈశ్వర్, లింగస్వామి, కె.వెంకటయ్య, శంకరయ్య, లింగస్వామి, శ్రీకాంత్, నరేష్, స్వామి, బాబు, ధనమ్మ తదితరులున్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో..

ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలను సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులతో కలిసి మోటార్ సైకిరల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు పాల్గొని మాట్లాడుతూ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సిపిఎం, సిఐటియు నిరంతరం పనిచేస్తుందన్నారు. భవన ఇనర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన మల్లేబోయిన సుగుణమ్మ కటుంబానికి సమకూర్చిన రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎడి.పాషా, గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు, మాంద్ర శ్రీను, గుణమోని రాములు, కలకుంట్ల శివ, నెలకంటి నర్సింహా, బండారు నర్సింహా, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, ఎండి.ఖయ్యూం, దాడి సురేందర్‌రెడ్డి, బొద్దు అంజిరెడ్డి, గోశిక స్వామి, సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పాగుల రమేష్, రేప్కా, మల్లేశం, అనంద్, అఈదయ్య, భిక్షపతి, గజ్జల రాజు, స్వామి, గంగమ్మ, స్వామి తదితరులు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. వేడుకల్లో దేవ నాగేష్, బుర్ర అయోద్య, ఎండి.పాదిక్, పబ్బు శ్రీనివాస్, సుంకరి సత్యనారాయణ, పటేల్ వెంకటరెడ్డి, గుర్రం అంజయ్య, ఎల్లంకి వెంకటయ్య, రాచర్ల భద్రయ్య, చింతకింది బిక్షపతి తదితరులున్నారు.




## ఘనంగా మాధవరెడ్డి జయంతి వేడుకలు

చౌటుప్పల్, మే 1 ప్రభాతవార్త



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హోంశాఖా మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 76వ జయంతి వేడుకలను టిడిపి మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి, ఆర్టీసి బస్టాండ్ ఆవరణలోని ఆయన కాంస్య విగ్రహాలకు టిడిపి నియోజవకర్గ ఇంచార్జీ బడుగుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు నల్ల పర్వతాలు యాదవ్, గోస్కొండ వెంటకేశం, సుంకరి జంగయ్య, మారవుని అశోక్, తడక కోటేశ్వర్, నూనె వెంకటేశం, సింగిరెడ్డి సురేందర్‌రెడ్డి, గోశిక పాండు, గోవిందాచారి, కృష్ణతేజ, చెరుకు అశోక్, గుర్రం నర్సింహా, ఆకుల శంకరయ్య బోదుల గణేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో కుల గణన చేయడం కోసం కేంద్ర క్యాబినెట్ నిర్ణయం హర్షనీయం

సంస్థాన్‌నారాయణపురం, మే 1 ప్రభాతవార్త



దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 48 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఏనాడు బీసీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న సమయంలో కాంగ్రెస్ అనగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బిసి, ఎస్సీ, ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారన్నారు. బిజెపి 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత ఓ బిసి బిడ్డ అయిన నరేంద్ర మోడీని భారత ప్రధానిగా నియమించిందన్నారు. కేంద్ర మంత్రివర్గంలో సైతం 27 మంది ఓబిసిలను, 12 మంది ఎస్సీలు, 8 మంది ఎస్టీలను, ఐదుగులు మైనార్టీలకు స్థానం కల్పించారన్నారు. 2014లో ఓ దళిత బిడ్డను రాష్ట్రపతిగా, 2021లో ఆదివాసీ ఈడవి బిడ్డను రాష్ట్రపతిగా చేసిన ఘనత బిజెపికే దక్కిందన్నారు. నేడు కుల గణన చేపట్టడం కోసం సహసోపేతమైన నిర్ణయం తీసుకోవడం వల్ల బిసిల పట్ల బిజెపిని ఉన్న చిత్తశుద్ది మరోసారి రుజువైందన్నారు.

# కాంటాలు అయిన వెంటనే మిల్లర్లకు ధాన్యంను తరలించాలి

చౌటుప్పల్, మే 1 ప్రభాతవార్త

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు అయిన ధాన్యంను మిల్లర్లకు తరలింపులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. పట్టణంలోని తాళ్లసింగారం రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రం వద్ద రైతులకు కల్పించిన వసతులు, కాంటాల తీరు, కాంటాలు అయిన ధాన్యం తరలింపు తదితర అంశాలను కేంద్రం నిర్వాహకులను అడిగి తెలుసుకున్న తర్వాత రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకుని కాంటాలు అయిన వెంటనే ధాన్యంను ఏ రోజుకు ఆ రోజు మిల్లర్లకు తరలించాలన్నారు. కాంటాలు అయిన వెంటనే ల్యాబ్ ఎంట్రీ చేయించాలన్నారు. ఈ సందర్భంగా తమకు సరైన తార్పాల్స్ లేవని, మరిన్ని తార్పాల్స్ కావాలని రైతులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన వెంకటయ్య రెండు రోజుల్లో సమకూర్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, డైరెక్టర్ సప్పిడి సంజీవరెడ్డి, రైతులు దొనకొండ నర్సింహా, బొంగు రాములు, దొనకొండ కృష్ణ, పోలెపల్లి ముత్యయ్య, జటంగి రవి, ఊదరి ఎల్లమ్మ, మేకల మల్లమ్మ, దొనకొండ యాదయ్య, దొనకొండ జనార్ధన్ తదితరులున్నారు.

# బోగస్ ఆడిట్ లెక్కలు తేల్చాల్సిందే...

-రంగంలోకి దిగిన డీసీసీబీ చైర్మన్
-సహకార బ్యాంకు మేనేజర్ల సమావేశంలో కీలక ఆదేశాలు
-అడిగిన రికార్డులు ఇవ్వనంటే కుదరదు
-అక్రమాలు నిగ్గు తేల్చాల్సిందేనని కీలక ఆదేశాలు
-కీలక మలుపులు తిరుగుతున్న సహకార సంఘాల అక్రమాలు

యాదాద్రి భువనగిరి జిల్లాలో సహకార సంఘాల్లో వెలుగు చూసిన ఆడిట్ అక్రమాలపై నిగ్గు తేల్చాలనే పనిలో సంబంధిత అధికారులు వేగం పెంచారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని సహకార సంఘాల పరిధిలో బయటపడుతున్న బోగస్ ఆడిట్ లెక్కలను తేల్చాల్సిందేనని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు అందాయి. దీనికి సంబంధించి డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి జిల్లా సహకార బ్యాంకు మేనేజర్లతో కీలక సమావేశం నిర్వహించి వారికి దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. ఆడిట్ ద్వారా సహకార సంఘాల్లో అక్రమాలకు కొమ్ము కాసిన నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిందేనన్న సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. సహకార వ్యవస్థకే మచ్చ తెచ్చేలా అవినీతి అక్రమాలకు పాల్పడిన ఉద్యోగులు ఎంతటి వారు అయిన ఉపేక్షించవద్దని ఉమ్మడి జిల్లా పరిధిలోని డీసీవోలకు డీసీసీబీ చైర్మన్ సూచించారు. సహకార సంఘాల్లోని సొసైటీలు ఆధారంగా మింగిన నిధులను అక్రమార్కుల నుంచి కక్కించాల్సిందేనని డీసీవోలకు స్పష్టం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. విచారణను నత్తనడకగా కాకుండా వేగవంతం చేయాలని విచారణ నివేదికలను సీల్డ్ కవర్‌లో ఇవ్వాలని డీసీవోలకు చైర్మన్ స్పష్టం చేసినట్లు తెలిసింది. దీంతో సహకార సంఘాల అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాజకీయ జోక్యంతో విచారణ నిలిపివేయించడమా .. ఇటీవల వరుస కథనాలతో వార్త దినపత్రికలో సహకార సంఘాల్లో నెలకొన్న లక్షల రూపాయల నిధుల దుర్వినియోగం అవకతకలను వెలుగులోకి తెచ్చిన సంఘటనలపై విచారణ జరపకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని సంబంధిత డీసీవోలను ప్రశ్నించినట్లు తెలిసింది. సహకార వ్యవస్థపై ప్రజల నుంచి విమర్శలు పెరగకముందే నష్ట నివారణ దిద్దుబాటు చర్యలు చేపట్టే పనిలో సహకార జిల్లా అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది. ఆడిట్ అధికారులు సహకార కేంద్రాల సేవింగ్ ఖాతాల స్టేట్‌మెంట్‌ను పరిగణలోకి తీసుకోకుండా కేవలం ఇంటెలెక్టివ్ సిస్టంలో నమోదు చేసిన తప్పుడు గణాంకాల స్టేట్మెంట్ నమోదుల వివరాలపైనే ఆధారపడి కొంతమంది ఆడిట్ అధికారులు బోగస్ ఆడిట్ చేస్తున్నారని, ఈ విషయంపై అనేక ఫిర్యాదులు అందాయని అటువంటి వారి ఆటలు సాగకుండా జిల్లా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సహకార సంఘాల్లోని రికార్డులను తనిఖీ చేయడానికి వెళ్ళే ఎన్‌డీసీ బ్రాంచ్ మేనేజర్లు అడిగిన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించే సహకార సంఘాల సీఈవోలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా చైర్మన్ స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడంతో లోతైన విచారణ జరిపితే ఎక్కడ తమ మెడకు అవినీతి అక్రమాల ఉచ్చులు బిగుస్తాయోనని తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.

## పంతంగి టోల్‌గేట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న గోవుల లారీ పట్టివేత

చౌటుప్పల్, మే 1 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద గురువారం విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహనంను పోలీసులు పట్టుకున్నారు. చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ మన్మధకుమార్‌కు పశువుల అక్రమ రవాణాపై వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. టాటా వి-50 వాహనం నెం. ఎపి39డబ్ల్యూడి 0825లో రెండు ఆవులు, 12 ఎద్దులు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహన డ్రైవర్ అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం, తూని గ్రామానికి చెందిన యలమంచల అప్పల్‌రాజు(24)ను విచారించగా జంగంపేట మంలం అనకాపల్లి జిల్లాకు చెందిన అవాల నూకరాజు పశువుఉలను జగంపేట మార్కెట్‌లో కొనుగోలు చేసి హైద్రాబాద్‌లోని బహదూర్‌పూరాకు తరలిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. కాగా పంతంగి టోల్‌గేట్ వద్ద పట్టుబడిన గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కార్యకర్తలు పట్టుకుని పోలీసులకు అప్పగించగా, జియాగూడ గోశాలకు తరలించారు.

# పాలవరపు లక్ష్మీనర్సయ్య సేవలు మరువలేనివి

తుంగతుర్తి. మే 1. ప్రభాతవార్తబ్యూరో

బలహీన వర్గాల అభివృద్ధి కోసం స్వర్గీయ శ్రీపాలవరపు లక్ష్మీనర్సయ్య చేసిన సేవలు మరువలేనివని ప్రముఖ పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ బంకులో పాలవరపు లక్ష్మీనరసయ్య 93వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నానంతరం వినియోగదారులను .మండల జర్నలిస్టులను శాలువాతో ఘనంగా సన్మానించారు. బంకు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటుకులపాడు గ్రామంలో మొదటి సర్పంచిగా పాలవరపు లక్ష్మీనరసయ్య రాణించి నకిరేకల్ కేంద్రంలో వాసవి జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల స్థాపించి ఎంతోమంది పేద విద్యార్థులను విద్యలో రాణింప చేశారనిఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. అనంతరం కుమారులైన పాలవరపు సంఘమిత్ర, ఆజాద్ ,పోలవరపు సంతోష్ మాట్లాడుతూ అనునిత్యం పేద ప్రజల కోసం తపించే వ్యక్తి మా నాన్నగారిని అన్నారు.



తుంగతుర్తి లో ఇండియన్ ఆయిల్ బంకు స్థాపించి 40 సంవత్సరాలు అయిందని అన్నారు. వినియోగదారులకు ఉత్తమమైన సేవలందించినట్లు గుర్తు చేశారు. ప్రతి వ్యక్తి జీవితంలో ఏదో రకమైన సేవలు పేద ప్రజలకు అందించాలని కోరారు. అనంతరం వినియోగదారులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్ ఈగ లక్ష్మయ్య తాటికొండ సీతయ్య గోపారపు సత్యనారాయణ బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా సిపిఎం ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి భాస్కర్ రెడ్డి ఎర్ర హరికృష్ణ గుజ్జ భాస్కర్ వివిధ సంఘాల కార్మిక సంఘాల నాయకులు, ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా మొహమ్మద్ గౌస్ పాషా.

.తుంగతుర్తి. మే 1. ప్రభాతవార్త



జూనియర్ సివిల్ కోర్టు జడ్జిగా మహమ్మద్ చాంద్ పాషా బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కం స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సికింద్రాబాద్లో పనిచేసి బదిలీపై తుంగతుర్తి కి వచ్చారు .ఇక్కడ గతంలో పనిచేసిన జడ్జి సూర్యాపేటకు బదిలీపై వెళ్లారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తన శక్తి మేర కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయడంతో పాటు చట్టబద్ధమైన పాలన చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవీ బాధ్యతలు చేపట్టిన జడ్జి మొహమ్మద్ గౌస్ భాషా కు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నపర్తి జ్ఞాన సుందర్ . వైస్ ప్రెసిడెంట్ కారింగుల వెంకటేశ్వర్లు. ప్రధాన కార్యదర్శి పర్వీన్. జాయింట్ సెక్రెటరీ మల్లపాక రవికుమార్. ట్రెజరర్ సతీష్. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్. ప్రతాప్ సీనియర్ న్యాయవాది కుమారస్వామి హరిచరణ్ చంద్రబోలి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ పర్మిషన్ రద్దు చేయాలి

తిరుమలగిరి. మే 0 1 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలం కొండ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 98 లో ప్రభుత్వ ఇచ్చిన మైనింగ్ పనులను రద్దు చేయాలని గురువారం అధికారులకు గ్రామస్తులు, రైతులు విజ్ఞప్తి చేశారు. సర్వేనెంబర్ 98లో ని పూరెల్లగుట్టపై గ్రానైట్ కంపెనీకి 11 ఎకరాల 12 గంటలకు 2023 సంవత్సరంలో ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. ఈ మధ్యకాలంలో పూరెల్లగుట్టపై మైనింగ్ పనిచేస్తుండగా గ్రామస్తులు, రైతులు అడ్డుకున్నారు. ఈ స్థలంలో మైనింగ్ పనులు నిలిపివేయాలని 42 మంది రైతులు, గ్రామస్తులంతా కలిసి రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై జిల్లా మైనింగ్, విద్య, రెవెన్యూ అధికారులు అధికారులు గురువారం విచారణ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ పూరెల్లగుట్టపై మైనింగ్ పనులు చేసినట్లయితే పక్కనే 200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల దెబ్బతింటుందని, విద్యార్థులు ఇబ్బందులు పడతారని తెలిపారు. ఇదే సర్వే నెంబర్ లో పక్కనే రైతు వేదిక, సెమీగ్రేషన్ షెడ్, క్రీడాస్థలం ఏర్పాటు చేశారని ఇవి పూర్తిగా దెబ్బతింటాయని అన్నారు. మైనింగ్ పర్మిషన్ ఇచ్చిన చోటకు కిలోమీటర్ దూరంలోనే స్థానికులు ఇల్లు నిర్మించుకున్నారని తెలిపారు. మైనింగ్ చేయడం వల్ల నిర్మాణం దెబ్బతింటుందని తెలిపారు. గ్రామస్తులు చెప్పి అభిప్రాయాలను జిల్లా అధికారులకు నివేదిక రూపాలు అందజేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ రమేష్ కుమార్, ఏ ఈ రంగారావు, మైనింగ్ ఆర్ ఐ వసుమతి, సర్వేయర్ సిహెచ్ వెంకటేశ్వర్ లు, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, డిప్యూటీ తహసిల్దార్ జాన్ మమ్మద్, సర్వే జోసెఫ్, ఆర్ఐలు సుజిత్ రెడ్డి, జార్జి రెడ్డి, భీమ్ సింగ్, యాకోబు రెడ్డి పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తిని కొనసాగిద్దాం మత రాజకీయాల్ని తిప్పికొడదాం

భువనగిరి రూరల్ మే 01 ప్రభాతవార్త:

ప్రపంచ కార్మిక దినోత్సవం 139వ మే డే సందర్భంగా జిల్లా సిపిఎం కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ శ్రామిక జనావళి ని ఒక్కతాటిపై నడిపిన చరిత్ర మేడే దని, దోపిడి శక్తులను తుదముట్టించి 8 గంటల పనిదినాన్ని సాధించి కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన ఎర్రజెండా అమరుల త్యాగాల చరిత్రను నేడు బిజెపి చెరిపివేయాలని చూస్తున్నదని,మళ్లీ 12 గంటలు పని దినాన్ని తీసుకురావాలని కుట్ర జరుగుతున్నదని,కార్మిక కర్షకుల మధ్యన మతం పేరుతో స్వార్థ రాజకీయాలకు కోరుకుంటుందన్నారు.బిజెపి దుర్మార్గపు చర్యలను వ్యతిరేకిస్తూ మే 20న జరిగే అఖిల భారత సమ్మెను కార్మికులు కర్షకులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ఈర్లపల్లి ముత్యాలు, లావుడియా రాజు, గందమల్ల మాతయ్య,బోడ భాగ్య, లలిత, యడి.సలీం, ఆఫీస్ కార్యదర్శి వల్లబుదాసు రాంబాబు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు

నాగారం మే 01 ప్రభాతవార్త



నాగారం మండల పరిధిలోని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో సిపిఎం పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ హమాలి కార్మిక సంఘం ఎలక్ట్రీషన్ యూనియన్ పెయింటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పులుసు సత్యం డి. యాదగిరి సంపేట కాశయ్య బొడ్డు శంకర్ జాజుల సామేల్ పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు వంగూరి కుమార్ ఎలక్ట్రీషన్ యూనియన్ అధ్యక్షులు జానీ పాషా వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎం సిపిఐయు ఆధ్వర్యంలో మేడే వేడుకలు

సూర్యాపేట టౌన్, మే 1, ప్రభాతవార్త:

ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా ఎం సి పి ఐ యు సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో ఏర్పాటుచేసిన భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం దగ్గర మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎం సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.1886 మే 1న అమెరికా నగరంలోని చికాగో పట్టణంలో కార్మికులు తమ హక్కుల కోసం ఎనిమిది గంటల పని దినం కావాలని సమ్మె చేస్తున్న కార్మికులపై సాయుధ బలగాలు ఒకేసారి గా కార్మికులపై విరుచుకుపడ్డారని, తుపాకీ గుండ్లకు బలై రక్తం చిందిస్తూ మరణించిన కార్మికుల రక్తంతో తడిసిన తమ బట్టలను శ్రామిక శక్తులకు అండగా నిలిచే ఎర్రని జెండాగా ఎగురవేయడం జరిగిందని, వేలాది మంది రక్తం చిందిన రోజునే మేడే గా కార్మికులు ప్రపంచవ్యాప్తంగాజరుపుకుంటున్నారని, అమరవీరుల ఆశయాలను కొనసాగించడానికి నేడు ప్రపంచవ్యాప్తంగా సామ్రాజ్యవాద దేశాలు కార్మిక వర్గాలు ఉద్యోగ వర్గాల పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక హక్కులను చట్టాలను కాలరాశి అందుకు అవసరమైన విధానాలని పాటిస్తూ కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, పని గంటల సమయాలను అమలు చేయాలని పేద మధ్యతరగతి కార్మిక వర్గం మే డే స్ఫూర్తితో ఉద్యమించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ అధ్యక్ష వహించగా సూర్యాపేట డివిజన్ కార్యదర్శి నక్క శ్రీనివాస్ ఏఐసిటియు నాయకులు సోమ గాని వెంకన్న చందుపట్ల పవన్, కళ్యాణ్, కనక సతీష్ ,చింత శ్యామ్ ,లింగంపల్లి పంచాయతీ రాజ్, గుండె ప్రణయ్ చీమ శివ, మేకల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు గూడెం గ్రామంలో కోదండ రామాలయ నిర్మాణానికి దేవాదాయ శాఖ 50 లక్షల నిధులు మంజూరు

తుంగతుర్తి . మే 1. ప్రభాతవార్తతుంగతుర్తి

మండలం తూర్పు గూడెం గ్రామంలో శ్రీ కోదండ రామాలయం నిర్మాణానికి దేవాదాయ శాఖ అనుమతి ఇవ్వడం పట్ల ఆ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవాలయ నిర్మాణానికి గాను ఎండోమెంట్ డిపాజిట్ కింద పది లక్షల రూపాయలను అదే గ్రామానికి చెందిన సూర్యాపేట జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు ఇవ్వడం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వం నుండి 50 లక్షల రూపాయలు దేవాలయ నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందని ఇది తమ గ్రామానికి ఎంతో మేలు చేసే విషయమని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక దేవాలయ నిర్మాణానికి దీపికా యుగంధర్ రావు కుటుంబ సభ్యులే తమ సొంత స్థలంలో నిర్మాణానికి స్థలం ఇవ్వడం పట్ల యావత్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు దీపిక యుగంధర్ రావుల ఉదార స్వభావాన్ని గ్రామ అభివృద్ధి కోసం వారు చేస్తున్న కృషిని కొనియాడారు. .త్వరలో దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఆలయ నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేస్తామని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్పర్సన్ దీపిక యుగంధర్ రావు మాట్లాడుతూ తమ గ్రామంలో దేవాలయ నిర్మాణం చేయడం సంతోషకరమని ప్రజలు భక్తి భావంతో మంచివైపు వెళ్లాలని కోరారు. దైవ కార్యానికి తమ కుటుంబానికి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని మునుముందు తమ గ్రామాన్ని గ్రామస్తులు అందరి సహకారంతో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామని అన్నారు. దేవాలయాన్ని మంజూరు చేసిన దేవాదాయ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .

# వాటర్ సప్లై వర్కర్స్ సేవలు మరువలేనివి

సూర్యాపేట టౌన్, మే 1, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు నిత్యం నీటి సరఫరా చేస్తున్న వాటర్ సప్లై వర్కర్స్ సిబ్బంది సేవలు మరువలేనివని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. వేసవికాలంలో కూడ సూర్యాపేట పట్టణంలోని అన్ని వార్డులలో నీటి కొరత రాకుండా సమన్వయం చేసుకుని, నీటి ట్యాంక్ లను నింపుతూ, ప్రజలకు నీటి సరఫరా చేస్తున్న మున్సిపల్ వాటర్ వర్క్స్ సిబ్బంది కి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. సూర్యాపేట పట్టణంలోని వాటర్ వర్క్స్ కార్యాలయం నందు జరిగిన మేడే వేడుకలలో కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐఎన్ టియుసి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వాటర్ సప్లై వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చెరుకు వేణు, కార్యదర్శి గుండా నాగరాజు, కోశాధికారి పటాని శ్రీనివాస్, సయ్యద్ సమి, దుబాయ్ శ్రీను, సురేందర్ రాజు, సంద్రబోయిన వెంకన్న, నిరంజన్ రెడ్డి, వేణు, అర్వపల్లి, నాగమణి, సోమమ్మ, ఝాన్సి, శాంత తదితరులు పాల్గొన్నారు.







# శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

## నేడు కళ్యాణ మహోత్సవం

బీబీనగర్, మే 1 ప్రభాతవార్తమండల

పరిధిలోని జైనపల్లి గ్రామంలో గల శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వస్తివచనం, అంకుర్పణ పూజలు నిర్వహించారు. సాయంత్రం ఎదుర్కోళ్ళు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం స్వామివారి కల్యాణ మహోత్సవం, శనివారం స్వామి వారి రథోత్సవం, ఆదివారం చక్రవర్తి సేవ నిర్వహించనున్నట్లు ఆలయ పర్యవేక్షకులు మందుగుల చంద్రశేఖర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు తంతరపల్లి అంజయ్య గౌడ్,బెజ్జంకి నరేంధర్ రెడ్డి,మొరిగాడి బాలమల్లేష్ గౌడ్, నాయకులు కోమటిరెడ్డి భూపాల్ రెడ్డి,కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి, దూడల



మధు గౌడ్, గొట్టిముక్కుల గోపాల్ చారి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి,తంతరపల్లి అమరలింగం గౌడ్,బత్తుల బాలకృష్ణ గౌడ్,దొడ్డి మహేష్,ఆకారం బ్రహ్మ చారి,నక్కిర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త



కార్మికుల దినోత్సవం సందర్భంగా పట్టణంలో శుక్రవారం మేడే వేడుకలను పలు పార్టీలఅధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ మండలంలోని తుంగపాడ్, యాద్గార్‌పల్లిగ్రామాల్లో ఐఎన్‌టియుసి జెండాను మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు గాయం ఉపేందర్‌రెడ్డిహమాలీ యూనియన్ అధ్వర్యంలో ఏర్పాటు జెండాను హమాలీ యూనియన్ అధ్యక్షులు కంచుగట్లలింగయ్యయాదవ్, నక్క నగేష్‌లతో కలిసి అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పట్టణ ప్రధానకార్యదర్శినీరుకంటి




నారాయణ, హమాలీ యూనియన్ నాయకులు బంటు రామచంద్ర, నాగిరెడ్డి, వెంకట్‌రెడ్డి,తుంగపాడ్ గ్రామశాఖ అధ్యక్షులు బెద్దూరి వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు సూదిరెడ్డి శేఖర్‌రెడ్డి, కారంపూడిరవి, శేఖర్, మచ్చ వెంకన్న, బలరాంనాయక్, కరుణాకర్‌రెడ్డి, శ్రీహరి, బొజ్య, రెమిడాల శ్రీనివాస్,యాదగిరి, గోపి, ఎడ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ రైస్‌మిల్ డ్రైవర్స్ యూనియన్అధ్యక్షుడు ముక్కర అంజిబాబుయాదవ్ అధ్వర్యంలో ఐఎన్‌టియుసి కార్యాలయంలో మేడే ఉత్సవాలను ఘనంగానిర్వహించారు. అనంతరం జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు,పట్టణ టిడిపి కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, చిలక వెంకన్నయాదవ్, కనకయ్య, వెంకటేశ్వర్‌రావు, జె.శంకర్, ఎం.అశోక్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)




శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా మే నెల 1వ తేది నుండి నెల రోజుల పాటు 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ యాక్ట్ మే 01 నుండి 31 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. డీజే లు ఉపయోగించవద్దు అన్నారు.

# జగతి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటది

మిర్యాలగూడ, మే 1 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మిర్యాలగూడ లో భారీ ర్యాలీజగతి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటదని, నోటుకు బిర్యానీ ప్యాకెట్ కు అమ్ముడుపోని వారే నిజమైన కమ్యూనిస్టులని ఎమ్మెల్సీ ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న అన్నారు. మే డే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో మిర్యాలగూడలో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ బ్రిడ్జి నుండి రాజీవ్ చౌక్ వరకు కోలాటాలు, బాణసంచులు కాల్చుతూ భారీ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన సభలో పాల్గొని మాట్లాడారు. ఎర్రజెండా అంటేనే పేదల పార్టీ అని నిరంతరం పేదల కోసం పోరాటాలు ఉద్యమాలు చేస్తుంటుందని అలాంటి పార్టీలో కార్యకర్తలుగా పనిచేయడం నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఒక్కొక్క కార్యకర్త లక్ష మందితో సమానమని చెప్పారు. కొన్ని పార్టీలు నోట్లు బిర్యానీ ప్యాకెట్ ఇచ్చి జన సమీకరణ చేసి గొప్పలు చెప్పుకుంటారని కానీ కమ్యూనిస్టు పార్టీ సభలకు మాత్రం ప్రజలు స్వచ్ఛందంగా వస్తారని తెలిపారు. ఎర్రజెండాను చూస్తేనే అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతాయన్నారు. ప్రజలు ఉన్నంతవరకు వారి సమస్యల పరిష్కారం కోసం ఎర్రజెండా పనిచేస్తుందని తెలిపారు. ఎప్పటికైనా ఈ సమాజానికి ఎర్రజెండా అవసరం ఉంటుందని కమ్యూనిస్టు పార్టీ ప్రత్యామ్నాయమని చెప్పారు. అనంతరం పాటలతో ఉత్తేజపరిచారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ దేశంలో 80 శాతం మంది ప్రజలు పేదరికంతో అల్లాడుతున్నాయని పాలకులే ఈ విషయాన్ని పదే పదే గుర్తు చేస్తున్నాయని చెప్పుకొచ్చారు పేదల కష్టాలు తీర్చాల్సిన పాలకులు పేదలను మరింతగా పేదరికంలో నెత్తివేస్తుయన్నారు. దేశానికి యుద్ధం కాదని దేశ ప్రజలకు శాంతి అవసరం అని అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి తమ హక్కులను, చట్టాలను సాధించుకున్నారని కానీ ఇప్పటి ప్రభుత్వాలు వాటిని రద్దు చేసే కుట్రలు చేస్తుందని ఆరోపించారు. చట్టాలను కాలరాసి కొత్త చట్టాలు తీసుకొచ్చి కార్మిక లోకానికి తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. 8 గంటల పని విధానం కార్మికుల హక్కు అని దానిని రద్దు చేస్తే కార్మికు లోకం ఉవ్వెత్తున ఉద్యమాలు చేస్తుందని హెచ్చరించారు. దేశ సంపదను పేద ప్రజలకు పంచాల్సిన ప్రభుత్వాలు బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతూ దోచుకొతింటున్నారని ధ్వజమెత్తారు. ప్రపంచవ్యాప్తంగా పాలకుల విధానాలను విసిగిపోయి ప్రజల తిరుగుబాటు చేస్తున్నారని ప్రత్యామ్నాయంగా ఎర్రజెండా వైపే ప్రజలు చూస్తున్నారని అనేక దేశాలను ఉదాహరిస్తూ గుర్తు చేశారు. నోట్లు సీట్ల కోసం ఎర్రజెండా ఎప్పుడు పని చేయలేదని పేదల సమస్యల పరిష్కారంతోపాటు వారి అభివృద్ధి కోసం రాజీలేని పోరాటాలు చేస్తుందని చెప్పారు. సమాజంలో మనుషలను మనిషిగా మనుషులుగా చూడాలని కులం మతం పేరిట వారిలో విద్వేషాలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ప్రభుత్వాలపై విమర్శించారు. దోపిడి ఉన్నంతవరకు పేద ప్రజల కోసం ఎర్రజెండా పోరాటాలు ఉద్యమాలు చేస్తుందనలన్నారు. మే డే స్ఫూర్తితో పాలకుల విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లె వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావాండ్ల పాండు, సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు,గాదె పద్మ, పాదూరి శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, రేమిడల పరశురాములు రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి మ్మ,ఆయూబ్, సీతారాములు, అంజాద్, ఆయా కార్మిక సంఘాల నాయకులు బీఎం నాయుడు, కోడి రెక్క మల్లయ్య, శ్రీను, వేణు, రాంచంద్రు, శ్రీనివాస్ రెడ్డి, పిల్లుట్ల సైదులు, అరుణ, గోవర్ధనా, మాధవరావు కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా మేడే వేడుకులు



కొండమల్లేపల్లి,1మే,ప్రభాతవార్త:
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని కొండమల్లేపల్లిలో గురువారం ఆల్ మెకానికల్ ఫీల్డ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐఎన్‌టియుసి జెండాను శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ వ్యవస్థపై కార్మికుల విజయమే మేడే అని అన్నారు. కార్మిక భవన నిర్మాణం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు చౌరస్తానుండి సాగర్‌రోడ్డు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జమున మాదవరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, కుంభం శ్రీనివాస్‌గౌడ్, కాసర్ల వెంకటేశ్వర్లు, వేమన్‌రెడ్డి, మాదుగుల యాదగిరి, చిన్న అడిశర్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు, ఆల్ మెకానికల్ ఫీల్డ్ యూనియన్(ఐఎన్‌టియుసి అనుబంధం)అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, యూనియన్ నాయకులు మక్బూల్, అక్బర్, తిరుమల తిరుపతయ్య, కావటి వెంకటయ్య యాదవ్, శేఖర్‌రెడ్డి , సైదులుగౌడ్, సురేష్, మహమూద్, కిశోర్, షరీఫ్, మహేష్, చిలుకూరి శ్రీనివాస్, జావేద్, శవ్వ హనుమంతు యాదవ్, అంజియాదవ్, వెంకట్, మక్బూల్, నరేష్ నాయక్, లక్ష్మణ్, సయ్యద్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మేడే పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి: దేవేందర్‌రెడ్డి



కొండమల్లేపల్లి,1మే,ప్రభాతవార్త:
మేడే పోరాట స్ఫూర్తితో కార్మికులు హక్కులకోసం పోరాటాలు తీవ్రతరం చేయాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా కొండమల్లేపల్లిలో ఆటో వర్కర్స్ యూనియన్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ వారు నూతనంగా ఏర్పాటు చేసిన జెండాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో దేవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు, కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలు అమలు చేస్తుందని అన్నారు. కార్మికులు సమరశీల పోరాటాలతో సాధించుకున్న చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టేందుకు ,భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్‌లు, అసోసియేషన్‌లుఈ నెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయని తెలిపారు. మేడే అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ సమ్మెకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయిని మాధవరెడ్డి, మాజీ ఎంపిపి రేఖ శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి, మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ కాసర్ల వెంకటేశ్వర్లు, ఆటో యూనియన్ అధ్యక్షులు ఆదిరాల శ్రీను, వంగ శ్రీరాములు, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి పెద్దిరాజు, రామయ్య, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఇంద్రయ్య, గౌరవాధ్యక్షులు దాస్, నాగరాజు, భిక్షం, శ్రీరాములు, ఏఐటియుసి మండల కార్యదర్శి ఏ.వెంకటయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు మే 1 ప్రభాతవార్త
స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా సాయినాధుని పల్లకీ సేవా ఉత్సవములు, పాలాభిషేకములు, హారతులు, శ్రీదత్తాత్రేయస్వామి వారికి సహస్రనామ అర్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంక పాక శివవిషము వర్ధనశర్మ, శివధనుంజయశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 2 లక్షలు ఆర్థిక సహాయం అందజేత



మునగాల మే 1 ప్రభాతవార్త
ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పోలీస్ కానిస్టేబుల్ నారగాని రాంబాబు గౌడ్ కుటుంబానికి సూర్యాపేట జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2 లక్షల రూపాయల విరాళాన్ని అందించినట్లు గౌడ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామమూర్తి గౌడ్ అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో గౌడ ఉద్యోగులు 1200 మంది ఉన్నారని మా సంఘ సభ్యులకు ఇలాంటి విషాదకర సంఘటనలు జరిగినప్పుడు వారి కుటుంబాలకు జిల్లా ఉద్యోగుల సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. తాడిచెట్టు నుంచి క్రిందపడి చనిపోయిన గీత కార్మికులకు కూడా ఆర్థిక సాయం సూర్యాపేట జిల్లా గౌడ ఉద్యోగులు సంఘం చేస్తుందని తెలియజేశారు. అనంతరం పలువురు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి గౌడ్ అసోసియేట్ అధ్యక్షులు బెల్లంకొండ రామచందర్ గౌడ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలుగూరి కిరణ్ గౌడ్, కోదాడ డివిజన్ అధ్యక్షులు మండవ ఉపేందర్ గౌడ్, హుజూర్నగర్ డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుమ్మల శ్రీనివాస్ గౌడ్ మొక్క రమేష్ గౌడ్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లింగాల. రవి గౌడ్ ,సురభి శ్రీధర్ గౌడ్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్, సత్యనారాయణ గౌడ్ ,జిల్లా కార్యదర్శి అమరగాని రాధాకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా ఘనంగా మేడే వేడుకలు



చింతపల్లి,1మే,ప్రభాతవార్త:
ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా చింతపల్లి మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో 139వ మేడే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ అనుబంధ కార్మిక సంఘాలు, ఏఐటియుసి, మిల్లు హమాలీ కార్మిక సంఘం, భవన నిర్మాణ కార్మిక సంఘం, మార్కెట్, సెంట్రింగ్, ఆటో, చిరు వ్యాపారాల సంఘాల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులంతా ఐకమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలె వెంకటయ్య, అంజల్‌రావు, శంషోద్దీన్, వేముల బుచ్చయ్య, కుర్మేటి రాములు, సన్నాయిల ఎల్లయ్య, యాచారం శ్రీశైలం, వెంకటయ్య, కంబాలపల్లి లక్ష్మయ్య, రాములు, మల్లేష్, జోగు శ్రీరాములు, వెంకటయ్య, సిద్ధ వెంకటయ్య, ఊర కృష్ణయ్య, యాచారం యాదయ్య, ఎల్లంకి వెంకటయ్య, ఆడెపు రాములు, ఆదిమల్ల యాదయ్య, పుల్లయ్య, రామస్వామి, హరికృష్ణ, లింగం, గిరి, పర్వతాలు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి వాలీబాల్ శిక్షణలో యువకులంతా పాల్గొనాలి



మేళ్లచెరువు మే 1 ప్రభాతవార్త
స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా యువజన క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి వాలీబాల్ శిక్షణ కార్యక్రమాలను ఎస్ఐ పరమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పరమేష్ మాట్లాడుతూ జూన్ 6వ తేది వరకు ప్రతిరోజు ఉదయం 6గం.ల నుంచి 9గం.ల వరకు నిర్వహించే వేసవి వాలీబాల్ శిక్షణ కార్యక్రమాల్లో యువకులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు పొనగంట్ల నారవరెడ్డి, కొండా ఉపేందర్‌రావు, సత్యప్రసాద్, శ్రీమన్నారాయణ, రాజశేఖర్, మోహన్‌లాల్, రషీద్, నర్సింహారావు, శాంతి, శైలజ, రమాదేవి, శ్రీవాణి, సునిత, అనసూర్యతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక యువకులు పాల్గొన్నారు.

## రూ. 10 వేలు ఆర్థిక సహాయం



నడిగూడెం, మే 1, ప్రభాత వార్త:
బిజెపి రాష్ట్ర నాయకురాలు బందారు కవిత రెడ్డి ,నడిగూడెం మండలం బిజెపి ప్రధాన కార్యదర్శి రౌత్ కళ్యాణ్ తండ్రి రౌత్ వెంకటేశ్వరరావు అనారోగ్య కారణాల తో మరణించడంతో మృతుడి కుటుంబ సభ్యులను గురువారం పరామర్శిం చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చి, మనోధైర్యం కల్పించారు. ఆర్థిక సహాయంగా 10000 వేల రూపాయలు అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బందారు వీరబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను ఆపాలి

నడిగూడెం, మే 1, ప్రభాతవార్త:
ఆపరేషన్ కగారును వెంటనే ఆపాలని మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నక్సలైట్లు కూడా దేశ పౌరులన్నారు. కగారు పేరుతో నక్సలైట్లపై కాల్పులు జరపటం సరి అయింది కాదన్నారు. కేంద్ర ప్రభు త్వం మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందన్నారు. వెంటనే ఛత్తీస్‌ఘడ్లో కాల్పులను విరమించాలని నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలన్నారు.

## ఘనంగా న్యూట్రిషన్ డే



చిలుకూరు మే 1 ప్రభాతవార్త
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం చిలుకూరు మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 4 నందు న్యూట్రిషన్ గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో గిరిబాబు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ నిమ్మల శుభాను మాట్లాడుతూ ఆరోగ్య శాఖ అంగన్వాడి కేంద్రాలు సంయుక్తంగా 0.5 సంవత్సరముల పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు వ్యాక్సినేషన్ తప్పనిసరిగా అందించాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సునీత కేంద్రం ఉపాధ్యాయురాలు సిరికొండ కవిత ఆశా వర్కర్లు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

## వేసవిలో దాహార్తిని తీర్చడం అభినందనీయం



కోదాడ మే 1 , ప్రభాతవార్త:
మండు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వంటిపులి గోపయ్య అన్నపూర్ణ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు. గురువారం పట్టణంలోని మార్కెట్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటుచేసిన చలివేంద్రం వద్ద బాటసారులకు గోపయ్య అన్నపూర్ణమ్మల కుమారుడు వంటిపులి వెంకటేష్ తో కలిసి తాగునీటిని అందించి మాట్లాడారు. వేసవిలో పాదచారులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు పట్టణంలో రద్దీగా ఉండే ప్రదేశాల్లో ఏడు చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసిన వంటి పులి గోపయ్య అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ వంటిపులి ప్రేమ్ కుమార్ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమం లో కంపాటి శ్రీను, కాంపాటి పుల్లయ్య సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ ఇందిరమ్మ గృహాల నిర్మాణం



నేరేడుచర్ల మే 1 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించడం కోసం ప్రతి మండల పరిషత్ కార్యాలయాల ఆవరణలో మోడల్ ఇందిరమ్మ గృహాల నిర్మాణం చేపట్టారు, ఎంపికైన లబ్ధిదారుల అపోహలను తొలగించడం కోసం, నిర్మాణంపై అవగాహన కల్పించడం కోసం హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో 5 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నారు, జిల్లాలో పాలకీడు, అనంతగిరి మండలాల్లో శాశ్వత స్థలం లేకపోవడంతో ఈ రెండు మండలాలు మినహా జిల్లాలోని మిగిలిన అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు నిర్మిస్తున్నట్లు హౌసింగ్ శాఖ అధికారులు తెలిపారు, ప్రభుత్వం మంజూరు చేస్తున్న 5 లక్షల రూపాయల తో గృహాన్ని ఎలా నిర్మించుకోవచ్చని ప్రత్యక్షంగా చూపించడానికి మోడల్ ఇందిరమ్మ గృహాలు తోడ్పడతాయి, ప్రభుత్వం గతంలో 400 ఎస్ ఎఫ్ టి మాత్రమే నిర్మించాలని నిబంధన విధించిందని ఆ నిబంధనను సడలించిలబ్ధిదారుడు అనుకూలంగా నిర్మించుకునే విధంగా 600 ఎస్ ఎఫ్ టి వరకు నిర్మించుకోవచ్చని ప్రభుత్వం నూతనంగా ఆదేశించినట్లు హౌసింగ్ ఏఈఈ సాయిరాం రెడ్డి తెలిపారు, లబ్ధిదారులు మోడల్ ఇందిరమ్మ గృహాన్ని పరిశీలించి అవగాహన పెంపొందించుకోవాలని ఆయన కోరారు, నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ గృహాన్ని ఎండిఓ సోమ సుందర్ రెడ్డి పరిశీలించారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన నర్సయ్య గౌడ్



మోటకొండూర్ మే 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని కాటపల్లి ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్స్ కంపెనీలో మంగళవారం సాయంత్రం భారీ పేలుడు సంభవించిన ఘటనలో మండల కేంద్రానికి చెందిన చందోజు దేవి చరణ్, కాటపల్లి గ్రామానికి చెందిన గోనుగుంట్ల సందీప్ మృతి చెందిన కుటుంబాలను మండల పార్టీ అధ్యక్షులు యేల్లంల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా,రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కోనూరు దుర్గాప్రసాద్, ముద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బర్మల నరసయ్య మృతిచెందగా కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు అనంతరం కాటపల్లిలో ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్స్ కంపెనీలో ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ , మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, పిసరి తిరుమల్ రెడ్డి , చిర్ర రవీందర్ , భూమండ్ల సతీష్, బాల్ద నరసింహ, జోరుక ఎల్లేష్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## బి ఈ డి ఒకటవ మరియు మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలు విడుదల..

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని బిఈడి 1 మరియు మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ తన కార్యాలయంలో విడుదల చేశారు.ఫలితాల పూర్తి వివరాలను వెబ్ సైట్లో పొందుపరిచినట్లు సీఓఈ డా.ఉపేందర్ రెడ్డి తెలిపారు. దాదాపు 72శాతం ఉత్తరణత సాధించారని ఆయన తెలిపారు.

## దేశ సమగ్రత,సమైక్యతకమ్యూనిస్టుల లక్ష్యం



నేరేడుచర్ల మే 1 ప్రభాతవార్త

దేశ సమగ్రత సమైక్యత కమ్యూనిస్టుల లక్ష్యమనిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు, గురువారం మండలంలోని గంట వారి గూడెం లో నిర్వహించిన నేరేడుచర్ల, పాలకీడు మండలాల సిపిఐ మహాసభలో ఆయన మాట్లాడుతూ కార్మిక కర్షక మధ్యతరగతి జీవులకు అండగా నిలిచేదికమ్యూనిస్టులేనని అన్నారు చట్టసభల్లో సీట్లు ఉన్నా లేకపోయినా నిత్యం ప్రజల మధ్య నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటం చేసెద కమ్యూనిస్టులే నని పేర్కొన్నారు ఈ మహాసభకు చిలక రాజు శ్రీను రావుల సత్యం అధ్యక్షత వహించగామండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, మహిళా సమైక్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమర్రాజు వెంకట్ ఏఐటిసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముండ్ల జానయ్య కొట్టే నాగయ్యపాల్గొన్నారు

## రిక్షా కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ



నేరేడుచర్ల మే 1 ప్రభాతవార్త

ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 15 మంది రిక్షా కార్మికులకు నిత్యావసర సరుకులు కూరగాయలపంపిణీచేశారు, ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జీలకర్ర రామస్వామి,జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు, చార్టర్ ప్రెసిడెంట్ కొణతం సీతారాం రెడ్డి, మాజీ అధ్యక్షులు పోరెడ్డి శ్రీరామ్ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, ఉపాధ్యక్షుడు యారవ సురేష్,క్లబ్ సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, నీలా శీను, శ్రీనివాసరావు, రాచకొండ శ్రీనివాసరావు, బసవ కోటేశ్వరరావు, చిత్రం విశ్వనాథం, సరికొప్పుల నాగేశ్వరరావు, నాగార్జున, బుద్ధారెడ్డి తదితరుల పాల్గొన్నారు.

## కులగణన నిర్ణయం చారిత్రాత్మకం

## బిజెపి జిల్లాఅధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి

నేరేడుచర్ల మే 1 ప్రభాతవార్త



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన గణనలోకుల గణన నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి గురువారం అన్నారు, తెలంగాణలో కులగణన దేశానికి ఆదర్శమని పేర్కొన్నారు,ప్రధానమంత్రిమోడీ ప్రభుత్వం సమాజం దేశ హితాల పట్ల నిబద్ధతను చూపుతోందని అన్నారుగతంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు 10!! రిజర్వేషన్ ప్రవేశపెట్టి సమాజంలో ఏ విభాగానికి ఇబ్బంది కలగకుండా న్యాయంగా అమలు చేసినట్లుగానే ఇప్పుడు కూడా సమగ్ర అభివృద్ధిపట్లకట్టుబాటుగాఉందన్నారు, స్వాతంత్రం వచ్చిన తర్వాత జరిగిన అన్ని జన గణనలో కూడా కాంగ్రెస్ పార్టీలు కులగణనకు ప్రత్యేకంగా ఉన్నాయని, తొలిసారిగా నిజమైన జనగణనతో పాటు కుల గణన కూడా జరుగుతుందన్నారు కాంగ్రెస్ మరియు ఐ ఎన్ డి ఐ అలయన్స్ భాగస్వాములు కులగననను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు మాత్రమే వాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు సమాజంలో ఐక్యతను భంగం కలగకుండా పారదర్శకంగా కులగననను జన గణనలో భాగంగా నిర్వహించడం ఆవశ్యకమని అన్నారు, కలగణన నిర్ణయం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలి



మేళ్లచెరువు మే 1 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గురువారం పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశువులకు, గోవులకు గాలికుంటువ్యాధి నివారణ టీకాలను వేశారు. డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు, అన్ని పశువులకు ఉచిత గాలికుంటువ్యాధి నివారణ టీకాలను వేయించాలని కోరారు. ఈ కార్య క్రమాలలో డాక్టర్ శ్రీనివాసరెడ్డి,డాక్టర్ వీరారెడ్డి,పశువైద్య సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలి

నేరేడుచర్ల మే1 ప్రభాతవార్త



కార్మికుల హక్కుల సాధనకు ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు, ఆయన గురువారం నేరేడుచర్ల పట్టణ , మండల వ్యాప్తంగా నిర్వహించిన 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థను అంతం చేసి శ్రమ దోపిడీ నుండి శాశ్వతంగా విముక్తి కావాలని కార్మికుల లక్ష్యాన్ని పునరుద్ఘటించే. రోజే మేడే అని అన్నారు మండలంలోని సంఘటిత అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు తమ తమ హక్కుల కై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు మండల సిపిఐ కార్యదర్శి యల్ల బోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు కొమర్రాజు వెంకట్ సిపిఐ నాయకులు బెల్లంకొండ గోవిందు గౌడ్ ముత్యాల భాస్కర్, ముళ్ళ జానయ్య గొట్టే నాగయ్య, బత్తుల శ్రీనివాస్ శీలం రాంబాబు రావిరాల భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు

## కెసిఆర్ పాలనలో కార్మిక సంక్షేమానికి పెద్దపీట



నేరేడుచర్ల మే ఒకటి ప్రభాతవార్త

గత బి ఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ పాలనలో కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేశారని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిలు అన్నారు, గురువారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా స్థానిక బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఎదుట జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ బి ఆర్ఎస్ పాలనలో శ్రమ జీవులకు సామాజిక, ఆర్థిక భద్రత చేకూరుస్తూ , అన్ని రంగాలకు చెందిన సంఘటిత, అసంఘటిత కార్మికులు, రైతులు , వ్యవసాయ కూలీల అభ్యున్నతికి బాటలు వేయడం జరిగిందని అన్నారు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కార్మికులకు భద్రత లేకుండా పోయిందని ఆరోపించారుఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ కె వి మండల అధ్యక్షుడు కనకరాజుల రాంబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయ బాబు, మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, బి ఆర్ఎస్ నాయకులుఇనపాలపిచ్చిరెడ్డి, రాపోలు నవీన్, చిట్యాల శీను, తుమ్మలూరు సైదిరెడ్డి, భరత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధిహామీ కూలీలకు సౌకర్యాలు కల్పనలో అలసత్వం





*హుజూర్ నగర్ రూరల్,మే1,(ప్రభాతవార్త):*

ఉపాధి హామీ పనికి వచ్చిన కూలీలకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గురువారం మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు పనిచేయడానికి పొలం వద్దకు వెళ్లారు. పని అయిపోగానే కూలీలను ఇంటికి పంపకుండా అటెండెన్స్ యాప్ పనిచేయటం లేదని మధ్యాహ్నం వరకు కూలీలను ఎండలోనే ఉంచినట్లు గ్రామస్తులు వాపోయారు. అక్కడే వేచి ఉన్న కూలీలకు కనీసం మంచినీటి సౌకర్యం, నీడ వసతి కల్పించకుండా అలసత్వం వహించారని వారు ఆరోపించారు. కూలీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలు కోరారు.

## డా. ఎం. రాంచందర్ గౌడ్‌కు విశేష గౌరవం

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*



ప్రఖ్యాత అంతర్జాతీయ శాస్త్రీయ సదస్సుకు మహాత్మా గాంధీ యూనివర్సిటీ శాస్త్రవేత్త ఎంపికకావడంతో డా. ఎం. రాంచందర్ గౌడ్‌కు విశేష గౌరవం దక్కింది. నానో సాంకేతికత మరియు జీవరసాయన శాస్త్ర పరిశోధనలలో విశేష దృష్టిని పొందిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ (నల్లగొండ) బయోకెమిస్ట్రీ విభాగానికి చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎం. రాంచందర్ గౌడ్ గారు,నానోకణాలు మరియు జీవ అణువుల మధ్య జీవభౌతిక పరస్పర చర్యలు" అనే అంశంపై రచించిన పరిశోధన వ్యాసాన్ని, మలేషియాలోని పేరుగాంచిన విశ్వవిద్యాలయంలో,మెలాకా నగరంలో నిర్వహించనున్న అంతర్జాతీయ శాస్త్రీయ సదస్సులో ఓరల్ ప్రెజెంటేషన్‌కి ఎంపికయ్యారు.ఇది యూనివర్సిటీకి ఎంతో గౌరవాన్ని తీసుకొచ్చిన సందర్భం. డా. ఎం. రాంచందర్ గౌడ్ ఇప్పటివరకు వివిధ జాతీయ మరియు అంతర్జాతీయ పత్రికల్లో 200 కంటే ఎక్కువ పరిశోధనా వ్యాసాలు ప్రచురించి, జీవరసాయన మరియు నానో బయోటెక్నాలజీ రంగాలలో ఒక ప్రఖ్యాత శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు.ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రఖ్యాత శాస్త్రవేత్తలు, పరిశోధకులు పాల్గొననుండగా, ఆయన పరిశోధన మానవ ఆరోగ్యాన్ని మెరుగుపర్చే దిశగా నూతన ఆవిష్కరణలకు తోడ్పడే అవకాశం ఉంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీ , రిజిస్ట్రార్, మరియు ఇతర పరిపాలనాధికారులు డా. రాంచందర్ గౌడ్‌ను హృదయపూర్వకంగా అభినందించారు.

## రసాయనశాస్త్రంలో పిహెచ్‌డి పట్టా

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*



మహాత్మా గాంధీ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ లో వి.శ్రీధర్ యుజిసి సిఎస్ఐఆర్ రిజర్చ్ స్కాలర్, రసాయన శాస్త్ర విభాగంలో పీహెచ్డీ పట్టా పొందారు.డాక్టర్ వై ప్రశాంతి,ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ,మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో " కిటాలసిస్ అండ్ బయోలాజికల్ అప్లికేషన్స్ ఆఫ్ మెటల్ ఆక్సైడ్ నానో పార్టికల్స్ " అనే అంశంపై పీహెచ్డీ పూర్తిచేయడం జరిగింది. ఈ వ్యవధిలో నాలుగు ఇంటర్నేషనల్ పబ్లికేషన్స్ ప్రచురించడం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అలువాల రవి, డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్ డాక్టర్ వసంత, హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ డాక్టర్ రూప, చైర్ పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డాక్టర్ రమేష్, డాక్టర్ జ్యోతి, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ శ్రీధర్ రావు, డాక్టర్ శంకరాచారి, డాక్టర్ అమరేందర్, డాక్టర్ తిరుపతి, డాక్టర్ అభిలాష, శ్వేత, మహతి మరియు పరిమళ అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలిపారు.ఈ అంశంలో నానో పార్టికల్స్ సహాయంతో నీటిలో ఉన్నటువంటి పెస్టిసైడ్లను తొలగించి నీటిని కాలుష్య రహితంగా చేసి చెరువులలో మరియు సాంద్రములలో ఉన్నటువంటి జీవులను కాపాడే ప్రక్రియ.అలాగే నానో పార్టికల్ సహాయంతో మొక్కల పెరుగుదల కు దోహదపడే విధానాన్ని రూపొందించడం జరిగింది. దీనివల్ల నానో పార్టికల్స్ వ్యవసాయంపై ప్రత్యేక పద్ధతుల ద్వారా తొందరగా దిగుబడి తెచ్చే విధంగా ఉపయోగపడుతుంది.

## నాంపల్లిలో ఘనంగా మేడే వేడుకలు




*నాంపల్లి,1మే,(ప్రభాతవార్త):*

పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని,కార్మికుల రాజ్యాం కొరకు పోరాడుదామని సిపిఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. నాంపల్లి మండలంలో సిఐటియు,సిపిఎం ఆధ్వర్యంలో మేడు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.వివిధ గ్రామాలలో పలు రంగాల కార్మికులు ఎర్ర జెండా ఎగురవేశారు.సిఐటియు కార్యాలయంనుండి అంగడి బజార్ ,బస్టాండ్,అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో చంద్రమౌళి పాల్గొని మాట్లాడుతూ 12గంటల పని విధానం రద్దుకోసం వేలాదిమంది కార్మికులు పోరాడి ఆత్మబలిదానం చేసిన రోజు మేడే అని అన్నారు.ప్రజలకు ఈ సందర్భంగా మేడు శుభాకాంక్షలు తెలిపారు.వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత,కనీస వేతనం అమలు చేయాలని,వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వాషిపాక ముత్తిలింగం,లక్ష్మయ్య,రాములు, గోవిందరాజు, జిపి యూనియన్ సిఐటియు మండల అధ్యక్షుడు పల్లెటి హరికృష్ణ,ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు నాంపల్లి శంకర్,అశోక్,హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పూల శివ, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలలో పాల్గొన్న నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*



నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం వ్యవసాయ క్షేత్రం వద్ద జరిగిన ఉప్పల మైసమ్మ పండుగలో మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బండ సాగర్ రెడ్డి, సట్టు సత్తయ్య మరియు నార్కెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ మే డే

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*



కార్మికుల దినోత్సవం సందర్భంగా గురువారం నార్కట్పల్లి మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ అధ్యక్షుడు మర్రి యాదగిరి ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం ఘనంగా నిర్వాహిం చారు.జెండా ఆవిష్కరించి అందరికీ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోధ వెంకన్నా గౌడ్ ,బెల్లి దశరథ ఉపాధ్యక్షుడు దబ్బేటి కనకరావు,బత్తిని రవి కోశాధికారి కొప్పు అంజన్నగౌడ్ ,సహాయ కార్యదర్శి పాపిట్ల సతి రెడ్డి ,ప్రచారకార్యదర్శి ఒడుగు చిరంజీవి,ఆర్గనైజర్స్ జే చంద్రశేకర్ రెడ్డి,పోగుల వీరబాబు ,సభ్యులు అశోక్,జగదీశ్ చారి, నడిగోటి శంకర్,కిరణ్, పిచ్చి రెడ్డి, గరిష మహేష్,చింత సునీల్,విక్రమ్,శ్రీను ,వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## టిడిపి బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*

తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త అనారోగ్యంతో బాధపడుతుండగా ఆయనకు తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు రుద్రవరం యాదగిరి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.మాట్లాడుతూ నార్కెట్పల్లి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలని వారు సూచించారు గ్రామాలలో తెలుగుదేశం పార్టీ దిమ్మలను పరిశీలించినారు త్వరలో పల్లె పల్లె తెలుగుదేశ పార్టీ జెండా కార్యక్రమం జరుగును ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశ పార్టీ భువనగిరి పార్లమెంటు మాజీ కార్యదర్శి లింగాల యాదయ్య, తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షులు బంధారపు శివరాం ప్రసాద్,భువనగిరి పార్లమెంటు ఎస్సీ సెల్ నాయకులు చింత లక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి చింతరాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేట లో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ.... ఇబ్బందులు పడుతున్న ప్రజలు,





.. రాజాపేట, మే 1 ప్రభాతవా మండల కేంద్రమైన రాజాపేట లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. గ్రామపంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోంది. ప్రజలు ప్రయాణికులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనికరం లేకుండా పోయింది. పర్యవేక్షణ లోపం, విధులకు సరిగా హాజరు కాకపోవడం, అజమాయిషీ ఉండకపోవడం లాంటి కారణాలతో రాజపేట వాసులు ఇబ్బందులు పడుతున్నారు. ముదిరాజ్ కాలనీలో మ్యాన్ హోల్ నుండి రోడ్డుపైకి మురికి నీరు ప్రవహిస్తుండగా అక్కడి వాసులు దుర్గంధం దోమలు అపరిశుభ్రత లతో అవస్థలు పడుతున్నారు. దీంతో అనారోగ్యం పాలతో కష్టాలు పడుతున్నట్లు ముదిరాజ్ కాలనీవాసులు చెప్పారు. అంగడి బజార్ లోని మ్యాన్ హోల్ ప్రమాదకరంగా ఉండడంతో అనేకమంది వాహనదోదకులు ప్రమాదాలకు గురై తమ వాహనాలు చెడిపోవడమే కాకుండా తాము గాయపడినట్లు ప్రయాణికులు చెప్పారు. కుంటి సాకులు చెబుతూ పరిపాలన సరిగ్గా చేయక పోవడం, ప్రజాప్రతినిధుల వ్యవస్థ లేకపోవడం కారణంగా అడుగడుగునా అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాజాపేటలోని డ్రైనేజీ వ్యవస్థ పై పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ ను వివరణ కోరగా త్వరలో సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*రాజాపేట, మే 1 ప్రభాతవార్త.*

రాజాపేట మండలం బేగంపేట ఉన్నత పాఠశాల 2004 2005 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని గురువారం పాఠశాల ఆవరణలో చేపట్టారు. పూర్వ గురువులను ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా నాగారం నరసింహులు, కాసుల స్వామిలకు ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు ఆర్థికంగా సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆహ్వానితులు మాజీ విద్యా కమిటీ చైర్మన్ బోగ హరినాథ్ మాట్లాడుతూ, జన్మనిచ్చేది తల్లిదండ్రులు అయితే హైస్కూల్ స్థాయిలో విద్యాబుద్ధులు నేర్పి మంచి ఫౌండేషన్ నింపి వివిధ స్థాయిలో ఎదిగేందుకు బంగారు భవిష్యత్తు చూపించిన గురువులను మర్చిపోకుండా సన్మానించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, వ్యాపారవేత్తలుగా, ప్రజాప్రతినిధులుగా, విదేశాలలో పక్క రాష్ట్రాలలో స్థిరపడ్డా చదువుకున్న దేవాలయం తోటి స్నేహితులంతా జ్ఞాపకాలు పంచుకుంటూ ఎన్నో సంవత్సరాల తర్వాత అపూర్వ కలయికతో పాటు సహచర విద్యార్థుల్లో కొందరు ఆర్థికంగా ఎదగలేకపోయినా వారికి, గ్రామాలలో కొన్ని మంచి పనులకు ఆర్థిక సహాయం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. కన్నతల్లిని పుట్టిన ఊరిని మర్చిపోకుండా ఆర్థికంగా కొన్ని సమస్యలు వచ్చిన పేద కుటుంబాలకు గ్రామ అభివృద్ధికి ఆర్థికంగా ఎప్పుడు ముందు ఉండాలన్నారు.పూర్వ ఉపాధ్యాయులు అనుముల ప్రభాకరాచారి, గట్టు రఘు, పోతరాజు జగన్, రామావత్ నాగేశ్వరరావు, భూక్య సైదా, గాలి భాగ్య, ఎండి నిజాం, ఇంద్ల రామచంద్రం, నీల సిద్ధిరాజు తదితరులు ఉన్నారు. సామూహిక భోజనాలు చేసి సంతోషంగా గడిపారు.

## షాపల్లిలో మే డే సంబరాలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1*



మే డే సందర్భంగా మండలంలోని షాపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్ గ్రామంలోని ప్రధాన కూడలిలో జెండా ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు .కార్యక్రమంలో కార్మికులు ఏ అంజయ్య కేశవకుమార్ ఎం నరసింహ భూపాల్ రెడ్డి గ్రామ కార్మికులు పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే హక్కులను సాధించుకోవాలి

**కట్టంగూర్, మే 1, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అమర వీరుల స్మారక భవనం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటం ద్వారానే హక్కులు సాధించుకోవడం జరుగుతుందని, దేశంలోప్రజలను పట్టిపీడించే దోపిడీదారుల రాజ్యం పోయి దేశ సంపద సృష్టిస్తున్న కార్మికుల రాజ్యాం కొరకు పోరాడుదాం అని కార్మిక కర్షక హక్కులకై నిరంతరం కృషి చేద్దామన్నారు. మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ రంగం,హమాలీ, ఆటో ఐకేపీ, భవన నిర్మాణ రంగాల ఆధ్వర్యంలో మండలంలో వివిధ



గ్రామాలలో వివిధ రంగాల కార్మికులు ఎర్ర జెండా ఎగురవేసి ఘనంగా మేడే కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ల ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపై రైతు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే 20 న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కో కన్వీనర్లు కట్టా బక్కయ్య, మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, జాల రమేష్, గుడుగుంట్ల రామకృష్ణ, పెంజర్ల కృష్ణ, తెలు లింగయ్య, ఆశ వర్కర్ సంతోష విద్యార్థి నాయకులు ముస్కు రవీందర్, చిలుకూరు ప్రవీణ్ ట్రాన్స్పోర్ట్ రంగం మండల అధ్యక్షులు పొడిచేటి లింగయ్య గౌడ్, షేక్ అక్బర్ సలీమ్, చిక్కుల్ల లింగస్వామి, చెరుకు రవి, గొల్లం వెంకన్న, దోరేపల్లి ఆంజనేయులు, వెంకన్న, శ్రీను, పలుస రాజు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటాలకు సిద్ధమవ్వాలి !!!

**చిట్యాల రూరల్, మే 01, ప్రభాతవార్త**

:కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ అమలు వల్ల కార్మికుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతునందున కార్మిక వర్గం ఐక్యంగా ఉండి పోరాడాలని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొడిగె సైదులు పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో సీపీఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆపార్టీ సీనియర్ నాయకులు జిల్లా లక్ష్మయ్య, సహాయకార్యదర్శి కేతరాజు అంజయ్య పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ ఉత్సవాలలో



ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రప్రభుత్వం రద్దుచేస్తూ, పనిగంటలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా 12 గంటలుగా మార్చేందుకు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చిందని విమర్శించారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని భద్రత, కనీస వేతనాలకు నోచుకోలేక దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మేడే స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి జిల్లా సత్యం, నాయకులు సీమ అంజయ్య, జిల్లా యాదయ్య, బొడిగె బక్కశెట్టి, బొబ్బల శంకర్ రెడ్డి, ఏర్పుల రాములు, జిల్లా లింగస్వామి, పొనుగుల్ల శివ, సీమ వెంకటేష్, రెడపాక రవి, రత్నం లింగస్వామి, జిల్లా రాజు, కొయగూర మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**కట్టంగూర్, మే 1, ప్రభాతవార్త**

మే 1 నుండి మే 30 వరకు నెల రోజులపాటు తెలంగాణ రాష్ట్ర మరియు నల్లగొండ జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరువు అన్నారంలో వేసవి ఉచిత హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని హ్యాండ్ బాల్ క్రీడపై ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగపరచు కొని భవిష్యత్తులో హ్యాండ్ బాల్ క్రీడలో జాతీయస్థాయిలో రాణించాలని క్రీడాకారులకు సూచించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి సెలెక్ట్ చేయబడిన 30 మంది బాలికలకు 30 మంది బాలురకు నెల రోజులపాటు పౌష్టికాహారాన్ని అందిస్తూ రెసిడెన్షియల్ మోడ్ లో బాలికలకు నకిరేకల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మంగళపల్లిలో, బాలురకు కట్టంగూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరువు అన్నారంలో వేసవి ఉచిత హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరు చుకోవాలని క్రీడాకారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి ,నగేషం, గ్రామస్తులు సుధాకర్, వెంకన్న, సాయి ,శివ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో సౌకర్యాలు కల్పించాలి



**డిండి, మే 1, ప్రభాతవార్త**

డిండి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ధాన్యాన్ని పరిశీలిస్తూ ఎట్టి పరిస్థితుల్లో కూడా ఏ ఒక్క రైతు నష్టపోవడానికి వీల్లేదని, దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు ధాన్యం విక్రయించుకోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తక్షణమే మిల్లులకు తరలించాలన్నారు. రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్లో నమోదు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తెచ్చిన ధాన్యం ఎప్పటికప్పుడు రిజిస్టర్లో నమోదు చేస్తున్నారా లేదా అని సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు, కేంద్ర నిర్వాహకులు సీఈవో బాల్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చందనేశ్వరికి డాక్టరేట్

**డిండి, మే 1, ప్రభాతవార్త**



మహిళా శిశు సంక్షేమ శాఖలో సిడిపిఓ గా విధులు నిర్వహిస్తున్న చందనేశ్వరికి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. చందనేశ్వరి డిగ్రీ డిస్టెన్స్ లో పూర్తిచేసి బీఈడీ సోషల్ స్టడీస్ పూర్తి చేసి పీజీ సోషియాలజీలో యూజీసీ నెట్ క్వాలిఫై అయి సునంద పాండే మార్గం నిర్దేశంలో సట్ అర్బన్ వుమెన్ పైన పరిశోధన చేసి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. చందనేశ్వరి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్కుగా మూడు సంవత్సరాలు విధులు నిర్వహించింది. చందనేశ్వరికి డాక్టరేట్ రావడంతో తల్లిదండ్రులు బంధుమిత్రులు సహచర ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.

# టెన్త్ ఫలితాలలో న్యూ విజన్ ప్రభంజనం



**నకిరేకల్ . .మే 01. ప్రభాతవార్త**

బుధవారం ప్రకటించిన .ఎస్. ఎస్ .సి .ఫలితాలలో మా స్కూల్ విద్యార్థులు బి. సాయి సిరి. 576 మార్కులు మరియు ఎం జీవన 576 మార్కులు సాధించి నగరికల్ టౌన్ లో మొదటి స్థానంలో నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అశోక్ కుమార్ తెలియజేశారు అదేవిధంగా 550 మార్కులు పైగా ఏడుగురు విద్యార్థులు మరియు 500 మార్కులు పైగా 18 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు మొత్తం 42 మంది విద్యార్థులలో 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు 100!! రిజల్ట్ నమోదు చేశారుఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన అభినందన సభలో పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉత్తమ బోధన వలన ఇది సాధ్యమైనందుకు గర్వకారణంగా ఉందని తెలియజేశారు

# ఘనంగా మేడే ఉత్సవాలు




**డిండి, మే 1, ప్రభాతవార్త**

మండల అన్ని గ్రామాలలో భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ ఆనాటి నుండి ఈనాటి వరకు కార్మికుల సమస్యల పరిష్కారానికై కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా కుదించి కార్మికుల పొట్టను కొడుతున్నారన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి గ్రామపంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి గ్రామపంచాయతీ కార్మికులను పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీ, ఆశ , మధ్యాహ్న భోజనం, స్కీం వర్కర్స్ అందరిని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులకు సహజ మరణం 3లక్షల ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణ నికి 10 లక్షల ఇవ్వాలని, కాన్పు, పెళ్లిలకు 1 లక్ష రూపాయలు పెంచాలని, 55 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 5000 పెన్షన్ ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇస్తూ ,ఇల్లు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బుషిపాక లింగమయ్య, బుషిపాక సాయిలు, ఎలిమినేటి దేవయ్య, ఏనుక సత్తయ్య , దాసరి ఆంజనేయులు, హమాలి కార్మిక సంఘం నాయకులు నూక మల్లేష్ , చనమోని మహేష్, బొడ్డుర్ల ముత్యాలు, జినుకుంట్ల వెంకటయ్య, రాములు, ఏర్పుల రవి , తోటపల్లి మల్లేష్ ,తోటపల్లి నాగయ్య, ఎలిమినేటి హుస్సేన్, చింతకుంట్ల ఆయోధ్య, వెంకటయ్య, ముడి శ్రీను, కొమర శ్రీను, వెంకటేష్, ఆలేటి లక్ష్మయ్య, సుగూరు తిరుపతయ్య, షేక్ నిరంజన్, గ్రామపంచాయతీ కార్మికులు గంగమ్మ, ఈదమ్మ, చెన్నమ్మ, రాములు, దావీదు, బుడ్డయ్య, బుచ్చయ్య, వెంకటయ్య, భారతి, సుజాత, గోపి, గెలమ్మ, సాలమ్మ తదిరులు పాల్గొన్నారు.

# రికార్డులను పరిశీలించిన ఆర్డీవో రమణారెడ్డి

**డిండి, మే 1, ప్రభాతవార్త**



డిండి మండల కేంద్రంలోని మండల తాసిల్దార్ కార్యాలయాన్ని దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో ధరణి ఫైల్స్ రివ్యూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు...

!!ప్రభాతవార్త కేతేపల్లి మే1

కేతపల్లి మండలంలోని కాసనగూడు, బొప్పారం, కొండకింది గూడెం, చీకటి గూడెం ,ఉప్పలపాడు, గ్రామాల్లో మేడే ఉత్సవాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు, మేడే నుద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు కులు మాట్లాడుతూ ఎంతోమంది కార్మిక వీరులతో ప్రాణాలు అర్పించి,సాధించుకున్నటువంటి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించుకున్నారు అనేక పోరాటాల ద్వారాకార్మిక



చట్టాలనే సాధించుకున్నారు ఈరోజు,దేశాన్నివెళ్తున్నటువంటి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకువచ్చింది, ఈ లేబర్ కోడ్ల ద్వాపెట్టుబడిదారులకు కార్మికుల శ్రమను దోచుకోవడానికి ఆస్కారం కల్పించింది ,అని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య ,మండల నాయకులు కోట లింగయ్య, లకపాక రాజు , వంగూరి వెంకన్న, చెరుకు సత్తయ్య అల్లి ప్రభాకర్, పాల్వాయి కేశవులు, గుండ గాని భాగ్యమ్మ, సుంకరి సత్తయ్య ,చెరుకు రమేష్, వెంకన్న, మల్లయ్య ,రాము, నీలం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

చిట్యాల రూరల్, మే 01, ప్రభాతవార్త

:కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీలకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీపీఎం చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి డిమాండ్ చేశారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, ఏపూర్, పేరేపల్లి గ్రామాల్లో సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీపీఎం, సీఐటీయూ, కార్మిక సంఘాల నాయకులు జెండాలను ఎగురవేసి నినాదాలు చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల పనిగంటల పెంపు, కార్మికుల చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్ తో కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని, దేశంలో దోపిడీదారుల రాజ్యం పోగొట్టి కార్మికుల రాజ్యం





తీసుకొచ్చేందుకు కృషి చేయాలని అన్నారు.ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని, వీవోఏ, మధ్యాహ్న భోజనం కార్మికులు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రం అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలపై వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శులు కత్తుల యాదయ్య, ఎరసాని పరమేష్, అంతటి యాదయ్య, సీనియర్ నాయకులు మొహమ్మద్ జహంగీర్, సింగిల్విండో డైరెక్టర్ కూరాకుల అంజయ్య నాయకులు రత్నం యాదయ్య, అంతటి నరసింహ, సీఐటీయూ అధ్యక్షుడు దోర్నాల సంజీవ, ఉపాధ్యక్షుడు బొడిగె లింగస్వామి, ప్రధానకార్యదర్శి రత్నం యాదయ్య, కోశాధికారి రెడపాక లింగస్వామి, సహాయకార్యదర్శి బండ నరసింహ నాయకులు కాసర్ల నరసింహ, చెరుకుపల్లి సాయిలు, బుస్స నరసింహ, నమ్ముల వెంకటేశం, ఉప్పలపల్లి లింగస్వామి, యాకారి అమరేందర్, బండ భిక్షమయ్య, వలిగొండ కిష్టయ్య, సీమ నరసింహ, రెడపాక రామస్వామి, బుస్స నారాయణ, సీమ భిక్షం, బుస్స ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

నకిరేకల్. మే 01. ప్రభాతవా ర్త

ృప్రపంచ కార్మికుల పోరాట దినోత్సవం 139 వ మే డే సందర్భంగా నకిరేకల్ సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ,కామ్రేడ్ యానల మల్లారెడ్డి భవనం ముందు మరియు ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్లో ఐఎఫ్ టి యు సంఘాల ఆధ్వర్యంలో అరుణ పతాకాలు ఎగరవేసి ఘనంగా మేడే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి,, ఐఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి శేంకర్ లు పాల్గొని మాట్లాడుతూ చికాగో కార్మికులు చిందించిన రక్తముతో సృష్టించినదే ఎర్రజెండా అని కొనియాడారు. ఎర్రజెండా వెలుగులో ప్రపంచంలో, దేశంలో అనేక ప్రజా, కార్మిక పోరాటాలు జరిగాయని, పీడిత ప్రజలు పోరాడి అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. రాచరిక ప్రభుత్వాలను సైతం నేలమట్టం చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉన్నదని తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో ఎర్రజెండా నాయకత్వంలో అనేక తిరుగుబాట్లు జరిగాయని, భూమి సమస్య ప్రాతిపదికన దున్నేవానికి భూమి నినాదంతో



లక్షలాది ఎకరాల భూములను పీడిత ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర ఎర్రజెండాకే దక్కిందని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి నుండి ఎర్రజెండా నాయకత్వంలో పోరాడి సాధించుకున్న అనేక ప్రజా, కార్మిక చట్టాలను నేడు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం తుంగలో తొక్కుతున్నదని, బహుళ జాతి సంస్థలకు, కార్పొరేటు అదాని, అంబానీలకు దేశ సంపదను కట్టబెట్టడమే కాక, అనేక రాయితీలు ఇచ్చి కార్పొరేటర్లు అందలంలోకి ఎక్కించిందని, ప్రజలపై తీవ్రమైన పన్నుల భారాన్ని మోపిందని హెద్దేవా చేశారు. పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని మోడీ ప్రభుత్వం 12 గంటలకు పెంచిందని, ఇది బడా కార్పొరేట్ సంస్థలకు ఉపయోగపడేదే తప్ప కార్మిక వర్గానికి, పేద ప్రజలకు ఉపయోగపడేది కాదని అన్నారు. దేశభక్తి ముసుగులో మెజారిటీ ప్రజలను రెచ్చగొట్టి మైనారిటీ ప్రజలపై దాడులకు పుసిగొల్పుతున్నదని దుయ్యబట్టారు. అడవులపై ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వం మూకుమ్మడిగా ఆపరేషన్ కగారు పేరుతో దాడులు చేస్తూ హత్యల గురుచేస్తుందని తెలిపారు .రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను ఇప్పటివరకు అమలు చేయలేక పోయిందని పేర్కొన్నారు. మేడే చికాగో కార్మికుల అందించిన పోరాట స్ఫూర్తితో దేశంలో, రాష్ట్రంలో మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్ టి యు సంఘాల నాయకులు. గజ్జి రవి,పుట్ట సత్తయ్య, మామిడోస్ వెంకటేశ్వర్లు, అంబటి నర్సయ్య,అంబటి,యాదగిరి, చెట్టుపల్లీ కాశీరామ్,చెరుకు సైదులు, పిట్టల అనిల్, జానపటి దేవయ్య, బండారి మురళీ,కొప్పుల ధనుంజయ్,ఆనంద్,బాలు,కిరణ్ పాల్గొన్నారు

## బాల సైదులు మృతికి డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ సంతాపం

కట్టంగూర్, మే 1, ప్రభాతవార్త

కట్టంగూరు మండల కేంద్రానికి చెందినటువంటి మాల మహానాడు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు గోగు బాల సైదులు అనారోగ్యంతో మరణించడంతో ఆ విషయాన్ని తెలుసుకున్న బి. ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ విచ్చేసి సైదులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి మీకు అండగా నేను ఉంటానని బరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండల్, మండల నాయకులు మేకల రమేష్. నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి, నకిరేకల్ టౌన్ అధ్యక్షుడు యల్లపు రెడ్డి సైదిరెడ్డి, చెరుకు వెంకటాద్రి, శ్రీకాకోలా మిథున్, తండు సోములు తదితరులు పాల్గొన్నారు.



## 245 రోజులకు చేరిన అన్నదాన కార్యక్రమం

### దాతల నుండి విశేష స్పందన



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 1

నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 245 రోజున గురువారం మహ్మద్ అర్హం పుట్టినరోజు సందర్భంగా మహ్మద్ షకీల్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి భిక్షాటన చేసేవారికి, నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు 100 మందికి అన్నదానం చేశారు. ఇంత మందికి అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉంది అని దాతలు తెలిపారు.ఇతరులు కూడా వారి ముఖ్యమైన రోజులను ఇక్కడ మనం స్వచ్ఛంధ సంస్థ ద్వారా నిరుపేదలకు నిస్సహాయూలకు నిల్వ నిడాలంటిది కాబట్టి ఇక్కకి జనానికి ఆకలి తీరిస్తే ఇదే మనకి మహా పుణ్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ షకీల్ ,మహ్మద్ జాహెదా,మహ్మద్ సోహెల్ అష్తాఫ్,మహ్మద్ అర్హామ్,అదీబా ఫాతిమా,మహ్మద్ ఆరిఫ్,అక్తర్ సుల్తానా,మహ్మద్ అజాన్ ,మహ్మద్ అమెర్,మహ్మద్ అహ్మద్ షరీఫ్,తయ్యబా తదితరులు పాల్గొన్నారు . ఈ అన్నదానం చేసి మహ్మద్ షేకిల్ అందరికీ ఆదర్శంగా నిలిచారు.

## దోస్తులంటే ఇలా ఉండాలి..!!

### స్నేహితుడిని పరామర్శించి..

### రూ.85,500 నగదు అందజేసిన మిత్రబృందం



చిట్యాల రూరల్, మే 01, ప్రభాతవార్త

:దోస్తులంటే అంటే కలిసి సరదాగా తిరగడమే కాదు.. ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవడమూ అని నిరూపించారు వీరు. చిట్యాల మండలంలోని బోయగుబ్బ గ్రామానికి చెందిన చీకూరి అనిల్ కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం అందించారు. శస్త్ర చికిత్సకు ఎక్కువ డబ్బు ఖర్చు అయింది. నిరుపేద కుటుంబం కావడంతో.. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తిలో ఆయనతో పాటు కలిసి చదువుకున్న 200203 బ్యాచ్ పదో తరగతి మిత్ర బృందం తమ మిత్రుడికి కష్టం వచ్చిందని విషయం తెలియగానే అతని కోసం ఏదైనా చేయాలని సంకల్పించారు. అనుకున్నదే తడవుగా పదో తరగతి మిత్ర బృందం కలిసి వారి వాట్సప్ గ్రూప్ లో వైద్య ఖర్చుల సహాయం కోసం మెసేజ్ పెట్టారు. తలో కొంత ఎవరికి తోచిన విధంగా వారు జమ చేశారు. జమ చేసిన రూ. 85,500 నగదును గురువారం పలువురు స్నేహితులు అతనిని కలిసి అందించి ఉదారతను చాటుకున్నారు. అనంతరం అనిల్ కుమార్ ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలతో మెరుగైన వైద్యం తీసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. భవిష్యత్తులో ఎలాంటి అవసరం ఉన్న తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మిత్రులు చేసిన ఈ మంచి పనికి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో 200203 పదో తరగతి బ్యాచ్ మిత్ర బృందం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ

### , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి లకు ప్రశంసా పత్రం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



గ్రూప్1,గ్రూప్3 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగడానికి కృషి చేసిన అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ లకు ప్రసంశ పత్రాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్ పీ బిగితే మహేష్ అందజేశారు . జిల్లాలో గ్రూప్1,గ్రూప్3 2024 పరీక్షలు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన నోడల్ అధికారి అధనపు ఎస్పీ చంద్రయ్య, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ మురళి కృష్ణ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమర్థవంతంగా విధులను నిర్వహించాలని అన్నారు

## సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

వీర్నపల్లి ప్రభాత వార్త:



ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందుతుందని కాంగ్రెస్ పార్టీ వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెదతానపెల్లి చంద్రమోళి అన్నారు గురువారం రోజు వీర్నపల్లి గ్రామానికి చెందిన ధనలక్ష్మి కి మండల నాయకులతో కలసి 28500 రూపాయల సి ఎం ఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు కార్యక్రమంలో భూత శ్రీనివాస్, దేశారాజు కుమార్, దార్ల తిరుపతి, మల్లారపు లచ్చయ్య, పొత్తూరి చిన్న రాజాం, మల్లారపు దేవయ్య, సామల్ల సతీష్, గుమ్మడి రాజేశం తదితరులు ఉన్నారు

## ఘనంగా 'మే డే' వేడుకలు

ముస్తాబాద్, ప్రభాతవార్త

ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం 'మే డే'ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్మికులు జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యుడు మాట్లాడుతూ 1886 సంవత్సరంలో మొదటిసారిగా చికాగోలో కార్మికులు రోజుకు 8 గంటలు పనికి, 8గంటలు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలకు మిగిలిన 8 గంటలు విశ్రాంతి కి కేటాయించాలని డిమాండ్ చేస్తూ మే 1వ తేదీన ప్రదర్శనలు జరిపారు అని 1923 సంవత్సరంలో చికాగో మే డే ను సంస్మరిస్తూ భారతదేశంలో మే ఒకటో తేదీన మొదటి సారిగా సింగర్ వేలు చెట్టియార్ మే డే ను ప్రారంభించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు లోకి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు పల్నాటి బాబు, ప్రధాన కార్యదర్శి లచ్చిగారి రమేష్, కార్మికులు బిక్షపతి, జిల్లా లక్ష్మణ్, రాములు, సరూప, రాగుట్ల రాజు, రవి, రాజయ్య, పోచయ్య, దేవరాజ్, బిక్షపతి, సుధాకర్, నరేష్, అశోక్, రాజు, అంజయ్య, నర్సింహులు, శ్రీను, వెంకట్,బాలరాజు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ఫలించిన బీసీల పోరాటం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

భారతదేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్వ హన్మాండ్లు తెలిపారు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో గురువారం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేష్ యాదవ్ మరియు ఇతర బీసీ కులసంఘాల నాయకులతో కలిసి పర్వ హన్మాండ్లు మాట్లాడుతూ ,కులగణన చేపట్టాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం సందర్భం గా బీసీ శ్రేణులతో కలిసి స్వీట్స్ పంచుకున్నారు. చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ,దేశవ్యాప్తంగా బీసీ కులగణన చేపట్టాలని ,బీసీ ఉద్యోగులకు పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని ,కేంద్రంలో బీసీలకు ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అనేక దశాబ్దాలుగా బీసీలుగా ఉద్యమిస్తున్నామని పర్వ హన్మాండ్లు అన్నారు,గతంలో సుప్రీంకోర్టులో మేము బీసీ కుల గణన చేయ్య అని ఏకంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అఫిడవిట్ కూడా సమర్పించారని కానీ మా బిసి సంక్షేమ సంఘం , దేశంలోని అనేకమైన ఓ బి సి సంఘాలు, ప్రజాసంఘాల పోర్నాట, ఉద్యమాల వల్ల తలొగ్గి నెరవేరుస్తున్నారని తెలిపారు. 11 సంవత్సరాల నుండి బీసీల కొరకు ఒక్క మంచి పని కూడా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేయలేదని ఇదే ఈ బీజేపీ చరిత్రలో ఒక చారిత్రాత్మక నిర్ణయమని బీసీలుగా మేము చెప్పుకునేందుకు ఇది ఒక



అవకాశం అని అన్నారు. ఆలస్యమైనా బీసీల చిరకాల వాంఛను ఆచరణలోకి తీసుకువచ్చిన కేంద్ర ప్రభుత్వానికి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద చేసిన పోరుబాట ధర్నా అందులో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనడంతో కేంద్రం దిగివచ్చిందని పర్వ హన్మాండ్లు తెలిపారు,తెలంగాణ , బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు కుల గణన చేపట్టడంతో కేంద్ర ప్రభుత్వంపై సామాజిక రిజర్వేషన్లపై 50!! రిజర్వేషన్ ఎత్తివేయాలి తెలంగాణలో 42 శాతం బీహార్లో 65 రిజర్వేషన్ కేంద్రం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు . పట్టణ అధ్యక్షుడు కమలాకర్ మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్పదేవయ్య ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తడ్క కమలాకర్,ఇల్లంత కుంట తిరుపతి , బచ్చు ప్రసాద్ ,సామల తిరుపతి,కొండ విజయ్,తొట్ల మల్లేశం,తొట్ల మల్లేశం,రోహిత్ యాదవ్ ,కొండయ్య,దామోదర్ ,శ్రీనివాస్ ,నరేందర్,శ్రీధర్ తదితరు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోడీ చిత్రపటానికి బిజెపి పట్టణ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశవ్యాప్తంగా కులగణనకు మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుందన్నారు . రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సమావేశంలో, జనాభా లెక్కలతోపాటే కులగణనను నిర్వహించాలని తీర్మానించడం జరిగిందన్నారు . కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్ణాటకల్లో కులగణన తప్పుల తడకగా లెక్కలు చేసి మళ్లీ లెక్కిస్తామని ప్రకటన చేసిన కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పుడు ఈ అంశాన్ని విస్మరించిందని , అధికారం పోయాక విమర్శలు తప్ప చేసేది ఏం లేదు అన్నారు. మోదీ సర్కారు తీసుకున్న ఈ నిర్ణయాన్ని దేశవ్యాప్తంగా బీసీ, ఎస్సీ ఎస్టీ లు ప్రతి కులస్తులు అందరూ స్వాగతిస్తున్నారు ఈ కులగణన ఖిసమ్మిళిత వృద్ధికి వేగం గా పుంజుకుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది సెప్టెంబరులో జన, కులగణనను ప్రారంభించి, రెండేళ్లలో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మ్యాన



రాంప్రసాద్ జిల్లా కార్యదర్శి గజ బింకర్ చందు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎనగంటి నరేష్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పండగ మాధవి, బీజేవైఎం ఉపాధ్యక్షుడు దూడం శివప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు చొప్పదండి అంజన్న, ఊరగొండ రాజు, మోర శ్రీహరి, పంపరి అర్జున్, చొప్పదండి శ్రీనివాస్, కోడం శ్రీనివాస్, ఇంజాపూరి మురళి, దుమాల శ్రీకాంత్, మహేశుని అనిల్, దూడం సురేష్, టవటం రాజలింగం, నాగుల శ్రీనివాస్, చొక్కి శీను, పచ్చునూరి సురేష్, వేముల సురేష్, గాలి శీను, కర్నే రేవంత్, కోడం రవి, తాటిపాముల విష్ణు, జిందం శ్రీనివాస్, వేముల పోశెట్టి, నల్లగొండ సాయిచంద్, భాగయ్య, ఆడెపు వేణుమాధవ్, చిలుక శ్రీకాంత్ కర్నె గణేష్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాడుదాం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

కార్మికుల హక్కుల కోసం పోరాడుదాం అని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ గారు పిలుపునిచ్చారు.గురువారం మేడే దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సిఐటియు రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం 139 వ. మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో లేబర్ అడ్డా వద్ద , రైతు బజార్ వద్ద , మున్సిపల్ ఆఫీస్ వద్ద , సివిల్ హాస్పిటల్ వద్ద , నెహ్రూ నగర్ , చంద్రంపేట , గణేష్ నగర్ , బి.వై. నగర్ ఏరియాలలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. బి.వై. నగర్ లో మేడే అమరవీరుల చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించి బహిరంగ సభ నిర్వహించారు . ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ గారు హాజరై మాట్లాడుతూ మేడే అమరవీరులు సాధించిన హక్కులను నేటి కేంద్ర బిజెపి ప్రభుత్వం హరించి వేస్తుందని ఆ హక్కుల రక్షణ కోసం మే 20న జరుగు సార్వత్రిక సమ్మె లో అన్ని రంగాల కార్మికులు , కష్టజీవులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్మికులు ఉదయం 10 గంటలకు పనికి వెళ్లి సాయంత్రం 6 గంటలకు ఇంటికి వస్తున్నారంటే నాడు మేడే కార్మికులు చిందించిన రక్తం నేనని చెప్పారు . అధికారంలో ఉన్న బిజెపి కార్మికులు పోరాడి సాధించుకుంటున్న ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచుతూ కార్పొరేట్ దిగ్గజాలకు కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెడుతున్నారని విమర్శించారు . 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ సర్కారు ఒక కలం పోటుతో రద్దుచేసి నాలుగు లేబర్ కోడులు తీసుకొచ్చిందని విమర్శించారు. అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ వంటి కనీస



హక్కులు కూడా లేవన్నారు దుర్భర దారిద్రం అనుభవిస్తున్నారని చెప్పారు . మేడే కార్మిక దినోత్సవం కేవలం ఒక పండుగ మాత్రమే కాదని అది ఒక వర్గ పోరాట స్ఫూర్తి దినమని పేర్కొన్నారు. కార్మిక వర్గం ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా సమాజంలోకి అన్ని రకాల అంతరాలను నుండి విముక్తి చేయటానికి కృషి జరపాలన్నారు . రోజురోజుకు పెరుగుతున్న ధరలు కార్మికులకు వస్తున్న చాలీచాలని జీతాలు తో కార్మిక వర్గం దుర్భర దారిద్రాన్ని అనుభవిస్తుందన్నారు .బిజెపి పాలిత రాష్ట్రం ఉత్తర ప్రదేశ్ లో యోగి ఆదిత్యనాథ్ సర్కార్ 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచిందన్నారు. మే 20 న దేశవ్యాప్తంగా కార్మిక వర్గం చేస్తున్న సమ్మెతో మోడీ మెడలు వంచి కార్మిక వర్గ ఐక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమాలలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , కార్యదర్శి కోడం రమణ , మూషం రమేష్ , అన్నల్దాస్ గణేష్ , సూరం పద్మ , మిట్టపల్లి రాజమల్లు , రాపెల్లి రమేష్ , నక్క దేవదాస్ , సిరిమల్ల సత్యం , కుమ్మరికుంట కిషన్ , గుండు రమేష్ , కుడిక్యాల కనకయ్య , బెజుగం సురేష్ , ఎక్కల్దేవి జగదీశ్ , ఉడుత రవి , బాస శ్రీధర్ , స్వర్గం శేఖర్ , సుల్తాన్ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

## నేటి నుండి ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం షురూ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ప్రారంభమోతుందని మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులుతో ఎమ్మెల్యే కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరవుతారన్నారు.అనంతరం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్, వైస్ ఛైర్ పర్సన్, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ లు,ఎంపిటిసిలు,మండల ప్రజాప్రతినిధులు,అన్ని అనుబంధ సంఘాల అధ్యక్షులు హాజరు కావాలని కోరారు.

## వేసవి ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరం ప్రారంభం

*హాలియా, ప్రభాతవార్త, మే 1:*



జిల్లా యువజన, క్రీడా శాఖ నల్గొండ వారి ఆధ్వర్యంలో వేసే ఉచిత కబడ్డీ శిక్షణ శిబిరాన్ని మే 1వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియాలో నిర్వహిస్తున్నటువంటి శిక్షణ శిబిరం కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించేటువంటి ఈ సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పరచుకోవాలని , విద్యార్థులు క్రీడల్లో ఉన్నతంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిడి వెంకటరామిరెడ్డి , కోచ్ ఎల్లయ్య , రాజా రమేష్, సోమశేఖర్, రాంబాబు గారు, షేక్ జలీల్ , షహీద్ , పరమేష్, చంద్రశేఖర్, రాము, నరేష్, సురేష్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## కులగననపై కేంద్ర ప్రకటన చరిత్రత్మక నిర్ణయం

### మోడీ విగ్రహానికి పాలాభిషేకం

*భువనగిరి రూరల్ మే 01 ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ నాయకత్వంలో రాజకీయ వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రాబోయే జనాభా లెక్కలలో కులగణన చేర్చాలని తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో దేశవ్యాప్తంగా ఉపాధి, విద్య, ఆర్థిక అభివృద్ధి పరంగా ప్రజలకు ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణనలో బీసీలకు అన్యాయం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు కులగనన గురించి మాట్లాడలేదని, అధికార దాహం కోసమే రాహుల్ గాంధీ కులగనన నినాదాన్ని తీసుకున్నారని అన్నారు. అనంతరం పట్టణ కేంద్రం లోని వినాయక చౌరస్తాలో మోడీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పొత్తంశెట్టి రవీందర్,మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ , కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి , మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు డిఎల్ఎన్ గౌడ్, జిల్లా నాయకులు పట్నం శ్రీనివాస్,సుర్వి శ్రీనివాస్ గౌడ్,ఎండీ మహమూద్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు రతపురం బలరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాధవరెడ్డి జయంతి వేడుకలు:

ఆత్మకూరు(ఎం) మే 1 ప్రభాతవార్త: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి 76వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బల పద్మా రెడ్డి, తిమ్మాపురం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కొమురెల్లి నర్సిరెడ్డి, చాలా మాజీ సర్పంచ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### నేడు కళ్యాణ మహోత్సవం

*బీబీనగర్, ప్రభాతవార్త, మే 1:*



పరిధిలోని జైనపల్లి గ్రామంలో గల శ్రీ హనుమాన్ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వస్తివచనం, అంకుర్పణ పూజలు నిర్వహించారు. సాయంత్రం ఎదుర్కోళ్ళు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శుక్రవారం స్వామివారి కల్యాణ మహోత్సవం, శనివారం స్వామి వారి రథోత్సవం, ఆదివారం చక్రవర్తి సేవ నిర్వహించనున్నట్లు ఆలయ పర్యవేక్షకులు మందుగుల చంద్రశేఖర్ గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు తంతరపల్లి అంజయ్య గౌడ్,బెజ్జంకి నరేంధర్ రెడ్డి,మొరిగాడి బాలమల్లేష్ గౌడ్, నాయకులు కోమటిరెడ్డి భూపాల్ రెడ్డి,కోమటిరెడ్డి మహిపాల్ రెడ్డి, దూడల మధు గౌడ్, గొట్టిముక్కుల గోపాల్ చారి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి,తంతరపల్లి అమరలింగం గౌడ్,బత్తుల బాలకృష్ణ గౌడ్,దొడ్డి మహేష్,ఆకారం బ్రహ్మ చారి,నక్కిర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

*అడ్డగూడూరు, ఏప్రిల్ 01 ప్రభాత వార్త:*



ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు ఇబ్బంది కలిగించొద్దు అని తహశీల్దార్ శేషగిరిరావు అన్నారు. పట్టణ కేంద్రంలోని ఐకెపి సెంటర్ ను మండలంలో వెల్దేవి, ఆజీంపేట గ్రామాల్లోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు ఆయన సూచించారు.

## ఘనంగా మేడే వేడుకలు

*ఆత్మకూరు(ఎం) మే 01 ప్రభాతవార్త:*



మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో హమాలి సంఘం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో వివిధ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు, సిపిఐ ఆధ్వర్యంలో జెండా పథకాన్ని ఎగురవేసి మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదల కోసం ఎర్రజెండా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాఘవపురం సిఐటియు గ్రామ శాఖ అధ్యక్షులు కూరెళ్ళ సైదులు, సిపిఐ మండల కార్యదర్శి బిక్షం, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ మహమ్మద్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మేడే ఉత్సవాలు

*అడ్డ గూడూరు, మే 01 ప్రభాత వార్త:*

ప్రపంచ కార్మిక దినోత్సవ మేడే ఉత్సవాలను గురువారం మండల కేంద్రంలో మండల కేంద్రంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గూడెపు కొమురెల్లి, సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవాలంటే, కార్మికులంతా ఐక్యమత్యంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుందిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల శాంతి కుమార్, చుక్క అంజయ్య, గజ్జెల్లి రవి, గజ్జెల్లి వెంకటయ్య, బోడ పాండు, నరసింహ, మల్లేష్, సోమయ్య, కృష్ణ, పాండు, బాబు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలి

*అడ్డగూడూరు, మే01 ప్రభాత వార్త:*



కంఠమహేశ్వర స్వామి ఆశీస్సులుప్రజలందరికీ ఉండాలని తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోల్కాపురి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని ధర్మారం కంఠమహేశ్వర స్వామి సురమాంబల కల్యాణ మహోత్సవం సందర్భంగా పూజా కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్, అంజయ్య గౌడ్ రాముగౌడ్, రామచంద్రగౌడ్ రామస్వామిగౌడ్, మహేష్, లక్ష్మయ్య, మనోజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ:

*ఆత్మకూరు(ఎం) మే 1 ప్రభాతవార్త:*

మండలంలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రలను తాసిల్దార్ వి.లావణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని మొరిపిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంను గురువారం పరిశీలించి ఆమె రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం తేన శాతంను పరిశీలించి, రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేయాలని, రైతులను ఇబ్బంది పెట్టొద్దని నిర్వాహకులకు సూచించారు. ఆమె వెంట ఆర్ ఐ మల్లికార్జున్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మేడే వేడుకలు

*గుండాల ,మే 1ప్రభాతవార్త*

: వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో మేడే సందర్భంగా ఆయా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణలు చేశారు. మరిపడిగ గ్రామంలో అమరవీరుల స్థూపం వద్ద అక్తర్ పా ష ఆవిష్కరించారు. మండల కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం సాగిన పోరాటంలో ఎంతోమంది ప్రాణాలను త్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సిఐటియు మండల నాయకులు సత్యనారాయణ, సింగారం ఉప్పలయ్య సిరిపురం యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

*భువనగిరి, మే1 ప్రభాతవార్త :*

సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా భువనగిరి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం భువనగిరి బస్టాండ్ లో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు. మజ్జిగ శరీరంలోని వేడిని తగ్గిస్తుందని, జీర్ణవ్యవస్థ కు మేలు చేసే బ్యాక్టీరియాను ఉత్పత్తి చేస్తుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఎండాకాలం లో తప్పనిసరిగా మజ్జిగను తీసుకోవాలని ఆయన కోరారు. మజ్జిగ తాగడం వల్ల ఎసిడిటీ, గ్యాస్, అల్సర్, గుండెల్లో మంట తదితర సమస్యలకు ఉపశమనం కలుగుతుందని,అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని ఆయన అన్నారు. భువనగిరి సత్యసాయి సేవా సమితి సభ్యులు ప్రజలకు, ప్రయాణికులకు అందించే సేవలు చాలా గొప్పవని, సమితి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా మజ్జిగ దాత చొల్లేటి లక్ష్మి నరసింహ రావు, వీరు నాగేందర్, విఫణి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు సోమ కృష్ణమూర్తి, కట్టా మహేష్, ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇరువైపులా పొదలు.. రాకపోకలకు ఇబ్బందులు!!

## రాత్రివేళలో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక.. తరచూ ప్రమాదాలు

చిట్యాల రూరల్, మే 01, ప్రభాతవార్త :పల్లెలకు అనుసంధానంగా ఉన్న బీటీ, మట్టి రహదారులు, పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్లకు ఇరువైపులా ముళ్లపొదలు, కంపచెట్లు పెరిగి రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిట్యాల మండలంలోని వివిధ



గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులకు ఇరువైపులా పలుచోట్ల ముళ్లపొదలు, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. పెరిగిన మొక్కలు రహదారిపైకి వచ్చాయి. ఓవైపు మూలమలుపులు, మరో వైపు ఏపుగా పెరిగిన ముళ్లపొదలు, కంప చెట్లు దట్టంగా పెరగడంతో రాత్రి వేళల్లో దారి, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో ఈరోడ్లపై ప్రయాణం చేయాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. ఈ మార్గాల్లో విద్యార్థులు, రైతులు, ప్రజలు వివిధ పనుల కోసం నిత్యం వందలాది మంది మునుగోడు, చిట్యాల, చౌటుప్పల్ మండలాలకు రాకపోకలు సాగిస్తుంటారు. వాహనదారులు



ఏమాత్రం ఏమరపాటుగా ఉన్న ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ఈ కారణంగా చిన్నచిన్న ప్రమాదాలు జరగుతున్నాయని, రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు దృష్టిసారించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాద భరితంగా పెరిగిపోతున్న ముళ్లపొదలు, కంపచెట్లు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.చెరువులు, పొలాల మార్గాల్లోనూ పెరిగిన కంపచెట్లు..ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ రహదారులే కాకుండా మండలంలోని పలు గ్రామాల్లో పొలాలు, చెరువులు, కుంటల వద్దకు వెళ్లే రహదారులకు ఇరువైపులా కంపచెట్లు అల్లుకుపోవడంతో ఆయా మార్గాల్లో వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఉపాధి హామీ పథకం ద్వారా వాటిని తొలగించి మార్గం సుగమం చేయాలని రైతులు కోరుతున్నారు.మండలంలో మచ్చుకు కొన్ని...!! చిన్నకాపర్తి నుంచి ఇప్పర్తి వయా బోయగుబ్బ, మొగిలిదొరి వెళ్లే రోడ్డుపై పలు మలుపులు వద్ద కంపచెట్ల కొమ్మలు రోడ్డును కమ్మేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.!! వెలిమినేడు నుండి పేరేపల్లి వయా బొంగోనిచెర్వు చోట్ల రోడ్డును కంపచెట్లు పెరిగిపోవడంతో ప్రమాదకరంగా మారాయి.!! చిన్నకాపర్తి నుంచి ఉరుమడ్ల, పిట్టంపల్లి రహదారిపై పలుచోట్ల మూల మలుపుల వద్ద కంపచెట్లు, మొక్కలు



రోడ్డును కమ్మేశాయి. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.!! నేరడ నుంచి ఎలికట్టె, ఉరుమడ్లకు వెళ్లే తారు రోడ్డుకు ఇరువైపులా చెట్లు ప్రమాదకరంగా తయారయ్యాయి. !! ఏపూర్ పేరేపల్లి, బొంగోనిచెర్వు పిట్టంపల్లి రహదారుల మధ్య ఇదే పరిస్థితి

*ముళ్లపొదలు తొలగించి.. ప్రమాదాలు నివారించాలి!! రుద్రారపు లక్ష్మణ్, వాహనదారుడు, చిన్నకాపర్తి*



చిన్నకాపర్తి నుంచి ఇప్పర్తి వరకు, ఉరుమడ్ల, పిట్టంపల్లి వెళ్లే రహదారులకు ఇరువైపులా మూల మలుపుల వద్ద ముళ్లపొదలు, కంపచెట్లు పెరిగి రోడ్డుపైకి వస్తున్నాయి. దీంతో రాత్రివేళలో దారితో పాటు, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ద్విచక్ర వాహన చోదకులు చిన్న చిన్న ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న వాటిని తొలగించాలి. వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా నివారణ చర్యలు తీసుకోవాలి.

# అస్సాం సి.ఎం హిమంత బిశ్వశర్మను బర్త్ రఫ్ చేయాలి..

ప్రభాతవార్త నకిరేకల్ మే1

అస్సాం బీజేపీ ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్త్రీలను అగౌరవ పరిచేవిదంగా స్త్రీల పట్ల అనుచిత వాక్యాలు చేసి స్త్రీ యొక్క గౌరవం, ప్రతిష్ట భంగ పడేవిదంగా,అవమానకరంగా అసభ్యకరంగా మాట్లాడిన అస్సాం బిజెపి ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మను భర్తరఫ్ చేయాలని,వెంటనే మహిళలకు క్షమాపణ చెప్పాలని కోరుతూ తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీత రావు నాయకత్వం,లో ఈరోజు గాంధీ భవన్ నుండి



బీజేపీ ఆఫీస్ ముట్టడి కార్యక్రమం లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్య ని మహిళ కాంగ్రెస్ నాయకురాలను పోలీసులు అక్రమంగా



అరెస్ట్ చేసి హైదరాబాద్ లోని కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.

## కార్మిక వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాడదామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహ అన్నారు గురువారం సిఐటియు ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం పోచంపల్లి లో నరసింహ నరసింహ మాట్లాడుతూ 8 గంటల పని స్థానంలో 12 గంటలు పని పెంచే విధంగా లేబర్ కోడ్ లలో పొందుపరిచిందని విమర్శించారు. దేశంలో పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను పెంచాల్సిన నరేంద్ర మోడీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం మంచాల మధు వడ్డేపల్లి యాదగిరి కోట రామచంద్ర రెడ్డి, దుబ్బాక జగన్, గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు లింగారెడ్డి ,ప్రసాదం విష్ణు, గూడూరు బుచ్చిరెడ్డి, జ్యోతి ,పట్టణ నాయకులు గూడూరు కృష్ణారెడ్డి, పురుషోత్తం రెడ్డి, కోట రమేషు బాబు, జంగమ్మ ,వసంత, శ్రీ సాయి మెటల్ సూపర్ ఫైన్ శాండ్ లిమిటెడ్ యూనియన్ లారి యూనియన్ మున్సిపల్ యూనియన్ మరియు బుగ్గ లక్ష్మయ్య సాయి తదితరులు పాల్గొన్నారు.

## భూదాన భూములను కాపాడండి

భూదాన్ పోచంపల్లి ప్రభాత వార్త:

భూదాన ఉద్యమానికి పుట్టినిల్లుగా నిలిచిన రాష్ట్రంలోనే భూములను అన్యక్రాంతం అవుతుండడం తనను కలిసి వేస్తుందని అఖిలభారత సర్వసేవ సంఘ మేనేజింగ్ ట్రస్ట్ మహాదేవ విద్రోహి ఆవేదన వ్యక్తం చేశారు. వెదిరే అరవింద్ రెడ్డి, తోకలపురి కృష్ణ గౌడ్ వెదిరే ప్రమోద్ చంద్రారెడ్డి దానయ్య భూదాన గ్రహీతలతో కలసి మహదేవ్ విద్రోహి మాట్లాడుతూ తెలంగాణలోనే లక్షకు పైగా ఎకరాలు భూదాన ఉద్యమంలో లభించాయని ఈ భూములు నేడు అక్రమార్కుల చేరలో పడి అన్యాక్రాంతం అవుతుండడం తమకు ఎంతో కలిసి వేస్తుందని వాపోయారు .అనధికారిగా భూదాన యజ్ఞం బోటు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి కి ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలు ఈ భూములు అనారుల చేతిలో వెళ్లి ఉద్యమ మూర్తి అబాక పాలనని చెప్పారు గుర్తింపు లేని బోర్డ్ అధ్యక్షులు ఈ భూములను వెలకట్టి అమ్ముతుండడం ఆశ్చర్యాన్ని కలిగించాలని సుప్రీంకోర్టు రూల్స్ ప్రకారం అక్రమించిన ఈ భూములను అనర్హుల చేతిలోకి వెళ్లాయని వెల్లడించారు ఈ బోధన భూములను గత ప్రభుత్వం ధరణిలో అసైన్ ప్రభుత్వ భూములుగా చూపి నిరుపేదలను కూలీలను నిరాశ్రయాలను చేసిందని అన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అధిక వేతనం వచ్చేలా చూడాలి!!!

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సుప్రియ



చిట్యాల రూరల్, మే 01, ప్రభాతవార్త :

ఉపాధి హామీ పథకంలో కూలీలతో సరైన కొలతల ప్రకారం పనులను చేయించి అధిక వేతనం వచ్చేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సుప్రియ పేర్కొన్నారు.



చిట్యాల మండలంలోని పెదకాపర్తి గ్రామ శివారులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, నర్సరీని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఆమె గురువారం తనిఖీ చేశారు. ఉపాధి పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి కందకం తవ్వే పనులను పరిశీలించి, కూలీలతో ఆమె మాట్లాడారు. రోజుకు ఎంత వేతనం వస్తుందని అడుగగా రూ. 250 పైగా వస్తుందని కూలీలు చెప్పారు. ఉపాధి హామీ పనులు జరిగే తీరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలోని నర్సరీని పరిశీలించారు. నర్సరీ నిర్వాహకులతో మాట్లాడుతూ నర్సరీలో ఏఏ రకాల మొక్కలు పెంచుతున్నారు, రైతులకు, ఇళ్లలో పెంచుకునేందుకు ఎలాంటి మొక్కలు పంపిణీ చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రైతులు పంట పొలాలు, పొలం గట్లపై నాటుకునే మొక్కలు ఇవ్వాలని, ఇళ్లల్లో పెంచుకునేందుకు పెరటి మొక్కలను పంపిణీ చేయాలని సూచించారు. నర్సరీల నిర్వహణ తీరుపై సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, డీఆర్డీవో పీడీ శేఖర్ రెడ్డి, జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డీఎల్పీవో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, తహసీల్దార్ జి. కృష్ణ, ఏపీవో శ్రీలత, ఎంపీవో సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి గౌతమ్ రెడ్డి, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాధవరెడ్డి జయంతి వేడుకలు

చిట్యాల రూరల్, మే 01, ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ హోంమంత్రి, టీడీపీ సీనియర్ నేత దివంగత ఎలిమినేటి మాధవరెడ్డి జయంతిని చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో టీడీపీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని మాధవరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఉమ్మడి రాష్ట్రంలో వెనకబాటుకు గురైన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం మాధవరెడ్డి అవిరళ కృషి సాగించారని, ఆయన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు జినుకల లింగస్వామి, లోడె సైదులు గౌడ్, నరేష్ గౌడ్, చిరంజీవి, విష్ణు, ముత్తయ్య, శివ, యశ్వంత్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.